PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 266 | విజయవాడ, బుధవారం 1 మే 2024 | 10 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 1 May 2024 | Rs

బిజెపిలో భయం భయం

- తగ్గిన పోలింగ్ శాతం
- పదేళ్ల కేంద్ర ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత
- ధరలు, నిరుద్యోగం, కార్పొరేట్ల దోపిడీ ముందు తేలిపోయిన భావోద్వేగ ఫార్ములా
- ప్రతిపక్షాల మధ్య ఐక్యత
- గత సీట్లు నిలబెట్టుకోవడం కష్టమే

4

నేడు మేడే

కార్మికవర్గ దీక్షా దినం

అణచివేత, దోపిడిలపై పోరాటాన్ని కొనసాగిస్తామని కార్మికవర్గం ప్రతిన బూనే రోజు ఎర్రజెండా సందేశం.. సమరనాదమై పోరుగీతమౌతుంది!

మరింత సమరశీలంగా పోరాడుదాం.. ప్రత్యేకవ్యాసం 6లో..

మ్యానిఫెస్టోను విడుదల చేస్తున్న చంద్రబాబు, పవన్‌కళ్యాణ్

పథకాల హోరు

- పింఛన్ రూ.4 వేలకు పెంపు
- అమరావతి పునర్నిర్మాణం, ప్రత్యేక హోదా ఊసేలేదు
- విశాఖ ఉక్కుపై స్పష్టత కరువు
- కూటమి మ్యానిఫెస్టో విడుదల
- అమలు బాధ్యత తమదేనన్న చంద్రబాబు, పవన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పథకాల హోరుతో టిడిపి-జనసేన-బిజెపి కూటమి మ్యానిఫెస్టో విడుదల చేసింది. యువత, మహిళ, రైతులకు ప్రత్యేక పథకాలను పొందుపరిచింది. 'ప్రజాగళం' పేరుతో టిడిపి-జనసేన-బిజెపి కూటమి మ్యానిఫెస్టోను మంగళవారం ప్రకటించింది. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్, బిజెపి ఎన్నికల రాష్ట్ర సహ ఇన్‌ఛార్జి సిద్ధార్థనాథ్ సింగ్‌తో కలిసి ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో విడుదల చేశారు. మ్యానిఫెస్టోలో ప్రత్యేక హోదాపై ప్రస్తావనే లేదు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం 2018లో ఎన్‌డిఎ నుంచి బయటకు వచ్చానని చంద్రబాబు ఇటీవల చెప్పారు. అయితే కూటమి మ్యానిఫెస్టోలో ఆ అంశమే లేకపోవడం గమనార్హం. విశాఖ ఉక్కు పరిశ్రమను పరిరక్షిస్తామని పేర్కొన్న కూటమి, ఏ విధంగా పరిరక్షిస్తుందో చెప్పలేదు. కూటమి నేతలకు వచ్చిన సూచనలు, వినతులు, లోకేష్ నిర్వహించిన యువగళం పాదయాత్ర, జనసేన అధినేత నిర్వహించిన జనవాణి కార్యక్రమాల్లో వచ్చిన వినతులను క్రోడీకరించి మ్యానిఫెస్టో తయారు చేసినట్లు చంద్రబాబు, పవన్ ఈ సందర్భంగా తెలిపారు. మ్యానిఫెస్టో విడుదల కార్యక్రమంలో బిజెపి నేత పక్కనే ఉన్నప్పటికీ ఈ హామీలను అమలు చేసే బాధ్యత తమ రెండు పార్టీలదే అని పేర్కొనడం వారి సఖ్యతపై అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేసి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తామని అన్నారు. పోలవరం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేస్తామని చెప్పారు. ఇంటి పైకప్పుపై కేంద్ర ప్రభుత్వ సోలార్ ఆధారిత విద్యుత్ ఉత్పత్తి పథకం అనుసంధానం ద్వారా విద్యుత్ బిల్లుల భారం తగ్గిస్తామని తెలిపారు. చెత్తపన్ను రద్దు చేసి, ఇంటి పన్నులను సమీక్షిస్తామని పేర్కొన్నారు. పెట్రోల్, డీజిల్, మద్యం ధరలు నియంత్రిస్తామని చెప్పారు. రాజధాని అమరావతి పునర్నిర్మాణానికి పటిష్టమైన చర్యలు చేపట్టి ఆర్థిక ప్రగతికి చేయూత కల్పిస్తామన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భాగంగా విశాఖను ఆర్థిక మిగతా2లో

ప్రత్యేక హోదా ఊసే లేదు

- అస్పష్ట హామీలతో మభ్యపెట్టారు
- బిజెపి, టిడిపి, జనసేన మ్యానిఫెస్టోపై సిపిఎం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రానికి అత్యంత కీలకమైన ప్రత్యేకహోదా అంశమే లేకుండా బిజెపి, టిడిపి, జనసేన నాయకులు మ్యానిఫెస్టోను విడుదల చేశారని సిపిఎం రాష్ట్ర కమిటీ విమర్శించింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో విభజన హామీలు, ప్రత్యేకహోదా, విశాఖ ఉక్కు, పోలవరం నిర్వాసితుల ప్రస్తావన మ్యానిఫెస్టోలో చేయక పోవడం రాష్ట్ర ప్రజలను మోసం చేయడమేనని తెలిపారు. అస్పష్టమైన హామీలతో బిజెపి, టిడిపి, జనసేన నాయకులు ప్రజలను మభ్యపెట్టారని ఆయన పేర్కొన్నారు. బిజెపి, టిడిపి, జనసేన నాయకులు విడుదల చేసిన ఉమ్మడి మ్యానిఫెస్టోతో ప్రజలకు జరిగింది ఏమీ లేదని తెలిపారు. రాష్ట్రాన్ని బిజెపికి తాకట్టు పెట్టేలా ఉమ్మడి మ్యానిఫెస్టో ఉందని సిపిఎం భావిస్తుందని పేర్కొన్నారు. కెజిటు పిజి సిలబస్‌ని రివ్యూ చేయడం అంటే బిజెపి మతోన్మాద ఎజెండాకి మద్దతిచ్చి కాషాయీకరణకు అంగీకరించడమేనని విమర్శించారు. ముస్లిములకు నష్టం చేస్తున్న పౌరసత్వ సవరణ చట్టం(సిఎఎ)పై బిజెపి మాయలోపడి మాటమాత్రంగా ప్రస్తావించక పోవడం మైనార్టీలను వంచించడమేనని తెలిపారు. సిపిఎస్ రద్దుపైన, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులపైనా అస్పష్టమైన హామీలు ఇచ్చారని, సంపద పెంచుతామని చెబుతున్నారే తప్ప మ్యానిఫెస్టోలో ఎలా సంపద పెంచుతారో ఎక్కడా పేర్కొనలేదని మిగతా2లో

విజయవాడలో విషాదం

నలుగురు కుటుంబ సభ్యులను హత్య చేసి ఆత్మహత్య చేసుకున్న డాక్టర్

ఆర్థిక ఇబ్బందులే కారణం - కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు

ప్రజాశక్తి- విజయవాడ అర్బన్

ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు రైతులు, కార్మికులు, సామాన్య ప్రజలను మాత్రమే గాక వైద్యుల వంటి మేథోజీవులను అతలాకుతలం చేస్తున్నాయి. పెద్ద మొత్తంలో ఖర్చుచేసి వైద్యవిద్యను చదివినప్పటికీ, కార్పొరేట్ చట్రంలో వారు బందీలు కావాల్సిందే! ఎంత నైపుణ్యం ఉన్నా యాజమాన్యాలు ఇచ్చే జీతపు రాళ్లతో సరిపెట్టుకోవాల్సిందే. తెగించి సొంత ప్రాక్టీసు పెట్టుకుందామన్నా దారుణమైన ప్రభుత్వ నిబంధనల కారణంగా అసాధ్యంగా మారుతోంది. అయినా, ధైర్యం చేసి ముందుకెళ్తున్న వారు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. సొంతగా ఆస్పత్రి పెట్టి అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఒక డాక్టర్ తాను ఆత్మహత్య చేసుకోవడంతో పాటు, కన్నతల్లిని, కట్టుకున్న భార్యను అభం, శుభం తెలియని ఇద్దరు చిన్నారులను బలిగొన్న దారుణ ఉదంతం మంగళవారం విజయవాడలో చోటుచేసుకుంది. గురునానక్ కాలనీలో చోటుచేసుకున్న ఈ సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా వైద్య వర్గాల్లో కలకలం రేపింది. పైకి గంభీరంగా కనిపించే వైద్య వృత్తిలో కనిపించని కష్టాలను చర్చనీయాంశం చేసింది. పోలీసుల కథనం ప్రకారం.... నగరంలోని గురునానక్ కాలనీలో ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ డి.శ్రీనివాస్ (40)కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబంతోపాటు తల్లి కూడా ఆయన వద్దే ఉంటున్నారు. మంగళవారం ఉదయం ఇంటికి వెళ్లిన పని మనిషికి బాల్కనీలో శ్రీనివాస్ ఉరి వేసుకుని ఉండడం కనిపించింది. ఆమె చూసి చుట్టుపక్కల వారికి చెప్పింది. వెంటనే వారు పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు లోపలకు వెళ్లి చూడగా శ్రీనివాస్ ఉరికి వేలాడుతూ కనిపించారు. ఆయన భార్య ఉష (38), కుమార్తె శైలజ (9), కుమారుడు శ్రీహాన్ (8), తల్లి రమణమ్మ (65) రక్తపు మడుగులో పడి ఉన్నారు. వారి మృతదేహాలు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. వారి గొంతుకలు కోసి ఉన్నాయి. ఆర్థిక ఇబ్బందుల వల్ల డాక్టర్ శ్రీనివాసే కుటుంబ సభ్యులను హత్య చేసి తాను ఆత్మహత్య చేసుకుని ఉంటారని పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు.

డాక్టర్ శ్రీనివాస్ దంపతులు, వారి పిల్లలు (ఫైల్ ఫోటో)

మృతదేహాలను పోస్టుమార్టానికి తరలిస్తున్న దృశ్యం

తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు?

డాక్టర్ శ్రీనివాస్ గుంటూరు మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ పూర్తి చేశారు. అనంతరం సూపర్ స్పెషాలిటీ కోర్సును అభ్యసించారు. నగరంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో కొన్నేళ్లు వైద్యులుగా సేవలందించారు. ఏడాది క్రితం సొంతంగా పుష్పా హోటల్ సెంటర్ సమీపంలో శ్రీజ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని ప్రారంభించారు. ఆస్పత్రి సరిగా నడవకపోవడంతో అప్పులు పెరిగిపోయాయి. ఆ మొత్తాన్ని తీర్చాలంటూ రుణదాతలు ఒత్తిడి చేయడం ప్రారంభించారు. దీంతో కొంత కాలంగా ఆయన డిప్రెషన్‌లో పడిపోయినట్లు చెబుతున్నారు. సోమవారం అర్ధరాత్రి సమయంలో కుటుంబ సభ్యులను చంపి, తెల్లవారు జామున డాక్టర్ శ్రీనివాస్ ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. నగర పోలీస్ కమిషనర్ హెచ్‌డిఎఫ్ రామకృష్ణ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు నిర్వహించాయి. డాక్టర్ శ్రీనివాస్ తన ఇంటి ఎదురుగా ఉన్న మరొకరి ఇంటి పోస్టు బాక్సులో 'నా కారు తాళం నా అన్నకు ఇవ్వాలి' అని రాసిన లెటర్ ఉండడాన్ని పోలీసులు గుర్తించారు. ఇది ఆత్మహత్యకు ముందు రాసిన లెటర్‌గా భావిస్తున్నారు.

ఆ మేనిఫెస్టో అబద్ధాల పుట్ట

- వ్యవసాయం దండగన్నది చంద్రబాబు కాదా?
- మైదుకూరు, కలికిరి, టంగుటూరు సభల్లో వైసిపి అధినేత జగన్

ప్రజాశక్తి - కడప ప్రతినిధి, ఒంగోలు బ్యూరో

గత టిడిపి మేనిఫెస్టోలోని హామీల అమలుపై ప్రశ్నిస్తే సమాధానం లేదని, సూపర్‌సిక్స్‌కు ఎటువంటి విశ్వసనీయతా లేదని, తాజా మేనిఫెస్టోలో బిజెపి ఫొటో పెట్టొద్దనే ఆదేశాలతో మోసపూరిత మేనిఫెస్టోగా రుజువైందని వైసిపి అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించారు. వైఎస్‌ఆర్ జిల్లా మైదుకూరు, అన్నమయ్య జిల్లా కలికిరి, ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గం టంగుటూరులో నిర్వహించిన సభల్లో జగన్ మాట్లాడారు. 2014 ఎన్నికల ముంగిట టిడిపి, జనసేన, బిజెపి నేతల ఫొటోలతో కూడిన మేనిఫెస్టోను ఇంటింటికీ పంపించి ఓట్లు వేయించుకున్న తర్వాత ఆ మేనిఫెస్టోను బుట్టదాఖలు చేశారన్నారు. ఆ మేనిఫెస్టోలోని మొదటి హామీలో రూ.86,799 కోట్ల రైతు రుణమాఫీపై మొదటి సంతకం చేస్తానని హామీ ఇచ్చారని, ఎంతమందికి పూర్తిస్థాయిలో రుణమాఫీ చేశారు?, ఆడబిడ్డ పుట్టగానే మహాలక్ష్మీ పథకం కింద రూ.20 వేలు ఎందుకు ఖాతాలో జమ చేయలేదు? అని ప్రశ్నించారు. రూ.పది వేల కోట్లతో బిసి సబ్‌ప్లాన్, ప్రతి పట్టణాన్ని హైటెక్ సిటీగా, సింగపూర్‌గా చేస్తానని హామీ ఇచ్చారని, చివరికి రాష్ట్రానికి ప్రత్యేక హోదానైనా తెచ్చారా అంటే దాన్నీ అమ్మేశారని ఎద్దేవా చేశారు. 'వ్యవసాయం దండగన్నది చంద్రబాబు కాదా.. రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తే తీగలపై బట్టలు ఆరేసుకోవాలి అని చెప్పిన మాటలు చంద్రబాబువి కాదా? అని అడుగుతున్నా..' అని అన్నారు. అభివృద్ధి విషయంలోనూ చంద్రబాబుది బోగస్ రిపోర్టు అని.. తమది ప్రోగ్రెస్ రిపోర్ట్ అని చెప్పారు. ఎవరు వంచన చేశారో.. ఎవరు న్యాయం చేశారో చూద్దామా?అని సవాలు విసిరారు. తమ ప్రభుత్వంలో పింఛను కానుక, నాడు-నేడు, విద్యా కానుక, ఇంగ్లీష్ మీడియం, బైజూస్ కంటెంట్, డిజిటల్ బోర్డులు, బోధన, సిబిఎస్ఇ, ఐబి వరకు ప్రయాణించామని తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా 16 మెడికల్ కాలేజీలు, కొత్తగా నాలుగు షిప్పింగు హార్బర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తమ సంక్షేమ పథకాలను చదివితే చంద్రబాబుకు, ఎల్లోమీడియాకు, చంద్రన్న కాంగ్రెస్‌కు కోపం వస్తోందని విమర్శించారు. కరోనా, సంక్షేమ పథకాల ఆర్థిక పరిస్థితుల కారణంగా రాజోలి రిజర్వాయర్ నిర్మాణ పనులు నిర్మించలేకపోయానని, వచ్చే టర్మ్‌లో పూర్తి చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో కడప ఎంపి అభ్యర్థి అవినాష్‌రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్.రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్, ఒంగోలు ఎంపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, కొండపి అభ్యర్థి ఆదిమూలపు సురేష్, ఒంగోలు అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి, వేమూరు అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు, సంతనూతలపాడు ఎమ్మెల్యే సుధాకర్‌బాబు పాల్గొన్నారు.

టంగుటూరు సభలో మాట్లాడుతున్న జగన్

మత్స్యకారుల జీవన భృతి కోసం

రేపట్నుంచి ఎన్యుమరేషన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులకు జీవనభృతి కోసం గురువారం నుంచి ఎన్యుమరేషన్ ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర మత్స్యశాఖ కమిషనరు సూర్యకుమారి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సముద్ర జలాల్లో 61 రోజులపాటు చేపల వేట నిషేధించిందని, మత్స్యకారుల జీవనోపాధి కోల్పోతున్న కారణంగా ప్రతి సంవత్సరం చెల్లిస్తున్న విధంగానే ఈ ఏడాదీ జీవనభృతిని చెల్లిస్తామన్నారు. జీవనభృతి చెల్లించేందుకు ఎన్నికల కమిషన్ అనుమతి తీసుకున్నామన్నారు. ఎన్యుమరేషన్‌కు మత్స్యకారులందరూ సహకరించాలని కోరారు.

ప్రజలపై పోలవరం సెస్

- రూ.33 వేల కోట్లు వసూలు చేస్తాం
- కొయ్యలగూడెం సభలో పవన్ కల్యాణ్

ప్రజాశక్తి- టి.నరసాపురం, కొయ్యలగూడెం

టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ఏర్పడితే రాష్ట్ర ప్రజలపై పోలవరం సెస్ విధిస్తామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రకటించారు. ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం కొయ్యలగూడెంలో మంగళవారం నిర్వహించిన వారాహి యాత్రలో పవన్ మాట్లాడుతూ రూ.33 వేల కోట్లను ప్రజల నుంచి వసూలు చేస్తామన్నారు. ఆ మొత్తంతో పోలవరం నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇస్తామని తెలిపారు. ఇందుకోసం తాను కూడా రూ.కోటి విరాళమిస్తానని చెప్పారు. పోలవరం జాతీయ ప్రాజెక్టుగా విభజన చట్టంలో పేర్కొన్నందున పూర్తి వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వం భరించాలి. కానీ, పవన్ కల్యాణ్ ఆ బాధ్యతను తప్పించి, అంతా రాష్ట్రం నెత్తిన రుద్దుతున్నారని పరిశీలకులు అంటున్నారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేసి నిర్వాసితుల సమస్యలు పరిష్కరించే బాధ్యత జనసేన తీసుకుంటుందని, 2027 నాటికి ప్రాజెక్టును పూర్తి చేస్తామని తెలిపారు. 2018 నాటికి టిడిపి ప్రభుత్వ హయాంలోనే 50 శాతం పోలవరం పనులు పూర్తయ్యాయని తెలిపారు. జగన్ అధికారం చేపట్టాక ప్రాజెక్టును ముందుకు సాగనివ్వలేదని విమర్శించారు. ముంపు గ్రామాల్లో లక్షా అరవై వేల మంది నిర్వాసితులను గుర్తిస్తే ఏడు వేల మందిని మాత్రమే పునరావాసాలకు తరలించారని, మిగిలిన వారు చెట్టుకొకరు పుట్టకొకరయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా పునర్విభజన సమయంలో పోలవరాన్ని జిల్లా కేంద్రంగా మార్చే విధంగా చంద్రబాబుతో మాట్లాడి ప్రణాళికలు చేపడతామన్నారు. జనసేన పోలవరం అభ్యర్థి చిర్రి బాలరాజు, ఏలూరు టిడిపి ఎంపి అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్‌లను గెలిపించాలని కోరారు. ఈ సభలో చింతలపూడి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సొంగా రోషన్ కుమార్, టిడిపి పోలవరం నియోజకవర్గ కన్వీనర్ బొరగం, శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే మొడియం శ్రీనివాసరావు, ఘంటా మురళీరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. సభ మధ్యలో పవన్ సెక్యూరిటీ బౌన్సర్‌పై గుర్తు తెలియని వ్యక్తి దాడి చేయడంతో సభలో కలకలం రేగింది. పోలీసులు అప్రమత్తమై సర్దుబాటు చేయడంతో సద్దుమణిగినా సభానంతరం మళ్లీ ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోలీసులు రంగప్రవేశం చేయడంతో సమస్య సద్దుమణిగింది. దీంతో, కొద్దిసేపు ట్రాఫిక్ స్తంభించింది.

ఛత్తీస్‌గఢ్‌లో

మరో ఘాతుకం

- ముగ్గురు మహిళలతో సహా 10 మంది నక్సల్స్ కాల్చివేత
- 15 రోజుల వ్యవధిలో రెండో భారీ 'ఎన్‌కౌంటర్'
- ఈ ఏడాది ఇప్పటివరకు 91 మంది చనిపోయారు

నారాయణపూర్ : ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతం మరోసారి నెత్తురు చిందించింది. నారాయణపూర్-కాంకేర్ జిల్లాల సరిహద్దుల్లోని అటవీ ప్రాంతంపై భద్రతా బలగాలు మంగళవారం తెల్లవారు జామున మెరుపు దాడి చేసి ముగ్గురు మహిళలతో సహా పది మంది నక్సలైట్లను కాల్చి చంపారు. 15 రోజుల వ్యవధిలో జరిగిన రెండో అతిపెద్ద ఎన్‌కౌంటర్‌గా దీనిని పోలీస్ అధికారి ఒకరు పేర్కొన్నారు. ఇది భద్రతా బలగాలు సాధించిన మరో అతి పెద్ద విజయమని ఛత్తీస్‌గఢ్ ఉప ముఖ్యమంత్రి విజయశర్మ ఒక వీడియో ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 16న కంకెర్ జిల్లాలోని కల్పెర్ గ్రామంలో భద్రతా దళాల కాల్పుల్లో 29 మంది నక్సలైట్లు చనిపోయిన సంగతి తెలిసిందే. మంగళవారం 'ఎన్‌కౌంటర్' జరిగినట్లుగా చెప్పబడుతున్న ప్రాంతం కల్పెర్ గ్రామానికి దక్షిణంగా సుమారు 30 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. అబూజ్మడ్ ప్రాంతంలోని టెక్మెత, కకూర్ గ్రామాల మధ్య ఉన్న అడవిలో నక్సలైట్ల కదలికల గురించి పక్కా సమాచారం ఉండడంతో భద్రతాదళాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి తుపాకీ గుళ్ల వర్షం కురిపించాయి. చనిపోయిన మావోయిస్టుల మృతదేహాల వద్ద ఒక ఎకె-47 రైఫిల్, ఒక ఐఎన్ఎస్ఎఎస్ రైఫిల్, ఇతర ఆయుధాలు, మందు గుండు సామాగ్రి, పేలుడు పదార్థాలు దొరికాయని పోలీసులు తెలిపారు.

ఈ ఎన్‌కౌంటర్‌లో భద్రతా సిబ్బందికి ఎలాంటి హానీ జరగలేదని చెప్పారు. అలాగే నక్సలైట్లను చర్చలకు ఆహ్వానిస్తున్నామని, అన్నారు. నక్సలైట్లు వ్యక్తిగతంగా కానీ, గ్రూపులుగా కానీ వీడియో కాల్ లేదా మధ్యవర్తి ద్వారా సంప్రదించవచ్చని అన్నారు. బస్తర్‌లో శాంతి నెలకొనాలని, అభివృద్ధి చెందాలని మేం కోరుకుంటున్నాం' అని ఉప ముఖ్యమంత్రి సెలవిచ్చారు.

ప్రజ్వల్, హెచ్‌డి రేవణ్ణలను

తక్షణమే అరెస్టు చేయాలి

- మహిళా సంఘాల డిమాండ్

● లోపలి పేజీలో..●

రఫాపై దాడికి రంకెలేస్తున్న నెతన్యాహు

- వచ్చే వారం ఇజ్రాయిల్‌లో బ్లింకెన్ పర్యటన
- గాజాపై తాజా దాడుల్లో 60 మంది మృతి

కాంగ్రెస్‌తో మళ్లీ పాత రోజులు

- మెదక్ సభలో ప్రధాని మోడీ విమర్శ

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

అవినీతి, అబద్ధాలు, మాఫియా, కుటుంబ పాలన, ఓటు బ్యాంక్ రాజకీయాలు అనే పంచ సూత్రాలతో కాంగ్రెస్ పని చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విమర్శించారు. దేశంలో పాత రోజులు తీసుకురావాలని చూస్తోందన్నారు. బిజెపి అభ్యర్థులకు మద్దతుగా మెదక్ జిల్లా అల్లాదుర్గంలో మంగళవారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొస్తే వారసత్వ సంపద నుంచి కొత్త ట్యాక్స్ వసూలు చేస్తామంటోందన్నారు. తల్లిదండ్రులు సంపాదించిన దానిలో 55 శాతం ఆస్తి పిల్లలకు దక్కకుండా కుట్రలు చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని రాజకీయ అవసరాల కోసం వాడుకుంటూ ఇప్పుడు బిజెపిపై దుష్ప్రచారం చేస్తోందన్నారు. గుజరాత్ నుంచి పార్లమెంట్‌కు ఎన్నికైన తర్వాత పార్లమెంట్ హాలులో రాజ్యాంగానికి మోకరిల్లి నమస్కరించానని, అలాంటి తాను రాజ్యాంగాన్ని ఎందుకు మారుస్తానని చెప్పుకొచ్చారు. భారత రాజ్యాంగం, భగవద్గీత పవిత్ర గ్రంథాలని, వాటిని సమానంగా కొలుస్తానని గొప్పలు చెప్పుకున్నారు. బిజెపి తిరిగి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తుందన్న అభిప్రాయం ప్రజల్లో నాటుకొన్నందున ప్రధాని ఇలా ఆత్మ రక్షణ చేసుకొన్నారని పరిశీలకులు భావిస్తున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని, ఎన్నికల ప్రక్రియలో ప్రజాస్వామ్యాన్ని అవమానపరుస్తున్నారని విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టి, బిసిల హక్కులను కాలరాసిందని విమర్శించారు. ముస్లిములను ఒబిసిల జాబితాలో చేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బిఆర్‌ఎస్ పార్టీలు రెండూ తోడు దొంగలని, ట్రిపుల్ ఆర్ సినిమాలా రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ఆర్‌ఆర్ ట్యాక్స్ పేరుతో అధిక ట్యాక్స్‌లు వసూలు చేస్తున్నారని విమర్శించారు. ఈ సభలో మంత్రి కిషన్ రెడ్డి, ఒబిసి జాతీయ అధ్యక్షులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచార సభలో అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ

కర్నూలు జిల్లాలో 46.4 డిగ్రీల ఉష్ణోగ్రత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో మంగళవారం అత్యధిక ఉష్ణోగ్రత కర్నూలు జిల్లాలో నమోదైంది. జి సింగవరంలో 46.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అలాగే నంద్యాల జిల్లా గోస్పాడులో 46.3, కడప జిల్లా బలపనూరులో 45.9 డిగ్రీలు, విజయనగరం జిల్లా రాజాంలో 45.3 డిగ్రీలు, అనకాపల్లిలోని రావిక మతంలో 44.8 డిగ్రీలు, అనంతపురం జిల్లా బొప్పేపల్లెలో 44.7, అన్నమయ్య జిల్లా పెద్దమండ్యం, ప్రకాశం జిల్లా దొనకొండలో 44.6 డిగ్రీలు చొప్పున, పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు, నెల్లూరు జిల్లా వేసివాసి అక్కమాంబపురంలో 44.4 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్ర వ్యాప్తం గా 15 జిల్లాల్లో 44 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్ర తలు నమోదయ్యాయి. అలాగే రాష్ట్రంలో 67 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 83 మండలాల్లో వడగాడ్పులు నమోదయ్యాయి. బుధవారం కూడా ఇదే రీతిలో రాష్ట్రంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం వుందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎమ్‌డి రోణంకి కూర్మనాథ్ తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, కృష్ణా, ఎన్‌టిఆర్, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, తిరుపతి, కడప జిల్లాల్లో 46 నుంచి 47 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం వుందన్నా రు. అలాగే కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, అనంతపురం, అన్నమయ్య, చిత్తూరు, బాపట్ల జిల్లాల్లో 44 నుండి 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం వుందని, ప్రజలు అప్రమత్తంగా వుండాలని కోరారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..
స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

భూసేకరణ నోటిఫికేషన్ రద్దుపై పిల్

ప్రజాశక్తి, అమరావతి

రాజధాని అమరావతి ప్రాంతంలో భూసేకరణ ప్రకటనను గుంటూరు కలెక్టరు ఉపసంహరిస్తూ ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇచ్చిన నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ హైకోర్టులో పిల్ దాఖలైంది. రాజధాని అంశంపై హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం తీర్పునకు విరుద్ధంగా నోటిఫికేషన్ ఉందంటూ రాజధాని రైతులు దాఖలు చేసిన పిల్‌లో పేర్కొన్నారు. రాజధాని అమరావతిని ధ్వంసం చేయాలనే కుట్ర ఉందని, తక్షణమే హైకోర్టు జోక్యం చేసుకోవాలని కోరారు. ఇందులో పలువురు అధికారులతోపాటు సిఎం వైఎస్ జగన్‌ను వ్యక్తిగత ప్రతివాదులుగా పేర్కొన్నారు.

నా భుజాలపై తుపాకి పెట్టొద్దు

ఎఎజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డిపై సిబిఐ ఎఫ్‌ఐఆర్ చేసిన అంశంలో పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల పదేపదే అబద్ధాలు చెబుతున్నారని అడిషనల్ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి ఆరోపించారు. వైఎస్ షర్మిల తన భుజంపై తుపాకీ పెట్టి అన్న జగన్‌మోహన్‌రెడ్డిని కాల్చాలనుకోవడం సరికాదని, ఆమె నేరుగా రాజకీయ పోరాటం చేయాలి తప్ప తనను బలి చేయడం తగదని అన్నారు. మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేరును చార్జ్‌షీట్‌లో చేర్చాలని తాను పిటిషన్ ఎన్నడూ వేయలేదని పదేపదే చెప్పినా ఆమె ఉద్దేశపూర్వకంగా తనపై నిందలు మోపుతున్నారని అన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి వ్యతిరేకంగా 2009 ఫిబ్రవరిలో చంద్రబాబు రాష్ట్రపతికి ఫిర్యాదు చేస్తే, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చనిపోయాక కాంగ్రెస్ ఎమ్మెల్యే శంకర్రావు 2010, 2011లో రెండు సార్లు కోర్టుకు లేఖ రాశారని తెలిపారు. 2011లో టిడిపి నాయకులు ఎర్రన్నాయుడు, బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, అశోక్‌గజపతిరాజు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేయడంతో కేసు నమోదైందన్నారు. ఈ కేసులో అసలు నిందితులు మంత్రులు, ప్రభుత్వ కార్యదర్శులు అవుతారని, వారి పేర్లను చేర్చాలని మాత్రమే కోర్టులో పిటిషన్ వేశానని అన్నారు.

బిజెపి ఓటమితోనే దేశానికి ప్రగతి

- రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు

ప్రజాశక్తి- పార్వతీపురం రూరల్, కురుపాం

బిజెపి అధికారంలో ఉన్న పదేళ్లలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసి, రాజ్యాంగ విలువలను తుంగలోకి తొక్కి, ఓటును బజారులో సరుకుగా మార్చిందని రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు విమర్శించారు. సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని ఓడిస్తేనే దేశం ప్రగతి బాటలో నడుస్తుందని అన్నారు. పార్వతీపురంలోని విజయలక్ష్మి కల్యాణ మండపంలో సిపిఎం, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి అజశర్మ అధ్యక్షతన మంగళవారం జరిగిన ప్రజా అవగాహన సమావేశంలో శోభనాద్రీశ్వరరావు మాట్లాడారు. మత ప్రాతిపదికన దేశాన్ని విభజించి, మెజారిటీ ప్రజల మద్దతును ఎన్నికల్లో కూడగట్టి అధికారాన్ని నిలుపుకోవాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చూస్తోందన్నారు. కొన్ని కారణాల వల్ల మన రాష్ట్రంతోపాటు దేశంలోని కొన్ని రాజకీయ పార్టీలు బిజెపికి ముఖ్యంగా ప్రధాని మోడికి భయపడి మద్దతు ఇస్తున్నాయన్నారు. బిజెపి నాయకులు రాజ్యాంగ పీఠికలో పేర్కొన్న సోషలిస్టు, సెక్యులర్ పదాలను తొలగించాలని చూస్తుండడంతో త్వరలో రాజ్యాంగానికి రాబోయే ప్రమాదాన్ని సూచిస్తోందని వివరించారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆధ్వర్యంలో రూపొందించిన భారత రాజ్యాంగం స్థానంలో మనువాద రాజ్యాంగాన్ని తీసుకొచ్చే ప్రమాదం కనబడుతోందన్నారు. దేశంలోని మైనారిటీలతోపాటు ప్రజాస్వామ్యవాదులు, దేశ ప్రజలు, మేధావులు, విద్యాధికులు ఈ విషయాలను లోతుగా అవగాహన చేసుకుని సార్వత్రిక ఎన్నికలలో బిజెపిని, దానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతిస్తున్న పొత్తు, తొత్తు పార్టీలను ఓడించాలని, ఇండియా వేదికలోని సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఇండియా వేదిక తరపున పోటీ చేస్తున్న అరకు పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి పాచిపెంట అప్పలనర్సను, కురుపాం శాసనసభ సిపిఎం అభ్యర్థి మండంగి రమణను, పార్వతీపురం శాసనసభ కాంగ్రెస్ అభ్యర్థి బత్తిన మోహనరావును గెలిపించి చట్టసభలకు పంపించాలని కోరారు. భారత రాజ్యాంగ పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ కె.విజయారావు మాట్లాడుతూ చట్టసభల్లో పాలక పక్షాలను ప్రశ్నించే బలమైన గొంతులు లేకపోవడంతో మెజారిటీ బలం చూసుకుని ప్రభుత్వాలు నిరంకుశంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. పార్లమెంట్, అసెంబ్లీలో ప్రశ్నించే గొంతులైన సిపిఎం, సిపిఐ, ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో భారత్ బచావో రాష్ట్ర నాయకులు జి.సీతాలక్ష్మి, జివి.రంగారెడ్డి, రిటైర్డు ఐఎఎస్ అధికారి బండ్ల శ్రీనివాస్, రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు ఝాన్సీ, ఎపి రైతు సంఘం రాష్ట్ర నాయకులు మర్రాపు సూర్యనారాయణ, ఆప్ మహిళా రాష్ట్ర నాయకులు డాక్టర్ శీతల్, సిపిఎం సీనియర్ నాయకులు ఎం.కృష్ణమూర్తి, జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వడ్డే శోభనాద్రీశ్వరరావు

వామపక్షాలను గెలిపిస్తేనే ప్రభుత్వ రంగానికి రక్షణ
చలసాని శ్రీనివాసరావు, కె.విజయారావు

పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో వామపక్షాలను గెలిపిస్తేనే ప్రభుత్వ రంగానికి రక్షణ ఉంటుందని భారత రాజ్యాంగ పరిరక్షణ వేదిక కన్వీనర్ కె.విజయరావు, విభజన హామీల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు చలసాని శ్రీనివాసరావు అన్నారు. కురుపాంలోని రావాడ జంక్షన్ వద్ద మంగళవారం సాయంత్రం నిర్వహించిన సభలో వారు ప్రసంగించారు. అంబేద్కర్ సారథ్యంలో మేధావులంతా కలిసి రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాలను పొందుపరిచారని, నేడు బిజెపి పాలనలో వాటి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోందని వివరించారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల కోసం పోరాడే వారిని ఎన్నుకుంటారో, ప్రజలను మభ్యపెట్టి మోసగించే బిజెపి, దాని పొత్తు, తొత్తు పార్టీలను ఎన్నుకుంటారో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఇండియా వేదిక తరపున పోటీ చేస్తున్న కురుపాం నియోజకవర్గ సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి మండంగి రమణను, అరకు పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి పాచిపెంట అప్పలనర్సను సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు ఐఎఎస్ బండ్ల శ్రీనివాసరావు, రిటైర్డు ప్రొఫెసర్ అప్పలనాయుడు, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి అజశర్మ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.సుబ్బారావమ్మ, సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి మండంగి రమణ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొల్లి గంగునాయుడు, కోలక అవినాష్, శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

గంగవరం పోర్టు కార్మికులతో చర్చలు

- పోర్టు యాజమాన్యం

ప్రజాశక్తి-అమరావతి

హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా గంగవరం పోర్టు కార్మికులతో చర్చలు జరిపినట్లు హైకోర్టుకు పోర్టు యాజమాన్యం తెలియజేసింది. పోర్టు యాజమాన్య నివేదికను పరిశీలించాలని రాష్ట్రం తరపున స్పెషల్ ప్లీడర్ చింతల సుమన్ కోరారు. తమ వాదనలతో కౌంటర్ దాఖలు చేస్తామన్నారు. ఇందుకు జస్టిస్ నైనాల జయసూర్య అనుమతిస్తూ మంగళవారం ఆదేశాలిచ్చారు. గంగవరం పోర్టు కార్మికుల సమ్మె వల్ల విశాఖ స్టీల్ ప్లాంట్‌కు బొగ్గు సరఫరా సక్రమంగా జరగడం లేదని, విశాఖ స్టీల్ మూతపడే ప్రమాదం ఉందంటూ స్టీల్ ఎగ్జిక్యూటివ్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దుర్గా ప్రసాద్ వేసిన పిటిషన్‌పై తదుపరి విచారణను మే 2కు వాయిదా వేశారు.

వడదెబ్బకు ముగ్గురు మృతి

ప్రజాశక్తి-యంత్రాంగం

రాష్ట్రంలో వేర్వేరు చోట్ల వడదెబ్బకు మంగళవారం ముగ్గురు వృద్ధులు మృతి చెందారు. మృతుల్లో శ్రీకాకుళం జిల్లాలో ఇద్దరు, వైఎస్ఆర్ జిల్లాలో ఒకరు ఉన్నారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం బన్నువాడకు చెందిన రామారావు (68) పొలానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఎండకు తట్టుకోలేక తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పొలాల మధ్యనే పడిపోవడంతో స్థానికులు గుర్తించి టెక్కలి జిల్లా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పలాస మండలం బ్రాహ్మణతర్లాకు చెందిన బలరాం (85) గ్రామ సమీపంలోని తన చిన్న కుమారుడి వద్దకు వెళ్తుండగా వడదెబ్బకు గురై అక్కడే మృతి చెందారు. వైఎస్ఆర్ జిల్లా ఖాజీపేట మండలం కొత్త నెల్లూరు ఎస్‌సి కాలనీకి చెందిన అక్కయ్య (70) మైదుకూరులో జరిగిన జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభకు వెళ్లారు. ఇంటికి వచ్చిన తరువాత తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. చికిత్స నిమిత్తం చెన్నూరు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు.

పింఛన్ 'ముప్పు'

- బ్యాంకుల చుట్టూ తిరగాల్సిందేనా!
- బ్యాంకు ఖాతాలో నగదు కట్ అయిపోతే!

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సామాజిక భద్రత పింఛను తీసుకునే లబ్ధిదారులకు మరోమారు ఇబ్బందులు తప్పేటట్లులేవు. ఎన్నికల కమిషన్, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న డిబిటి (డైరెక్టు బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్) నిర్ణయంతో పింఛనుదారులు బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. గత నెలలో పింఛను కోసం సచివాలయాలకు వెళ్లి 33 మంది వృద్ధులు మరణించినప్పటికీ ప్రభుత్వం ఏమాత్రం తీరు మార్చుకోకుండా, ఈసారి ఏకంగా పింఛనుదారులు తమ పింఛను నగదు కోసం మండుటెండలో రెండు చోట్లకు వెళ్లి, వేచి చూసేలా ఆదేశాలిచ్చింది. మే నెలకు సంబంధించిన పింఛను నేరుగా ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుని, దానికనుగుణంగా ఏర్పాట్లు చేస్తోంది. అయితే ఇక్కడే అసలు సమస్య మొదలవుతోంది. ఏ పింఛనుదారుడుకు బ్యాంకు ఖాతాలో నగదు పడుతుంది? ఏ పింఛనుదారుడుకు బ్యాంకు ఖాతా లేదు? ఏ లబ్ధిదారుకు ఇంటింటికి వచ్చి ఇస్తారు? తదితర అంశాలన్నీ తెలుసుకోవాలంటే మళ్లీ.. లబ్ధిదారులందరూ సచివాలయ బాట పట్టాల్సిందే. తదనంతరం అక్కడ వివరాలు సేకరించి, అక్కడ నుంచి బ్యాంకులకు పరుగులుపెట్టి, బ్యాంకుల్లో నుంచి నగదు డ్రా చేసుకుని తెచ్చుకోవాల్సి ఉంటుంది. ఇప్పటికే మండువేసవిలో సచివాలయానికి వెళ్లేందుకే నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పింఛనుదారులు, మళ్లీ అక్కడ నుంచి బ్యాంకులకు వెళ్లి, అక్కడ క్యూలో నుంచోని లేదా ఎటిఎం సెంటర్లకు వెళ్లి అక్కడ వెయిట్ చేసి నగదు తీసుకునే సరికే వారు తీవ్ర అనారోగ్యానికి లోనయ్యే అవకాశం కనపడుతోంది. దీంతో పింఛను కోసం వెళితే ముప్పు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వచ్చిందని పింఛనుదారులు వాపోతున్నారు.

డబ్బులు మొత్తం పడతాయా?
కట్ అవుతాయా?

ప్రభుత్వం బ్యాంకు ఖాతాలో నగదు జమ చేస్తే.. డబ్బులు మొత్తం వస్తాయా? లేక ఏమైనా కట్ అవుతాయా? అనే ఆందోళన కూడా పింఛనుదారుల్లో నెలకొంది. చాలా బ్యాంకులు ప్రస్తుతం మినిమమ్ బ్యాలెన్స్ మెయింటెన్ చేయాలని చెబుతున్నాయి. ఒకవేళ మినిమమ్ బ్యాలెన్స్ ఖాతాలో లేకపోతే మైనస్ బ్యాలెన్స్ చూపిస్తున్నాయి. బ్యాంకు ఖాతాలో నగదు పడిన వెంటనే ఆ మైనస్ బ్యాలెన్స్ కట్ అయిపోయి మిగిలిన నగదు మాత్రమే ఖాతాలో చూపిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం జమ చేయనున్న పింఛను సొమ్ము నుంచి బ్యాంకులు మెయింటెనెన్స్, మైనస్ బ్యాలెన్స్‌ల రూపేణా నగదును కట్ చేసుకుంటాయేమోననే ఆందోళన పింఛనుదారుల్లో ఉంది. దీనిపై అయితే ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆదేశాలు బ్యాంకులకు రాలేదు.

పశు సంపదకూ బకాయిలే

- నాలుగేళ్లుగా తిప్పుతున్న ఆర్థికశాఖ

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

పశుసంపద అభివృద్ధి కోసం అనేక రాష్ట్రాల నుంచి కొనుగోలు చేసిన పశువులకు కూడా రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు పడిపోయింది. ఎన్నో సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలతో చేసుకున్న ఒప్పందాల మేరకు కోట్లాది రూపాయల విలువైన పశుసంపదను కొనుగోలు చేసి రాష్ట్రానికి తీసుకువచ్చారు. 2018 నుంచి 2020 మధ్య కాలంలో జరిగిన ఈ ఒప్పందాలకు సంబంధించిన నిధులను విడుదల చేయకపోవడంతో పశువులను సరఫరా చేసిన వారు న్యాయస్థానం మెట్లు ఎక్కారు. ఇతర రాష్ట్రాల నుంచి జంతువులను కొనుగోలు చేసి రాష్ట్రంలో అభివృద్ధి చేసేందుకు 2018లో యానిమల్ ఇండక్షన్ పాలసీని ప్రభుత్వం తీసుకువచ్చింది. ఎస్‌సి,ఎస్‌టి బిసి, కాపు, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా జంతు పెంపకాన్ని ప్రోత్సాహించాలని నిర్ణయించారు. ఆవులు, గేదెలు, గొర్రెలు వంటి వాటిని కొనుగోలు చేశారు. అయ్యప్ప ఎంటర్‌ప్రైజెస్, భారత్ లైవ్‌స్టాక్ ఏజెన్సీ, ఖురానా డెయిరీ ఫామ్, విఘ్నేశ్వర ఏజెన్సీస్ వంటి సంస్థల నుంచి రాష్ట్రంలోని 13 కార్పొరేషన్లు ఈ పశు సంపదను కొనుగోలు చేశాయి. ఈ కొనుగోళ్లకు సంబంధించి 21.54 కోట్ల రూపాయలను చెల్లించాల్సి ఉన్నప్పటికీ ఆర్థికశాఖ ఇప్పటివరకు ఈ నిధులను చెల్లించలేదు. దీనిపై 2022లోనే ఆయా సంస్థలు న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. ఈ నిధులను విడుదల చేస్తే కోర్టు నుంచి మొట్టికాయలు తప్పించుకోవచ్చునని అధికారులు అంటున్నారు.

మేనిఫెస్టోలో ప్రత్యేక హోదా పెట్టలేదేం?

ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు చలసాని శ్రీనివాస్

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

ఓట్ల కోసం రకరకాల హామీలతో మేనిఫెస్టోలను విడుదల చేసిన వైసిపి, టిడిపి... ప్రత్యేక హోదా అంశాన్ని వాటి మేనిఫెస్టోలో ఎందుకు పెట్టలేదని ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు చలసాని శ్రీనివాస్ ప్రశ్నించారు. శ్రీకాకుళంలోని ఒక హోటల్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక హోదా, విభజన హామీలను ఈ రెండు పార్టీలూ అటకెక్కించాయన్నారు. మోడీ వద్ద జగన్, చంద్రబాబు తలవంచి రాష్ట్ర ప్రయోజనాలను, ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టారని విమర్శించారు. మోడీ తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో పరిశ్రమల ఏర్పాటుకు రూ.తొమ్మిది లక్షల కోట్లను కేటాయించి, దేశ సంపదనంతా అక్కడికే తరలిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలోని అమరావతి, తిరుపతి, విశాఖకు మాత్రం నిధులు ఇవ్వలేదన్నారు. ఇంటింటికీ గ్యాస్ ఇస్తామని చెప్పిన మోడీ... కృష్ణా బేసిన్‌లోని గ్యాస్‌ను గుజరాత్ వ్యాపారులకు పంపిస్తున్నారని వివరించారు. ప్రత్యేక హోదా లేకపోవడంతో పరిశ్రమలు రాక రాష్ట్రంలోని యువత వలసపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి దగా చేసిన వారిని ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని కోరారు. ఈ సమావేశంలో ఆంధ్రా మేధావుల ఫోరం అధ్యక్షులు ప్రొఫెసర్ జి.అప్పలనాయుడు, రాష్ట్ర యువజన జెఎసి అధ్యక్షులు పి.బుల్లిరాజు, శ్రామిక వికాస్ సంఘటన జాతీయ ప్రధాన కార్యదర్శి వై.నారాయణ, పర్యావరణ ఉద్యమకారుడు శివరావు, ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి జిల్లా అధ్యక్షులు గొలివి నర్సునాయుడు పాల్గొన్నారు.

పథకాల హోరు

(మొదటిపేజీ తరువాయి)

రాజధానిగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. రాయలసీమ అభివృద్ధిలో భాగంగా కర్నూలులో తక్షణ హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని, హార్టీకల్చర్ హబ్‌గా, విత్తన రాజధానిగా రాయలసీమను చేస్తామని తెలిపారు. యువగళం యాత్రలో ప్రకటించిన 'మిషన్ రాయలసీమ' అమలుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. పరిశ్రమలను తీసుకొచ్చి రాయలసీమను ఆటోమొబైల్ హబ్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు. కెజి టు పిజి సిలబస్‌ను సమీక్ష చేస్తామని, జిఓ 117ను రద్దు చేసి మూతపడ్డ పాఠశాలలు పున:ప్రారంభిస్తామని చెప్పారు. ఉద్యోగులకు మెరుగైన పిఆర్‌సి అమలు చేస్తామని, ప్రభుత్వం వచ్చిన వెంటనే ఐఆర్ ప్రకటిస్తామని పేర్కొన్నారు. సిపిఎస్, జిపిఎస్ విధానాన్ని పున:సమీక్షించి ఆమోదయోగ్యమైన పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. తక్కువ వేతనాలు పొందే అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు, కన్సాలిడేట్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలు వర్తింపజేస్తామన్నారు. వలంటీర్ల గౌరవ వేతనం రూ.10 వేలకు పెంచుతామని పేర్కొన్నారు. సామాన్యులకు ఇసుక అందుబాటులో ఉండే విధంగా సమగ్రమైన విధానం తీసుకొస్తామని చెప్పారు.

సూపర్ సిక్స్

గతేడాది మహానాడులో సూపర్‌సిక్స్ పేరుతో 6 పథకాలను ప్రకటించిన టిడిపి మ్యానిఫెస్టోలో పొందుపరిచింది. యువతకు 20 లక్షల ఉద్యోగులు లేదా నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి అందిస్తామని తెలిపింది. బడికి వెళ్లే ప్రతి విద్యార్థికీ ఏడాదికి రూ.15 వేలు, ప్రతి రైతుకూ ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సాయంగా ప్రకటించింది. 19 నుంచి 59 ఏళ్ల మధ్య ఉన్న ప్రతి మహిళకూ నెలకు రూ.1,500, ప్రతి ఇంటికీ ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని వెల్లడించింది. ఇంటింటికీ రక్షిత తాగునీరు కింద ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇస్తామని తెలిపింది. రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్ గణన చేపట్టి తద్వారా ప్రజల నైపుణ్యత స్థాయిని పెంచుతామని పేర్కొంది. సౌభాగ్యపథం కింద చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు, అంకుర సంస్థలకు ప్రాజెక్టు వ్యయంలో గరిష్టంగా రూ.10 లక్షల వరకు సబ్సిడీ అందిస్తామని తెలిపింది.

పింఛన్ల పెంపు

సామాజిక భద్రత పింఛన్లు రూ.4 వేలకు పెంచుతామని, దీనిని ఏప్రిల్ 2024 నుంచే అమలు చేస్తామని హామీ ఇచ్చింది. వికలాంగుల పింఛన్ రూ.6 వేలకు పెంచుతామని తెలిపారు. పూర్తిస్థాయిలో వైకల్యానికి గురైన వారికి పింఛన్ నెలకు రూ.15 వేలు, కిడ్నీ, తలసీమియా వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ.10 వేలు పింఛన్ అందిస్తామని తెలిపింది. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ముస్లిం మైనార్టీలకు 50 ఏళ్లకే పెన్షన్ అమలు చేస్తామని చెప్పింది. బిసిల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తేస్తామని, ఐదేళ్లలో లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామని తెలిపింది. స్థానిక సంస్థలు, నామినేటెడ్ పదవుల్లో 34 శాతం రిజర్వేషన్, చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తామని పేర్కొంది. జిల్లాల వారీ ఎస్‌సి, ఎస్‌టి వర్గీకరణ అమలు చేస్తామని, ఏజెన్సీలో ఆదివాసీ ఉపాధ్యాయుల నియామకం, జిఓ 3 పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చింది. నూర్‌బాషా కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని హామీ ఇచ్చింది.

రైతు కూలీలకు కార్పొరేషన్ ఏర్పాటు

రైతు కూలీలకు కార్పొరేషన్ స్థాపించి రాయితీలు, సంక్షేమ పథకాలు అమలు చేస్తామని తెలిపింది. వ్యవసాయానికి నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా, రాయితీతో సోలార్ పంపుసెట్లు, మిగిలిన విద్యుత్ ప్రభుత్వం కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చింది. స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలను రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతామని హామీ ఇచ్చింది. అంగన్‌వాడీ కార్యకర్తలకు సుప్రీంకోర్టు తీర్పు మేరకు గ్రాట్యుటీ చెల్లింపు, ఆశా వర్కర్లకు కనీస వేతనం పెంపు దిశగా చర్యలు తీసుకుంటామని పేర్కొంది. విద్యార్థినులకు 'కలలకు రెక్కలు' పథకం ద్వారా రుణాలు, పండగ, పెళ్లి కానుకలు పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చింది. మెగా డిఎస్‌సి, ప్రతియేటా జాబ్ క్యాలెండరు విడుదల చేస్తామని తెలిపింది.

స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షించే వారికే ఓటు

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు తోడ్పడేవారికే ఈ ఎన్నికల్లో కార్మికులు ఓట్లు వేయాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి 1173వ రోజుకు చేరాయి. ఈ దీక్షల్లో స్టీల్ ఎఫ్ఎండి, ఆర్ఎస్ అండ్ ఆర్ఎస్, ప్లాంట్ డిజైన్ విభాగాల కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన స్టీల్‌ప్లాంట్‌ను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయివేటుపరం చేయాలని చూడటం దుర్మార్గమన్నారు. కార్మికుల పక్షాన నిలవకుండా వైసిపి, టిడిపిలు మోడీ సర్కారుకు వత్తాసు పలకడం దారుణమన్నారు. ఈ సారి స్టీల్‌ప్లాంట్ పరిరక్షణే ధ్యేయంగా పనిచేసే వారికే ఓటు వేయనున్నట్టు తెలిపారు. బిజెపికి మద్దతు పలుకుతున్న పార్టీలకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

పుస్తకాలను ఆవిష్కరిస్తున్న సాహితీవేత్తలు

జన జీవన చైతన్యగీతం శ్రీశ్రీ కవిత్వం

- శ్రీశ్రీ సాహిత్య నిధి పుస్తకాల ఆవిష్కరణలో వక్తలు

ప్రజాశక్తి-విజయవాడ

పీడిత, శ్రామిక, జన పక్షపాతిగా నిలిచి.. జన జీవన చైతన్య గీతంలా తన కవిత్వాన్ని అందించిన మహాకవి శ్రీశ్రీ మార్గదర్శకుడని పలువురు వక్తలు కొనియాడారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలోని శ్రీశ్రీ విగ్రహం వద్ద ఎక్స్ రే సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ నిర్వహణలో శ్రీశ్రీ సాహిత్య నిధి ప్రచురించిన పది పుస్తకాలను మంగళవారం ఆవిష్కరించారు. ఎక్స్‌రే కార్యదర్శి బి.ఆంజనేయరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వక్తలు ప్రసంగిస్తూ.. దోపిడీ వ్యవస్థ పతనమై.. వర్గ రహిత సమాజాన్ని శ్రీశ్రీ కాంక్షించారని అన్నారు. మానవ శ్రేయస్సును కాంక్షించని ఏ పాలకులైన, ప్రభుత్వాలైనా పతనం కాక తప్పదన్నారు. యతి, ప్రాస, అలంకారాలను కాదని, కాదేదీ కవితకనర్హం అంటూ అగ్గిపుల్ల, కుక్కపిల్ల, సబ్బుబిళ్ళ, తలుపు గొళ్ళెం, హారతి పళ్ళెం కూడా కవితా వస్తువులేనని శ్రీశ్రీ నిరూపించారని తెలిపారు. ఈ సభలో వందేమాతరం, ఆంగ్లీకవనం, స్త్రీ స్త్రీ, వ్యసక్రీడలు, స్వజేళజణ, మార్క్సిస్టు మహోపాధ్యాయులు, కళాకేళి, రెడ్ స్టార్ ఓవర్ శ్రీశ్రీ, శరశ్చంద్రిక, పామర ప్రస్థానం, శ్రీశ్రీ సాహిత్య నిధి, మహాకవి శ్రీశ్రీ సాహిత్యం గురించిన పుస్తకాలను పలువురు సాహితీవేత్తలు ఆవిష్కరించారు. ఈ సభలో సాహితీవేత్తలు కొల్లూరి, సింగంపల్లి అశోక్ కుమార్, గోళ్ళ నారాయణరావు, దివికుమార్, వీరప్రసాద్ పాల్గొన్నారు.

తెనాలి సభలో మాట్లాడుతున్న చంద్రబాబు, పక్కన పెమ్మసాని, నాదెండ్ల మనోహర్

కొల్లేరును మూడో కాంటూరుకు కుదిస్తాం

- ల్యాండ్ టైటిట్ యాక్ట్‌తో హక్కులు కోల్పోతారు
- దెందులూరు, తెనాలి సభల్లో చంద్రబాబు

ప్రజాశక్తి - ఏలూరు, గుంటూరు ప్రతినిధులు

కొల్లేరులో అక్రమ చెరువులు తవ్వుతున్నారని, ఇక్కడి ప్రజలకు కాంటూరు సమస్య ఇబ్బందికరంగా మారిందని, 2019లో అధికారంలోకి వచ్చి ఉంటే ఇప్పటికే కాంటూరు సమస్య తీరేదని, అధికారంలోకొచ్చాక కేంద్రంతో మాట్లాడి కొల్లేరును మూడో కాంటూరుకు కుదిస్తామని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు హామీ ఇచ్చారు. ఏలూరు జిల్లాలో దెందులూరు, గుంటూరు జిల్లా తెనాలిలో నిర్వహించిన సభలలో ఆయన ప్రసంగించారు. గత ఐదేళ్లలో రైతులకు అండగా నిలవలేని జగన్ నాయకుడు ఎలా అవుతారని ప్రశ్నించారు. నాయకుడు అంటే సింహాన్ని, పులిని అని చెప్పుకోవడం కాదు.. సమర్థవంతమైన పాలనతో యువతకు ఉద్యోగాలు ఇవ్వాలి...గంజాయి ఇచ్చి యువత భవిష్యత్తును నాశనం చేయకూడదన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో ఆన్‌లైన్ ద్వారానే ప్రజల ఆస్తులు దోచుకునేందుకు సిద్ధపడ్డారని ఆరోపించారు. 'నాలో మంచితనమే చూశారని, నా కఠినత్వం రాబోయే రోజుల్లో చూస్తారని' ప్రత్యర్థులను హెచ్చరించారు. పోలవరం పూర్తి చేసి ప్రతి ఎకరాకూ నీరిస్తామని, ఒకటి, రెండు లిఫ్టులు పెట్టి కుడికాలువ నుంచి దెందులూరుకు నీరిస్తామని హామీ ఇచ్చారు. ఆక్వాను ఆదుకుంటామని, యూనిట్ రూ.1.50కు విద్యుత్ అందిస్తామని, పామాయిల్‌కు మద్దతు ధర, 90 శాతం సబ్సిడీతో పామాయిల్‌కు డ్రిప్ ఇరిగేషన్, రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తామని, ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు, డిఎస్‌సి నిర్వహిస్తామని చెప్పారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తామన్నారు. బిజెపితో తాను నేరుగా పొత్తుపెట్టుకున్నానని, కానీ జగన్ పరోక్షంగా పొత్తులో ఉన్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎంపి అభ్యర్థి పుట్టా మహేష్‌యాదవ్, దెందలూరు ఎమ్మెల్యే అభ్యర్థి చింతమనేని ప్రభాకర్, గుంటూరు లోక్‌సభ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, జనసేన తెనాలి అభ్యర్థి నాదెండ్ల మనోహర్, మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తదితరలు పాల్గొన్నారు.

పవన్ పార్ట్‌టైమ్ పొలిటీషియన్

మాజీ మంత్రి రావెల కిశోర్‌బాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పార్ట్‌టైమ్ పొలిటీషియన్ అని మాజీ మంత్రి రావెల కిశోర్‌బాబు విమర్శించారు. ఎన్నికల అనంతరం ఆయన రాజకీయాల నుంచి తప్పుకుని సినిమాలకే పరిమితం కావడమో, విదేశాలకు వెళ్లిపోవడమో జరుగుతుందని ఆరోపించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజలు సిఎం జగన్ వెన్నంటే ఉన్నారన్నారు. రాష్ట్రంలో కాపులకు నిజమైన నేస్తం జగన్ అని వైసిపి నాయకులు అడపా శేషు అన్నారు. పవన్ రాజకీయంగా పనికిరారని వైసిపి గ్రీవెన్స్ సెల్ ఛైర్మన్ అంకంరెడ్డి నారాయణమూర్తి విమర్శించారు.

ప్రత్యేక హోదా ఊసే లేదు

(మొదటిపేజీ తరువాయి)

వివరించారు. మళ్లీ అవే పథకాలని తెలిపారు. ముగ్గురు కలిసి పోటీచేస్తూ, ముగ్గురు నాయకుల సమక్షంగా విడుదల చేస్తూ ఇది టిడిపి, జనసేన పార్టీల ప్రణాళికని చెప్పడం వింతగా ఉందని పేర్కొన్నారు. ఈ ఎన్నికల ప్రణాళిక పట్ల బిజెపి సానుకూలంగా ఉందని టిడిపి, జనసేన నాయకులు చెప్పారు తప్ప బిజెపి నాయకులు ఎటువంటి ప్రకటనా చేయలేదని పేర్కొన్నారు. ఇది అనేక ప్రశ్నలు లేవనెత్తుతోందని, టిడిపి, వైసిపి పార్టీలు మ్యానిఫెస్టోలు ఆంధ్రప్రదేశ్ ప్రజలను దగా చేశాయని వివరించారు. రెండు పార్టీలు పోటీపడి సంక్షేమ పథకాలు ప్రకటించి ప్రజలను భ్రమల్లో పెట్టాలని చూస్తున్నాయని వివరించారు. చదువుకున్న యువతకు ఉపాధి కల్పించే భరోసా ఇవ్వలేదని తెలిపారు. విద్యుత్ ఛార్జీలు నియంత్రిస్తామని ప్రకటించారేగానీ పన్నుల భారం వేయబోమని, పన్నులు పెంచబోమని చెప్పలేదని తెలిపారు. విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామనీ ప్రకటించలేదని విమర్శించారు. రాజ్యాంగాన్ని మారుస్తాం, రిజర్వేషన్లు సమీక్షిస్తాం, ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని బిజెపి చేస్తున్న ప్రకటనలపై టిడిపి, జనసేన పార్టీలు తమ వైఖరి ప్రకటించాలని కోరారు.

మెగా క్వారీ వద్ద ధర్నా చేస్తున్న గ్రామస్తులు

మెగా క్వారీ వద్ద లారీల్లో తరలిస్తున్న గ్రానైట్

భూగర్భ వనరులను కొల్లగొడుతూ

ప్రకృతికి 'మెగా' పాతర

- సొంత క్రషర్లతో కాలుష్యం
- బ్లాస్టింగ్‌లతో ఇళ్లకు బీటలు
- ప్రాణాలుపోతున్నా పట్టని వైనం
- బాధిత గ్రామాల ఆందోళన

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి/తొట్టంబేడు

జాతీయ రహదారి పనుల విస్తరణ పేరిట ప్రముఖ మెగా సంస్థ ప్రకృతిపై పగబట్టింది. భూగర్భ వనరులను కొల్లగొడుతోంది. ఆ సంస్థ స్వార్థానికి చెరువులు, భూములు, రహదారులు ఛిద్రమవుతున్నా, అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నా మొండిగా ముందుకే వెళ్తుంది. నాయుడుపేట-తిరుపతి మార్గంలో జాతీయ రహదారిని పూర్తి చేస్తే ఈ ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలను నివారించొచ్చన్న మానవతా దృక్పథంతో ప్రజలు తమ భూముల్లో, చెరువుల్లో మట్టిని, గ్రానైట్‌ను తవ్వుకునేందుకు అవకాశమిచ్చినందుకు వారి ప్రాణాలకే ఎసరు పెట్టింది. పరిమితికి మించి తవ్వకాలు, బ్లాస్టింగుల వల్ల పర్యావరణానికి పెనుముప్పు కలిగిస్తోంది. ప్రశ్నించే వారిపై అధికార బలంతో ఉక్కుపాదం మోపుతోంది. మెగా సంస్థ అక్రమాలకు హద్దూ అదుపూ లేకుండా పోతోంది. మెగా యాజమాన్యానికి స్థానిక అధికార పార్టీ నేతల అండ, పోలీసుల, ప్రభుత్వ యంత్రాంగం ఆశీస్సులు మెండుగా ఉన్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

సొంత క్రషర్లు, క్వారీలు, తారు ప్లాంట్లతో కాలుష్యం

నాయుడుపేట- మదనపల్లి జాతీయ రహదారిని 170 కిలోమీటర్ల మేర విస్తరించే సమయంలో మెగా సంస్థకు రాయి, మట్టి, కంకర, గ్రానైట్, తారు తదితరాల అవసరం ఉంది. రహదారి అంచనా వ్యయం సుమారు రూ.5 వేల కోట్లులోనే వీటన్నింటినీ నమకూర్చు కోవాలి. మెగా సంస్థ రైతుల వద్ద బలవంతంగా భూములు లాక్కుని తానే స్వయంగా తారు, క్రషర్, క్వారీలను జాతీయ రహదారికి సమీపంలోని గ్రామాల వద్ద ఏర్పాటు చేసుకుంది.

దీంతో, సమీప ప్రజలకు, పర్యావరణానికి ముప్పు ఏర్పడుతోంది. తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలం లింగమనాయుడుపల్లి వద్ద ఆ గ్రామానికి అనుకునే సొంత తారు, క్వారీ, క్రషర్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకుంది. నిత్యం తవ్వకాలు, బ్లాస్టింగులులతో లింగమనాయుడుపల్లితోపాటు సమీప గ్రామాల ప్రజలు కాలుష్యం బారినపడుతున్నారు. బ్లాస్టింగ్ల కోసం కంప్రెషర్లతో కాకుండా పవర్ బోర్లతో రంధ్రాలు వేస్తుండడంతో ఇళ్లల్లో వైబ్రేషన్లు వస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. లింగమనాయుడుపల్లి, కురవకనేరి, గుమ్మడిగుంట, క్రైస్తవమిట్ట, దొమ్మరపాళెం, తాటిపర్తి, మల్లిగుంట, రౌతు సూరమాల గ్రామాల్లోని పలు దాబా ఇళ్లు బ్లాస్టింగుల వల్ల బీటలు వారాయి. గాలి, నీటి కాలుష్యం కావడంతో దీర్ఘకాలిక శ్వాసకోశ సమస్యలతో ఆయా గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. లింగమనాయుడు పల్లిలో కలుషిత నీటి వల్ల పలువురు కిడ్నీ రోగాల బారినపడ్డారు. గడిచిన ఆర్నెల్లలో లింగమనాయుడుపల్లిలో రత్నయ్య, సురేంద్ర, వెంటకసుబ్బయ్య, లోకనాథంనాయుడు కిడ్నీ ఫెయిల్యూర్‌తో మృతి చెందారు. ముకుంద అనే బాలుడు ప్రాణాలు నిలుపుకునేందుకు ఆస్పత్రిలో పోరాడుతున్నాడు.

బాధితుల నిరసన

వెంటనే పనులు ఆపాలని, ప్రజల ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేస్తూ లింగమనాయుడుపల్లి, కురవకనేరి గ్రామస్తులు మంగళవారం మెగా ప్లాంట్ల వద్ద నిరసనకు దిగారు. కాలుష్యం వల్ల 30 ఏళ్లకే కిడ్నీలు, ఊపిరితిత్తులు పాడువుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పవర్ బోర్లతో డ్రిల్లింగ్, బాంబ్ బ్లాస్టింగుల వల్ల భూకంపం వచ్చినట్లు భయంతో గడుపుతున్నామని వాపోయారు. బ్లాస్టింగ్ కారణంగా ఇళ్లన్నీ బీటలు వారాయనీ, రేపో మాపో కూలిపోయేలా ఉన్నాయనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మెగా యాజమాన్యం నుంచి ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని గ్రామస్తులను అడ్డుకున్నారు. నిరసన విరమించకుంటే కేసులు పెడతామని బెదిరించి వారితో బలవంతంగా ఆందోళన విరమింపజేశారు.

ప్రజాస్వామ్య పరిరక్షణే ఏకైక లక్ష్యం

- రాష్ట్ర ప్రత్యేక పోలీసు అబ్జర్వర్ దీపక్ మిశ్రా

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

ప్రజాస్వామ్య పరిరక్షణ మన ముందు ఉన్న ఏకైక లక్ష్యమని, ఎన్నికల నేపథ్యంలో విధి నిర్వహణ ఎంతో కీలకమని రాష్ట్ర ప్రత్యేక ఎన్నికల పోలీసు అబ్జర్వర్ దీపక్ మిశ్రా పేర్కొన్నారు. రాష్ట్ర పోలీసు పరిశీలకులు దీపక్ మిశ్రా జిల్లా పర్యటన సందర్భంగా ఏలూరు కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు డిజిపి శంఖబ్రత బాగ్చి, జిల్లా ఎన్నికల పోలీసు పరిశీలకులు టి.శ్రీధర్, ఏలూరు రేంజ్ ఐజి జివిజి అశోక్ కుమార్, జిల్లా ఎన్నికల అధికారి ప్రసన్న వెంకటేష్, ఎస్‌పి డి.మేరీ ప్రశాంతి, ఇతర అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దీపక్ మిశ్రా మాట్లాడుతూ విధి నిర్వహణలో పోలీసులు కులం, మతం, ప్రాంతం, తదితర బేధం లేకుండా ప్రవర్తించాల్సి ఉందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటర్లు స్వేచ్ఛగా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసు వ్యవస్థ విధులు నిర్వర్తించాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారితో సమన్వయం చేసుకోవాలని దీపక్ మిశ్రా సూచించారు. ప్రతి ఐదు సంవత్సరాలకోసారి ఓటు హక్కు ద్వారా పాలకులను ఎన్నుకోవడం జరుగుతోందని తెలిపారు. ఆ క్రమంలో పోలీసులు, భద్రతా సిబ్బంది నిర్వహించే ఉద్యోగ నిర్వహణ సామర్థ్యం కలిగి ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి సమస్యా తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ల స్లిప్పుల పంపిణీ కోసం, హోమ్ ఓటింగ్‌పై తీసుకున్న చర్యల గురించి ఆయన ప్రస్తావించారు. ఇవిఎంల తరలింపు సమయంలో సంబంధిత వాహనాలకు ముందు బ్యాక్ కెమెరాతో వీడియో చిత్రీకరణ చేయాలని, మార్గమధ్యంలో ఎక్కడా వాహనాన్ని నిలుపుదల చేయకూడదని ఆయన స్పష్టం చేశారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ, పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్ ప్రక్రియకు చెందిన సమాచారం అందజేసి, తగిన రశీదు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రసన్న వెంకటేష్ తెలిపారు. జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద వీడియో రికార్డింగ్, వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు సంబంధించి 24/7 పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామన్నారు. సోషల్ మీడియాలో వచ్చే అవాస్తవ వార్తా కథనాలను, తదితరాలను నియంత్రించేందుకు ప్రత్యేక ఫోన్ నంబరు ద్వారా ఫిర్యాదులు స్వీకరిస్తున్నామని తెలిపారు.

20 లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతాం..

- యువగళం సభలో నారా లోకేష్

మాట్లాడుతున్న లోకేష్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వచ్చాక ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా ఒంగోలులో నిర్వహించిన యువగళం సభలో ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని, పలు పరిశ్రమలను తీసుకొచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిందని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయంగా ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందిందన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం అన్ని వ్యవస్థలనూ నాశనం చేసిందని విమర్శించారు. ప్రశ్నించిన వారిపై అక్రమంగా కేసులు బనాయించిందన్నారు. అన్ని వర్గాల ప్రజలు వైసిపి ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్నారని, దీంతో కూటమివి అలవికాని హామీలంటూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విమర్శలు గుప్పిస్తున్నారని తెలిపారు. అనంతరం యువతతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. 'చిత్తూరుకు ఎలక్ట్రానిక్ మానుఫ్యాక్టరింగ్, కర్నూలుకు రెన్యూవబుల్ ఎనర్జీ పరిశ్రమలు తీసుకువచ్చాం. చంద్రబాబు బ్రాండ్ విలువ నాకు తెలుసు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకుంటాం. ప్రజల కోసం పోరాడిన నాపై 23 కేసులు పెట్టారు. అనేకసార్లు పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లారు. మానసికంగా ఇబ్బందులు పెడుతున్నారు. జిఒ నెంబర్ 1 తీసుకొచ్చి పాదయాత్రలో మైక్ పట్టుకుని మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. తప్పు చేసిన అధికారులపై న్యాయవిచారణ చేసి జైలుకు పంపిస్తాం' అని అన్నారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నేతలు పాల్గొన్నారు.

సొమ్మసిల్లిన పితాని

ప్రజాశక్తి - ఆచంట (పశ్చిమగోదావరి)

ప్రచారరథంపై ఎన్నికల ప్రచారం చేస్తున్న మాజీ మంత్రి, టిడిపి ఆచంట ఎంఎల్ఎ అభ్యర్థి పితాని సత్యనారాయణ మంగళవారం మధ్యాహ్నం ఒక్కసారిగా సొమ్మసిల్లి పడిపోయారు. మండలంలోని కొడమంచిలి పంచాయతీ పరిధి బండివారిపాలెంలో ఎన్నికల ప్రచారం చేస్తుండగా మధ్యాహ్నం సమయంలో ఆయన సొమసల్లి పడిపోయారు. దీంతో టిడిపి కార్యకర్తలు పితాని సత్యనారాయణను ప్రచారరథంపై నుంచి కిందకు దింపి ఎసి కారులో సమీపంలోని కందరవల్లి గ్రామంలో ఉన్న టిడిపి కార్యకర్త బోడపాటి దుర్గాప్రసాద్ ఇంటికి తరలించారు. స్థానికంగా ఉన్న మెడికల్ సిబ్బంది పితాని సత్యనారాయణను పరీక్షించి రెండు సెలైన్స్ ఎక్కించారు. అనంతరం పితాని సత్యనారాయణ సుమారు రెండు గంటల పాటు విశ్రాంతి తీసుకున్నారు. మళ్లీ నాలుగు గంటలకు తిరిగి ప్రచారం చేపట్టారు. ఉదయం తొమ్మిది గంటలకు సిద్ధాంతంలో ప్రారంభమైన ప్రచారం ఆచంట వచ్చేసరికి మధ్యాహ్నం ఒంటి గంట దాటింది. ఎండ ధాటికి పితాని సొమ్మసిల్లి పడిపోయారు.

ఉగ్రవాదులను వారి సొంతగడ్డపై అంతమొందించాం

ప్రధాని మోడీ

లాతూర్ : ఉగ్రవాదులను వారి సొంత గడ్డపైనే తమ ప్రభుత్వం అంతమొందించిందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. మహారాష్ట్రలోని లాతూర్‌లో జరిగిన ఎన్నికల సభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఎ ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరించిందని అన్నారు. దేశాన్ని సురక్షితంగా, భద్రంగా తమ ప్రభుత్వమే ఉంచగలదని చెప్పారు. ఉగ్రవాదుల కోసం కాంగ్రెస్‌లా తమ ప్రభుత్వ పత్రాలను పంపదని, వారి ఇళ్లలోనే హతమారుస్తుందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వారసత్వ పన్ను వేస్తుందని హెచ్చరించారు. షోలాపూర్‌కు నీటిని తెస్తానని వాగ్దానం చేసిన శరద్‌పవార్ ఏమీ తేలేదని అన్నారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా పవార్ పనిచేసినా రాష్ట్రానికేమీ చేయలేదని చెప్పారు.

శ్రీశైల క్షేత్రంలో ఎన్నికల ప్రచారం నిషేధం : ఇఒ

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు :

శ్రీశైలం పుణ్యక్షేత్రంలో దేవదాయ చట్టాలకు విరుద్ధముగా వివిధ రాజకీయ నాయకుల ఎన్నికల ప్రచారం చేయడం నిషేధించినట్లు శ్రీశైలం దేవస్థాన కార్యనిర్వాహణ అధికారి డి.పెద్దిరాజు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దేవదాయ చట్టాలకు, ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం శ్రీశైల క్షేత్ర పరిధిలో ఎవరైనా నివాసితులు, బయట వ్యక్తులు క్షేత్ర పురవీధులలో, వసతి భవనముల వద్ద, దుకాణ సముదాయముల వద్ద, ప్రైవేటు సత్రంల వద్ద రాజకీయ పార్టీల కండువాలు, టోపీలు పెట్టుకొని ఎన్నికల ప్రచారం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నంత వరకు దేవస్థానంలో పని చేస్తున్న రెగ్యులర్, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ సిబ్బంది రాజకీయ నాయకులను కలుసుకొనుటగానీ, ఫోటోలు తీసుకొనడం గానీ చేయరాదన్నారు. శ్రీశైలం పుణ్యక్షేత్రములో దీనికి భిన్నంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

BAJAJ FINSERV

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీసు: 3వ అంతస్తు, బజాజ్ ఫైన్‌సెర్వ్, పంచ్‌శీల్ టెక్ పార్క్, విమన్ నగర్, పూణె, మహారాష్ట్ర, ఇండియా-411014.
బ్రాంచి ఆఫీసు: 2వ అంతస్తు, డోర్ నం.32-9-17, మధు మహాలక్ష్మి చాంబర్స్, జమ్మిచెట్టు సెంటర్ దగ్గర, మగల్‌రాజ్‌పురం, విజయవాడ-520010.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు.

క్రింది సంతకందారు మెసర్స్ బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, ఇందుమూలంగా రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు ఎవరైతే వారి బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలంచెందారో అట్టివారికి దిగువ నోటీసులు ఇవ్వబడుచున్నది ఏమనగా, బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు వారిచేత అనగా., ఆస్తి అడ్వాన్స్ పై గృహ రుణం/రుణాలు పొంది అసలు బకాయి అదే విధంగా వడ్డీ మరియు ఇతర చార్జీలను తిరిగి చెల్లించుటలో డిఫాల్టిచెందారు మరియు రుణాలను తిరిగి చెల్లించనందున వారి రుణాలు నాన్-పెర్ఫామింగ్ అసెట్స్ (ఎన్.పి.ఎ)గా మారినవి. దాని అనుసరించి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద మరియు దాని రూల్స్ అనుసరించి వారికి వారి గతంలో తెలిపిన చిరునామాలకు నోటీసులు జారీచేయబడినవి, అయితే అవి బట్వాడా కాకుండానే వెనుదిరిగినవి, ఇట్టి పరిస్థితుల్లో రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలుకు సమయానుసారం వారిచే పొందిన రుణ సదుపాయాల క్రింద వారి బకాయి మొత్తాలను క్లియర్‌చేయవలసిందిగా కోరుతూ ఈ పత్రికా ప్రకటన ద్వారా ఇందుమూలంగా తెలియజేయబడుచున్నది/సమాచారం ఇవ్వబడుచున్నది.

రుణ ఖాతా నం./ రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ హామీదారులు పేరు & చిరునామా	సెక్యూర్డ్/తాకట్టు స్థిరాస్తి/స్వాధీనంచేసుకొన్న ఆస్తి చిరునామా	డిమాండ్ నోటీసు తేదీ& మొత్తాలు
బ్రాంచి: విజయవాడ, ఎల్ఎఎన్: పి409పిబిఎస్4601845. **1. శ్రీ సూర్య సీ ఫుడ్స్ దాని యజమాని:** నివాసం డోర్ నం.1, జమపురం బంతుమిల్లి ఆముదాలపల్లి గ్రామం, బంతుమిల్లి మండలం, కృష్ణా జిల్లా-521324. **మరియు:** నివాసం డోర్ నం.5-107, అసెస్మెంట్ నం.356, ఆర్.ఎస్.నం.64/2, మదెట్టిపల్లి గ్రామం, ఆముదాలపల్లి గ్రామ పంచాయతి, జయాపురం గ్రామం, బంతుమిల్ మండలం, కృష్ణా, ఆం.ప్ర.-521324. **2. శ్రీనుబాబు దూదల తండ్రి పెదశేషులు దూదల, మరియు:** నివాసం 13-124, గుడివాడ-521301. **3. దూదల రజని** **4. దూదల గిరీష్‌బాబు తండ్రి దూదల శ్రీనుబాబు, వరుస నం. 2,3&4ల నివాసం:** ఫ్లాట్ నం.505, అరవలి అపార్టుమెంట్, నారాయణపురం కాలనీ, పోరంకి రూరల్, కృష్ణా-521137. **వరుస నం. 2&4ల మరో చిరునామా:** నివాసం: జయపురం పోస్టు, ఆముదాలపల్లి, కృష్ణా, ఆం.ప్ర.-521324.	**ఆస్తి యొక్క షెడ్యూలు:** ఉమ్మడి ఏరియాలలో సరాసరి వాటాతోపాటు డోర్ నం.5-107- అసెస్మెంట్ నం.356, ఆముదాలపల్లి గ్రామ పంచాయతి జయాపురం గ్రామం బంతుమిల్ మండలం, ఆం.ప్ర.-521324. (విస్తీర్ణం-478.25చ.గ.లు) **సరిహద్దులు: సేల్ డీడ్ ప్రకారం: ఐటెం నం.1:** తూర్పు: ఐటెం నం.2, ఆస్తి (50'-0"), పడమర- తిరుమల శెట్టి వేంకటేశ్వర రావు ఆస్తి, (51'-0"), ఉత్తరం- మందపాటి ముసిలి ఆస్తి, (46'-6"). **ఐటెం నం.2:** తూర్పు: సిమెంట్ రోడ్ (49'-0"), పడమర: ఐటెం నం.1 యొక్క ఆస్తి (50'-0"), ఉత్తరం: మందపాటి ముసిలి ఆస్తి, (39'-6"), దక్షిణం: కోదూరు ఆనంద్ రావు ఆస్తి (39'-6"). **వాస్తవం ప్రకారం:** తూర్పు-సిమెంట్ రోడ్ (50'-0"), పడమర-ఖాళీ సైటు (50'-0"), ఉత్తరం- ఖాళీ సైటు (87'-0"), దక్షిణం: భవనము (87'-0").	**08.04.2024, &** 08.04.2024 నాటికి **రూ.27,04,381/-** (రూపాయలు ఇరువై ఏడు లక్షల నాలుగు వేల మూడు వందల ఎనభై ఒకటి మాత్రమే)

నోటీసు అందుటకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోబడుచున్నవి. పై రుణగ్రహీతలు మరియు/లేదా సహ-రుణగ్రహీతలు/ హామీదారులు, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజుల్లోగా తదుపరి వడ్డీతోపాటు బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది, విఫలం చెందిన ఏదైతే (బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్‌తో అందుబాటులోగల ఏదేని ఇతర హక్కు అంశంకు పక్షపాతంలేకుండా), ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(4) యొక్క నియమాల ప్రకారం సెక్యూర్డ్ అసెట్స్/ తాకట్టు ఆస్తిని స్వాధీనంచేసుకొనుట కొరకు తదుపరి చర్యలు తీసుకొనుట ప్రారంభించారు. పై పేర్కొన్న పార్టీలు పై పేర్కొన్న ఆస్తుల్లో ఏదేని థర్డ్ పార్టీ ఆసక్తికి అవకాశం ఇవ్వబడదు. బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చార్జ్‌చేయవలెను.

ప్రదేశం: బందుమిల్ మండలం, ఆం.ప్ర.
తేది: 01.05.2024

మెసర్స్ బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున
అధీకృత అధికారి.

Mahindra రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : సాధన హౌస్, 4వ అంతస్తు, మహీంద్ర టవర్స్, పి కె కుర్నేచౌక్, ఒర్లి, ముంబై, మహారాష్ట్ర-400 018.
రీజినల్ కార్యాలయం : హౌ.నం.54-1/2డి, 4వ అంతస్తు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటెరినరీ కాలనీ, గుణదల, ఎన్.హెచ్- 5వ రోడ్డు, విజయవాడ-520008.
శాఖా కార్యాలయం : డో.నం.133-171, 1వ అంతస్తు, మెడ్ ప్లస్ పైన, 3వ లైన్, సాయినాథ్ కాలనీ, ఎమ్‌జి ఇన్నర్ రింగ్ రోడ్డు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522034.

స్థిరాస్తి అమ్మకం కం వేలం కొరకు పబ్లిక్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 (ఇకపై "సర్ఫేసీ యాక్ట్" గా సూచించబడతాయి) మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (ఇకపై "రూల్స్" గా సూచించబడతాయి) యొక్క రూల్ 8 మరియు 9 యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి అందించబడిన అధికారాలను వినియోగించుకుంటూ సెక్యూర్డ్ డెబ్ట్‌ను రికవరీ చేసే ఉద్దేశ్యంతో, సురక్షిత రుణదాత మెసెర్స్. మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి (ఇకపై "ఎమ్ఆర్‌హెచ్ఎఫ్ఎల్" అని సూచిస్తారు) సురక్షిత ఆస్తిని (స్థిరాస్తి) విక్రయించాలని నిర్ణయించారు, సర్ఫేసీ యాక్ట్, సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి భౌతిక స్వాధీనం చేసుకొని, "ఎక్కడ ఉన్నదో ఆధారం", మరియు "ఏది ఆధారం అయితే" క్రింద వివరించబడింది మరియు ప్రజలు మరియు సంబంధిత రుణగ్రహీతలు/తాకట్టుదారులు, వారి ప్రతినిధులతో సహా సంబంధిత అందరూ, దీని కోసం వివరాలు ఇక్కడ అందించబడ్డాయి.

రుణగ్రహీతలు/హామీదారులు/ మరియు చిరునామా	స్థిరాస్తి వివరణ (క్ర.అంశం నం. / అంశముల సంఖ్య)	రిజర్వు ధర ఇఎమ్‌డి బిడ్ ఇంక్రీస్ మొత్తం	ఆస్తి తనిఖీ తేది మరియు సమయం	వేలం తేది మరియు సమయం మరియు ప్రదేశం
XSEMGUN00477155 / 569202 1. కాశీవిశ్వనాథ్ ఇదుపులపాటి (రుణగ్రహీత) డో.నం.315, బ్లాక్ నం.04, డో.నం.4-26, రామాలయం వద్ద, మేడికొండూరు గ్రామం మరియు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522438. ఇక్కడ కూడా : హౌ.నం.4-25, మేడికొండూరు గ్రామం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522438. 2. శివ పార్వతి ఇదుపులపాటి (సహ రుణగ్రహీత) హౌ.నం.4-25, మేడికొండూరు గ్రామం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522438. 3. కొప్పుల మాధవి (హామీదారులు) ఫ్లాట్ నం.402, ఇమరాల్డ్ హౌస్, జీడిమెట్ల, కుతుబుల్లాపూర్, సికింద్రాబాద్, న్యూ లిటిల్ ఫ్లై హై స్కూల్ వద్ద, తెలంగాణ-500056.	1. కాస్టులు 2(3 6) మరియు 1(6 6) 2. ఎల్ షేపు సోఫాలు 1 3. దివాన్ కాట్ 1 4. మిట్ సుబిషి హెవి ఇండక్షన్ (పని చేయనివి) 2 5. ఫాన్లు (పని చేయనివి) 4 6. సిసి కెమేరాలు (పని చేయనివి) 5 7. డైనింగ్ టేబుళ్లు 1+4 కుర్చీలు 8. వాటర్ ప్యూరిఫయర్స్ (పని చేయనివి) 1 9. గ్యాస్ స్టవులు 1 10. మిక్సర్ (పని చేయనివి) 1 11. వాషింగ్ మిషన్లు (పని చేయనివి) 1 12. షీల్ లాడర్స్ 6 13. మాట్రసెస్ 2 14. ఎసి (పని చేయనివి) 1 15. ఐరన్ బాక్సులు (పని చేయనివి) 1 16. ఐరన్ షెల్ఫులు 1 17. బజాజ్ వాటర్ గీసర్ (పని చేయనివి) 1 (4 లిట్స్) 18. వెట్ గ్రౌండర్ (పని చేయనివి) 1 19. లైట్లు (పని చేయనివి) 9 20. గోడ గడియారం 1 21. షాండిలర్ 1 22. కుట్టు మిషన్ 1 23. హాంగింగ్ కుర్చీలు 1 24. సిసి కెమెరా మోనిటర్ (పని చేయనివి) 1	Rs.38,500/- Rs.3,850/- Rs. 5,000/-	02-05-2024 నుండి 13-05-2024 మ.1 గం. నుండి 2 గం.	15-05-2024, ఉ.12.30 గం. నుండి మ.2.00 గం. మెసెర్స్ మహీంద్ర రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్,డో.నం.133-171, 1వ అంతస్తు, మెడ్ ప్లస్ పైన, 3వ లైన్, సాయినాథ్ కాలనీ, ఎమ్‌జి ఇన్నర్ రింగ్ రోడ్డు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522034.

షరతులు మరియు నిబంధనలు :
1. ఉద్దేశించిన బిడ్డర్‌దారులు 14.05.2024, మ.2.30 గం. వరకు గుంటూరు "మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్"కు అనుకూలంగా చెల్లించాల్సిన డ్రా అయిన "డిమాండ్ డ్రాఫ్ట్" ద్వారా, బయానా (ఇఎమ్‌డి)గా ఆస్తి రిజర్వ్ ధరలో పది శాతాన్ని (10%) చెల్లించాలి.
2. ఉద్దేశించిన బిడ్డరుదారులు ఆస్తి/ఆస్తుల గురించి తమను తాము తనిఖీ చేసి సంతృప్తి చెందవచ్చు మరియు వేలం తేదీకి ముందు ఉ. 10.00 గం. మరియు 4.00 గం. మధ్య ఆస్తికి సంబంధించిన పత్రాలు/ ఆస్తి తనిఖీ చేయడానికి (ఎం.నాగ రాజు-టెరిటరీ మేనేజర్, సెల్ నెం: 9505253199, సదా రమణ-అధీకృత అధికారి కమ్ టెరిటరీ మేనేజర్ సెల్ నెం: 9642221444, ఎస్. చైతన్య- శాఖ మేనేజర్, సెల్ నెం:9700108195-18 వై. భాను ప్రకాష్-శాఖ మేనేజర్-6281621113 ను సంప్రదించవచ్చు.
3. విజయవంతమైన బిడ్డర్ బిడ్ మొత్తంలో ఇరవై ఐదు శాతం (25%) (తక్కువ ఇఎమ్‌డి) వెంటనే అదే రోజున లేదా తదుపరి పనిదినం తర్వాత కాకుండా, తప్పకుండా జమ చేయాలి మరియు అమ్మకం అతనికి అనుకూలంగా పడగొట్టబడిన వెంటనే వేలం మొత్తంలో (25%) శాతం ఇఎమ్‌డి ఇరవై ఐదుకి సర్దుబాటు చేయబడుతుంది. పైన ప్రారంభించిన బిడ్ మొత్తంలో ఇరవై ఐదు శాతం (25%) డిపాజిట్ చేయడంలో డిఫాల్ట్ అయినట్లయితే, ఇఎమ్‌డి జప్తు చేయబడుతుంది మరియు ఆస్తి వెంటనే మళ్లీ విక్రయించబడుతుంది.
4. విజయవంతమైన బిడ్డర్ తన అభీష్టానుసారం అధీకృత కార్యాలయం/సెక్యూర్డ్ క్రెడిటర్ వ్రాతపూర్వకంగా అంగీకరించిన విధంగా విక్రయించిన 15 రోజులలోపు లేదా పొడిగించిన వ్యవధిలో బిడ్ మొత్తంలో డెబ్బై ఐదు శాతం (75%) డిపాజిట్ చేయాలి. నిర్ణీత వ్యవధిలోపు మొత్తాన్ని డిపాజిట్ చేయడంలో ఏదైనా డిఫాల్ట్ అయితే, డిఫాల్ట్ అయిన కొనుగోలుదారు తన వడ్డీకి సంబంధించిన అన్ని క్లెయిమ్‌లను లేదా ఆ తర్వాత విక్రయించే మొత్తంలో ఏదైనా భాగానికి జప్తు చేసే సబ్ సెక్షన్ (5) ప్రకారం డిపాజిట్ జప్తు చేయబడుతుంది.
5. సర్ఫేసీ చట్టం ప్రకారం బిడ్‌లో పాల్గొనడం కోసం డిపాజిట్ చేసిన మొత్తానికి వడ్డీ చెల్లించబడదు.
6. అధీకృత అధికారి యొక్క ఉత్తమ జ్ఞానం మరియు సమాచారం మేరకు, ఆస్తులు ఎటువంటి భారాలు లేవు. ఆస్తి/తాత్కాలిక హక్కు/ బ్యాంకుకు తెలియని అన్ని ప్రస్తుత మరియు భవిష్యత్తు భారంతో విక్రయించబడుతోంది. ఉద్దేశించిన బిడ్డరుదారులు తమ బిడ్‌ను సమర్పించే ముందు ఆస్తిపై భారం/క్లెయిమ్‌లు/హక్కు/బకాయిలు/ప్రభావానికి సంబంధించి వారి స్వంత స్వతంత్ర విచారణలు చేసుకోవాలని కూడా సూచించారు.
7. అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటర్ విక్రయం కింద ఉన్న ఆస్తులకు సంబంధించి ప్రభుత్వానికి లేదా ఎవరికైనా ఎలాంటి ఛార్జీలు, తాత్కాలిక బాధ్యతలు, ఆస్తి పన్ను లేదా ఏదైనా ఇతర బకాయిలకు బాధ్యత వహించరు.
8. విజయవంతమైన బిడ్డరుదారులు చట్ట ప్రకారం వర్తించే విధంగా రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంప్ డ్యూటీ మొదలైన రవాణా కోసం చెల్లించాల్సిన ఛార్జీలు/ఫీజులను భరించాలి.
9. అధీకృత అధికారికి ఎలాంటి కారణం చెప్పకుండానే అమ్మకాన్ని అంగీకరించడానికి/తిరస్కరించడానికి/వాయిదా చేయడానికి లేదా రద్దు చేయడానికి సంపూర్ణ హక్కు ఉంటుంది. విక్రయానికి ఎటువంటి కారణం చెప్పకుండానే దాని నిబంధనలు మరియు షరతులను మార్చగలరు.
11. ఆస్తి/ఆస్తులు "ఎక్కడ ఉన్నాయో అలాగే ఏవి ఆధారం మరియు ఏ షరతు ఉందో" వేలం వేయబడతాయి.
12. అధీకృత అధికారి పైన వివరించిన స్థిరాస్తి/ఆస్తిలను భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు, దానిని వేలం కొనుగోలుదారుకు మాత్రమే బదిలీ చేయవచ్చు.
13. ఉద్దేశించిన బిడ్డరుదారు గుర్తింపు రుజువులో ఏదైనా ఒక దానిని తీసుకురావాలి, అనగా. బిడ్‌లో పాల్గొనే సమయంలో ఆధార్ కార్డ్, పాస్ పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, రేషన్ కార్డ్, ఓటర్ ఐడి, పాన్ కార్డ్ మొదలైనవి.
14. చెల్లింపు నిబంధనలకు కట్టుబడి ఉంటే మరియు మరే ఇతర పేరుతో జారీ చేయబడకపోతే, విక్రయ ధృవీకరణ పత్రం కొనుగోలుదారు/ విజయవంతమైన బిడ్డర్ పేరుతో జారీ చేయబడుతుంది. కొనుగోలుదారు స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు మరియు సేల్ సర్టిఫికేట్ అమలుకు సంబంధించి అన్ని ఇతర కనెక్ట్ చేయబడిన ఫీజులు, డ్యూటీస్టాక్స్ మొదలైనవాటిని భరించాలి.
15. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 క్రింద నిర్దేశించబడిన నియమాలు/షరతులకు లోబడి ఉండాలి. అమ్మకం నోటీసు మరియు దాని నిబంధనలు మరియు షరతులను సరిగ్గా చదవాలని ఉద్దేశించిన బిడ్డర్‌లకు సూచించడమైనది.
16. విజయవంతమైన బిడ్డర్/కొనుగోలుదారు ఆదాయపు పన్ను, 1961 సెక్షన్19(1-ఎ) ప్రకారం అమ్మకానికి వచ్చిన ఆదాయంపై టిడిఎస్ 1% తీసివేస్తారు మరియు ఫారమ్ 26 క్యూబిలో చలాన్‌ను అందించడం ద్వారా దానిని డిపాజిట్ చేస్తారు మరియు ఎమ్ఆర్‌హెచ్ఎఫ్ఎల్‌కు టిడిఎస్ సర్టిఫికేట్ యొక్క అసలు రశీదును సమర్పించారు.
17. సురక్షితమైన ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలపై రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించారు.
18. విక్రయ ప్రకటన వెబ్‌సైట్ (**www.mahindrahomefinance.com**)లో కూడా అప్‌లోడ్ చేయబడింది/ప్రచురించబడింది. మరిన్ని వివరాల కోసం, పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో టెరిటరీ మేనేజర్ మరియు శాఖ మేనేజర్‌ని సంప్రదించగలరు.

ప్రదేశం : విజయవాడ
తేది : 30.04.2024

సం/- అధీకృత అధికారి
మహీంద్ర రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా

Celebrating 100 Years of Trust 1924-2024

అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచి, 1వ ఫ్లోర్, ప్లాట్ నెం.50, శ్రీనగర్ కాలనీ, రోడ్డు నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్-500073.

ఫోన్ : 040-23755686/23745686
ఇ-మెయిల్ : hyd.arm@ktkbank.com
వెబ్‌సైట్ : www.karnatakabank.com
CIN : L85110KA1924PLC001128

స్థిరాస్తుల యొక్క అమ్మకపు ప్రకటన

స్థిరాస్తులు అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు లోని నిబంధన 8(6) అంశాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన, రుణదాతకు మార్టిగేజి చేసిన / చార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్** అధీకృత అధికారిచే **నిర్మాణాత్మక స్వాధీనం** చేసుకోబడిందని, సదరు ఆస్తులను రుణదాతచే "ఎక్కడ ఉన్నది అక్కడే" "ఉన్నది ఉన్నట్లే" మరియు "యదాతథం" ప్రాతిపదికపై **29.05.2024 తేదీన** విక్రయించబడునని దిగువ పేర్కొనబడిన **ఋణగ్రహీతలు / హామీదారులు / సహపూచీదారుల నుండి** బకాయిపడిన మొత్తాన్ని వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించబడుచున్నవనీ సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రస్తుడు(లు) మరియు గ్యారంటీదారుడు(లు)లకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్, తెనాలి బ్రాంచి
ఫోన్స్: 08644-225396, 225386 (G), 7207924434 (BM), 7207924435 (ABM)

వ.నెం.1: ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారుల యొక్క పేర్లు & చిరునామా, సింబాలిక్ స్వాధీనత యొక్క తేదీ మరియు సెక్యూర్డ్ ఆస్తుల యొక్క వివరములు: ఋణగ్రహీతలు/హామీదారులు/సహపూచీదారులు: 1) శ్రీమతి దేవిశెట్టి సౌజన్య మరియు 2) శ్రీ దేవిశెట్టి బసవపున్నయ్య, ఇరువురు వ.నెం.(1) మరియు (2) చిరునామా: మోదుగుల కోటయ్య ఇల్లు, యాదవుల బజారు, మెయిన్‌రోడ్డు, సంగంజాగర్లమూడి గ్రామము, తెనాలి మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522213. **నిర్మాణాత్మక స్వాధీనత తేది:** 11.10.2023. **బకాయి మొత్తం: TERM LOAN A/c No. 7847001600006501** క్రింద **రూ.22,87,251.22/- (అక్షరాల ఇరవై రెండు లక్షల ఎనభై ఏడు వేల రెండు వందల యాభై ఒకటి రూపాయలు మరియు ఇరవై రెండు మాత్రమే) + 05.04.2024 నుండి వడ్డీ** మరియు ఖర్చులు మొ॥ వాటితో సహా.

ఆస్తి యొక్క వివరము: ఆంధ్రప్రదేశ్-522213, గుంటూరు జిల్లా, తెనాలి మండలం, సంగంజాగర్లమూడి గ్రామము మరియు పంచాయతీ, తెనాలి నుండి గుంటూరు పోవు రోడ్డు దగ్గర, గుంటూరు బస్టాప్ దగ్గర, వార్డు నెం.7, డి.నెంబర్లు.115/2 & 115/3 నందు **శ్రీమతి దేవిశెట్టి సౌజన్య పేరునగల** 387.20 చ॥గ॥ విస్తీర్ణముగల రెసిడెన్షియల్ ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ఉమ్మడి మార్గము; **దక్షిణం:** ఎ.వెంకటరావు యొక్క ఆస్తి; **పడమర:** పాలడుగు వెంకటేశ్వర్లు & ఇతరుల యొక్క స్థలము; **ఉత్తరం:** ఉల్లి పద్మ, భర్త: ముక్కంటి యొక్క ఆస్తి. **అక్షాంశము: 16.24164775 N రేఖాంశము: 80.58164338 E.**

రిజర్వుధర: రూ.23,00,000/- (అక్షరాల ఇరవై మూడు లక్షల రూపాయలు)
చెల్లించవలసిన బయానా: రూ.2,30,000/- (అక్షరాల రెండు లక్షల ముప్పై వేల రూపాయలు)

(సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) చట్టం ప్రకారము ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు / సహపూచీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాల వ్యవధిని వినియోగించు కోగలరు.) (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ (8) సబ్ రూల్ (6) క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించబడుతుంది) అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు **కర్ణాటక బ్యాంక్** యొక్క వెబ్‌సైట్ అనగా **www.karnatakabank.com** లో **"mortgaged assets for sale"** హెడ్ క్రింద సందర్శించండి.

ఇ-వేలము 29.05.2024 తేదీన ఉ॥ 11.00 గం॥ నుండి ఉ॥ గం॥ 11.20 ని॥ల వరకు www.auctionbazaar.com పోర్టల్ ద్వారా 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో నిర్వహించబడును. ఉద్దేశించిన బిడ్డర్ తమ పేరును **M/s.ARCA Emart Pvt. Ltd.** యొక్క వెబ్‌సైట్ **www.auctionbazaar.com** నందు నమోదు చేసుకొని, యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందండి మరియు ఇ-వేలంపై శిక్షణను **(తాత్కాలికంగా 28.05.2024 న)** ఆన్‌లైన్ ద్వారా **M/s.ARCA Emart Pvt. Ltd.**, 7-1-28/1/A/1, పార్క్ ఎవెన్యూ 1, అమీర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-500016, సంప్రదించవలసిన నెం: **9603716999 (శ్రావణ్ జి), 9581498999 (హర్షిణి.ఎ), 8370969696 (బి.శివరామకృష్ణ), Email-ID:- contact@auctionbazaar.com, support@auctionbazaar.com** నుండి పొందవచ్చును.

తేది: 29.04.2024, ప్రదేశం: హైదరాబాద్
సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ICICI Bank
బ్రాంచ్ ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హొసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ఏదైతే,
క్రింది సంతకందారులు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీత బకాయి మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందినకారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువగల సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని దిగువ పేర్కొన్న తేదీలలో లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకులోబడి ఉంటుందని తెలియజేయనైనది.

క్ర. సం.	రుణగ్రహీత పేరు / రుణ ఖాతా నెంబర్	ఆస్తి వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	యస్ సూపర్ స్టోర్స్, రాఘవేంద్ర సంగెపు, షారన్ కె & సంగెపు రాఘవేంద్ర/ ఫ్లాట్ నెం.204, సుబేదార్ ప్లాజా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ఎదురుగా, పెనమలూరు సెంటర్, విజయవాడ- 521137/ 236805001556.	ఆర్.ఎస్.నెం.467/6, (పన్ను రసీదు డోర్ నెం.12-39, అసెస్మెంట్ నెం.5883 ప్రకారం) పోరంకి గ్రామపంచాయత్, పెనమలూరు మండలం, కృష్ణా జిల్లా, కంకిపాడు సబ్-రిజిస్ట్రార్ అధికార పరిధి, ఆం.ప్ర రాష్ట్రంలోని డోర్ నెం.12-39, అసెస్మెంట్ నెం.5883 కలిగిన "సుబేదార్ ప్లాజా"గా తెలిసిన కాంప్లెక్స్‌లోని 872.5చ.గ.లు లేదా 729.52చ.మీ.ల విస్తీర్ణంనకుగాను 48చ.గ.లు లేదా 40.13చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగంతోపాటుగా 50.0చ.అ.ల ఉమ్మడి ఏరియాతో 1578.65చ.అ.ల ప్లింత్‌ఏరియా కలిగియున్న మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.204 మొత్తం, ప్రస్తుతం సంగెపు రాఘవేంద్ర తండ్రి ఏడుకొండలు ఆధీనంఠ ఉంది, డాక్యుమెంట్ నెం.5480/2021 క్రింద కవరుచేసిన సరిహద్దులు: తూర్పు: పెనమలూరు-చోడవరం జిల్లా పరిషత్ రోడ్, దక్షిణం: పంచాయితీ రోడ్డు, పడమర: కిలారు మల్లికార్జునరావు ఆస్తి, ఉత్తరం: సాబీరున్నీసా ఆస్తి. ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: ఓపెన్ టుస్కై, దక్షిణం: ఓపెన్‌టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: కారిడార్. లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 25 ఏప్రిల్, 2024	'20-12-2023 Rs. 61,66,054/-	క్రిష్ణ
2.	నివేద్ కార్స్, హరికృష్ణ అరకాల, బేబీ లక్ష్మి అరకల &హైమావతి అరకాల/ డోర్ నెం.6-777/2బి, డాంగే నగర్, జగ్గయ్యపేట, కృష్ణా, విజయవాడ-521175/ 179705005035.	డోర్ నెం.170, (పన్ను డిమాండ్ నోటీసు ప్రకారం డోర్ నెం.6-777/2బి, బ్లాక్‌నెం.06, రెవెన్యూ వార్డ్ నెం.06, అసెస్మెంట్ నెం.1069006360, దుర్గా నగర్ పాత అసెస్మెంట్ నెం.6423) జగ్గయ్యపేట మున్సిపాలిటీ, మరియు మండలం, కృష్ణా జిల్లా. ఆం.ప్ర, జగయ్యపేట సబ్ రిజిస్ట్రీ, కృష్ణా జిల్లాల్న లోని ఎక 0.05 సెంట్ల విస్తీర్ణం కవరుచేస్తున్న రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివవరించినట్లుగా మరియు ప్రస్తుతం అరకాల హైమవతి భర్త రాజేశ్వరరావు ఆధీనంలో ఉన్నది. పత్రం నెం.1231/2013లో సరిహద్దులు: (ఎక0.05 సెంట్ల విస్తీర్ణం ఏరియా సరిహద్దులు: ఉత్తరంవైపు: 90 అ.ల రోడ్డు, దక్షిణం వైపు: 90 అడుగుల ఆరెపల్లి వీర రాఘవులు, తూర్పు: 50అ.ల వీర్ల బాలారాజు, పడమర వైపు: 55 1/2 అడుగుల రోడ్డు. లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 26 ఏప్రిల్, 2024	11-09-2023 Rs. 18,40,756/-	క్రిష్ణ

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడుతుంది, లేనిచో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తరువాత సదరు తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది: 01 మే, 024
ప్రదేశం: విజయవాడ

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

రెండు దశల ఓటింగ్ సరళితో బిజెపిలో భయం భయం

- తగ్గిన పోలింగ్ శాతం
- పదేళ్ల కేంద్ర ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత
- ధరలు, నిరుద్యోగం, కార్పొరేట్ల దోపిడీ ముందు తేలిపోయిన భావోద్వేగ ఫార్ములా
- ప్రతిపక్షాల మధ్య ఐక్యత
- గత సీట్లు నిలబెట్టుకోవడం కష్టమే

సార్వత్రిక ఎన్నికల్లో తొలి దశ తేడా కొట్టడంతో మతపరమైన అంశాలను తెర మీదకు తెచ్చిన బిజెపికి రెండో దశలోనూ పెద్దగా వర్కవుట్ కాలేదని తెలుస్తోంది. ఆ పార్టీకి గతంలో వచ్చిన సీట్లలో కోతపడే అవకాశాలు ఉన్నాయి. మొత్తానికే పోలింగ్ శాతం తగ్గడం, ప్రత్యేకించి బిజెపికి పట్టున్న రాష్ట్రాల్లో మరింత తగ్గడం కమలనాథులను కలవరపాటుకు గురి చేస్తోంది. 400 సీట్ల సంగతేమో, 2019లో గెలిచిన సీట్లను సైతం నిలబెట్టుకోవడం ఆ పార్టీకి కష్టమేనని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. రెండో దశలో 13 రాష్ట్రాల్లోని 88 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరిగింది. గతంలో 63 చోట్ల ఎన్‌డిఎ గెలిచింది. ఓటింగ్ సరళిని బట్టి చూస్తే ఈసారి బిజెపికి ఈ స్థానాల్లో భారీగా కోత పడే అవకాశం ఉంది. 370 సీట్లు సొంతంగా సాధిస్తామని చెప్తున్న పార్టీకి మొదటి, రెండో దశలు మింగుడు పడలేదని సమాచారం.

జె.జగదీష్

దేశంలో మోడీ చరిష్మా ఉన్నట్టు బిజెపి కొంతకాలంగా కలరింగ్ ఇస్తోంది. కాగా వేవ్ ఉంటే పోలింగ్ పెరుగుతుందన్నది విశ్లేషకుల వాదన. అయితే, 2014, 2019 ఎన్నికల కంటే ఈమారు ఓటింగ్ శాతం తగ్గింది. 2019లో ఈ 88 సీట్లలోని 85 సీట్లలో 69.64 శాతం పోలింగ్ కాగా, ఈసారి 63.5 శాతం మాత్రమే నమోదైంది. ఓటింగ్ శాతం తగ్గడం ఒక అంశమైతే.. బిజెపికి పట్టున్న ఉత్తరప్రదేశ్, బీహార్ లాంటి రాష్ట్రాల్లో మరింత తగ్గడం బిజెపిని ఆందోళనకు గురి చేసే అంశం. రెండో విడతలో యుపిలోని 8 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో కేవలం 54.85 శాతం మాత్రమే ఓటింగ్ నమోదైంది. ఇవే స్థానాలకు 2019లో 62 శాతం ఓటింగ్ జరిగింది. బిజెపి కచ్చితంగా గెలుస్తుందని ఆ పార్టీ నేతలు చెప్తున్న మథురలో గత ఎన్నికలకు ఇప్పటికి ఓటింగ్ 12 శాతం తగ్గింది. ఘజియాబాద్‌లో 6 శాతం తగ్గింది. గత ఎన్నికల్లో ఎన్‌డిఎ దాదాపు క్లీన్‌స్వీప్ చేసిన మహారాష్ట్రలో 59.6 (2019లో 63 శాతం), బీహార్‌లో 57 శాతం (2019లో 63 శాతం), రాజస్థాన్‌లో 64.07 శాతం(2019లో 68 శాతం) నమోదైంది.

సిఎఎ పని చేయలేదు

ఉత్తర బెంగాల్‌లోని కూచ్‌బెహార్, అలీపుర్దార్, జల్పాయిగుడి, డార్జిలింగ్, బలూర్‌ఘాట్, రాయ్‌గంజ్ ఆరు నియోజకవర్గాల్లో ఓటింగ్ పూర్తయింది. ఓటింగ్ సరళిని బట్టి బెంగాల్‌లో 2019లో లభించిన ఊహించని విజయాన్ని ఈ తడవ నిలబెట్టుకోవడం కష్టమన్న విశ్లేషణలు బిజెపిని మరింత బెంబేలెత్తిస్తున్నాయి. ఇప్పటికి పోలింగ్ జరిగిన ఆరు నియోజకవర్గాల్లో గత ఎన్నికల కంటే పోలింగ్ శాతం తక్కువగా నమోదైంది. బిజెపికి పట్టున్న కేంద్రాలన్నింటిలో పోలింగ్ భారీగా పడిపోయింది. టిఎంసి దౌర్జన్యాలకు పాల్పడిందని కూచ్ బెహార్‌లో గతంలో భారీ మెజారిటీతో గెలుపొందిన కేంద్ర సహాయ మంత్రి నితీష్ ప్రమాణిక్ ముందస్తు ఓటమిని ఒప్పుకున్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సుకాంత మజుందార్, బాలూర్‌ఘాట్ నుంచి పోటీ చేస్తున్నారు. డార్జిలింగ్ మినహా మిగిలిన ఐదు నియోజకవర్గాలు పెద్ద ఎత్తున వలసలు జరిగిన ప్రాంతాలే. శరణార్థుల మనోభావాలను ఉపయోగించుకోవాలన్న బిజెపి ప్రయత్నాలు ఫలించలేదని చెబుతున్నారు.

మరోవైపు బిజెపికి పట్టులేని కేరళ, ఈశాన్య రాష్ట్రాల్లో 70 శాతానికి పైగా పోలింగ్ నమోదు కావడం బిజెపి వ్యతిరేక పవనాలకు సూచిక అని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

బిజెపి సీట్ల సంఖ్యకు కోత

రెండో దశ ఎన్నికలు జరిగిన 88 స్థానాల్లో కేరళలోని 20 స్థానాల్లో ఒకటి రెండు స్థానాలు మినహా ఎక్కడా బిజెపి కనీస పోటీ ఇచ్చే స్థితిలో కూడా లేదు. ఇక, గత ఎన్నికల్లో భారీగా సీట్లు గెలిచిన ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, బీహార్, కర్ణాటక, మహారాష్ట్రలోనూ ఈసారి బిజెపికి ఎదురుగాలి వీస్తున్నది.

రైతుల్లో వ్యతిరేకత, నిరుద్యోగ సమస్య, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల వంటి అంశాలు బిజెపికి ప్రతికూలంగా మారాయని అంచనా. గత ఎన్నికల్లో ప్రతిపక్షాల విడిపోయి పోటీ చేయడం బిజెపికి కలిసిరాగా, ఈసారి ప్రతిపక్షాలు ఐక్యంగా పోరాడుతుండటం, ఎక్కడికక్కడ ప్రాంతీయ పార్టీల జోష్ కనిపిస్తుండటంతో బిజెపి అభ్యర్థులు గట్టి పోటీని ఎదుర్కొంటున్నారు. ఇంతకుముందు బిజెపికి మద్దతుగా నిలిచిన రాజ్‌పుత్‌లు, జాట్లు, మరాఠాలు ఈసారి దూరమయ్యారనే అంచనాలు ఉన్నాయి. ఈ అంశాలన్నీ బిజెపి విజయావకాశాలకు గండి కొడుతున్నాయనే అంచనాలు ఉన్నాయి. పశ్చిమ బెంగాల్‌లో రెండు దశల ఎన్నికలు ముగియడంతో బిజెపి ఆందోళన చెందుతోంది.

కాలం చెల్లిన మతతత్వ ఎజెండా

ఓటింగ్ శాతం తగ్గడంపై రాజకీయ విశ్లేషకులు పలు కారణాలు చెప్తున్నారు. ఓటర్లను పోలింగ్ కేంద్రాల ముందు బారులు తీరేలా చేసే భావోద్వేగ అంశాలేవీ ఈ ఎన్నికల్లో పని చేయడం లేదనేది వారి మాట. రామమందిర నిర్మాణం, మతపరమైన అంశాలను తెరపైకి తేవడం ద్వారా లబ్ధి పొందాలని బిజెపి చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలం అవుతున్నట్టు కనిపించడం లేదంటున్నారు. పెరిగిన ధరలు, నిరుద్యోగం, 10 ఏళ్ల ప్రభుత్వంపై వ్యతిరేకత ఓటింగ్ తగ్గడానికి కారణం కావొచ్చని అభిప్రాయపడుతున్నారు.

ఎన్‌ఆర్‌ఐ ఓటర్స్‌లో ఫస్ట్ కేరళ

రెండోస్థానంలో ఆంధ్రప్రదేశ్

న్యూఢిల్లీ : దేశంలో ఎన్ఐఆర్ (నాన్ రెసిడెంట్ ఇండియన్స్) ఓట్లు ఉన్న రాష్ట్రాల్లో కేరళ మొదటి స్థానంలో ఉందని ఎన్నికల సంఘం వెల్లడించింది. ఇసి డేటా ప్రకారం కేరళలో ఓటు వేయడానికి 74.9 శాతం మంది ఎన్ఐఆర్‌లు నమోదు చేసుకున్నారు. కేరళ తర్వాత ఎన్ఐఆర్ ఓటింగ్ కలిగిన రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ రెండోస్థానంలో నిలిచింది. ఇక్కడ 6.4 శాతం ఎన్ఆర్ఐ ఓటర్స్ ఉన్నారు. తరువాతి స్థానాల్లో మహారాష్ట్ర 4.7 శాతం, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల్లో 2.9 శాతం ఎన్ఆర్ఐ ఓటర్లు ఉన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓటు హక్కు నమోదు చేసుకున్న ఎన్ఆర్ఐల సంఖ్య 1,18,000 దాటింది. 2019లో కంటే ఇప్పటికి 65 శాతం అధికం. ఇక 2014లో 12,000 మంది ఎన్ఆర్ఐలు తమ ఓటు నమోదు చేసుకున్నారు. ఎన్ఆర్ఐ ఓటింగ్ ప్రాధాన్యత వారి ఓటింగ్ నమోదు చేసుకోవడం 2010 ముందు జరగలేదు. విదేశాల్లో నివశిస్తున్న భారతీయుల భాగస్వామ్యాన్ని పెంచేందుకు వీలుగా వారి ఓటు హక్కును పొడిగించేందుకు ప్రజా ప్రాతినిధ్య చట్టాన్ని 2010లో సవరించారు. ఇది 2011లో అమల్లోకి వచ్చింది. ఈ చట్టం ప్రకారం ఎన్ఐఆర్‌లు ఓటు వేయాలి. 2024 ఎన్ఆర్ఐ ఓటర్లలో 11 శాతం మహిళలున్నారు. ఇది 2014లో కేవలం 6 శాతంగా ఉండేది. పది సంవత్సరాల్లో మహిళా ఎన్ఆర్ఐ ఓటర్ల శాతం ఐదు శాతం పెరిగింది. మొత్తంగా వీరి పోలింగ్ శాతం 2019లో 67.4 శాతంగా ఉంది. కాగా రాష్ట్రాల వారీగా వీరి ఓటింగ్‌శాతంలో తేడా ఉంది. ఉదాహరణకు కేరళలో 2019లో 29 శాతం మంది ఎన్ఆర్ఐ ఓటర్లు ఓటు వేశారు. కర్ణాటకలో 4 శాతం, రాజస్థాన్ 3, ఉత్తరప్రదేశ్, చండీగఢ్ రాష్ట్రాల్లో ఒక శాతమే ఉంది.



ఓటు వెయ్.. గిఫ్ట్ పట్టు

భోపాల్ : ఓటర్లను ఆకర్షించేందుకు భోపాల్‌లోని ఎన్నికల అధికారులు కొత్త కొత్త ప్లాన్‌లు వేస్తున్నారు. ఓటు వెయ్.. గిఫ్ట్ పట్టు అని ఓటర్లను ఆకర్షించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. మధ్యప్రదేశ్‌లో ఇప్పటికే 13 ఎంపి స్థానాలకు ఓటింగ్ జరిగింది. మిగిలిన స్థానాలకు మూడు, నాలుగు దశల్లో పోలింగ్ జరగనుంది. ఈ దశల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ఓటర్లను బహుమతులతో ఆకర్షించేందుకు గట్టిగా ప్రయత్నిస్తున్నారు. పోలింగ్ రోజున ప్రతి రెండు గంటలకు ఒకసారి లక్కీ డ్రా తీసి విజేతగా నిలిచిన ఓటర్‌కు డైమండ్ రింగ్స్, రిఫ్రిజిరేటర్‌లు, టెలివిజన్ వంటి ఆకర్షణీయమైన బహుమతులు అందించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కౌశలేంద్ర విక్రమ్‌సింగ్ తెలిపారు. 'పోలింగ్ రోజు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఉదయం 10 గంటలకు, మధ్యాహ్నం 3 గంటలకు, సాయంత్రం 6 గంటలకు లక్కీ డ్రాలో విజేతలను ప్రకటిస్తాము. ఎన్నికల పూర్తయిన ఒకటి లేదా రెండు రోజుల్లో వారికి బహుమతుల్ని అందిస్తాము.' అని ఆయన అన్నారు. ఓటర్లలో చైతన్యాన్ని తీసుకురావడమే ప్రధాన లక్ష్యంగా లక్కీ డ్రాను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ లక్కీ డ్రా కోసం పోలింగ్ రోజు ప్రతి పోలింగ్ బూత్ వద్ద ఒక వాలంటీర్ ఉంటారు. ప్రతి ఓటరు.. వారు ఓటు వేసిన తర్వాత వారి పేరు, మొబైల్ నెంబర్ ఆ వలంటీర్‌కు ఇవ్వాలి. వీటి ఆధారంగానే లక్కీ డ్రాలో విజేతల్ని ప్రకటిస్తారు. మధ్యప్రదేశ్‌లో 8.5 శాతం ఓటింగ్ తగ్గింది. గత ఎన్నికల్లో ఓటింగ్ శాతం 65.7 శాతంగా ఉంది.

ఓడిశా సిఎం నవీన్ పట్నాయక్ హింజిలిలో నామినేషన్

భువనేశ్వర్ : ఒడిశా సిఎం నవీన్ పట్నాయక్ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. గంజాం జిల్లాలోని హింజిలి అసెంబ్లీ స్థానం నుంచి ఆయన నామినేషన్ దాఖలు చేశారు. హింజిలినే కాకుండా.. కంతబంజి నియోజకవర్గం నుంచి కూడా నవీన్ ఎన్నికల బరిలో నిలిచారు. కాగా లోక్‌సభ ఎన్నికలతో పాటు మే 13 నుంచి జూన్ 1 వరకూ ఒడిశా అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

ఇండియా బ్లాక్‌దే విజయం

మోడీలో ఓటమి గుబులు

ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో దేశవ్యాప్తంగా ఇండియా బ్లాక్ కూటమికే విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆర్‌జెడి నేత, బీహార్ మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వియాదవ్ చెప్పారు. రాజకీయ పరిణామాలపై ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. వివరాలు ఆయన మాటల్లోనే....

మోడీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుచేశారా?

గత పదేళ్లలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయలేకపోయారు. బిజెపిని ఓడించాలనే లక్ష్యంతో ఏర్పడిన 'ఇండియా బ్లాక్' పదేపదే విమర్శిస్తున్నారు. ఆయనకు ఓడితాపోతామనే భయం పట్టుకుంది. అందుకే ఎన్నికల ప్రచార ప్రసంగాల్లో కూడా మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారు.

తొలి రెండు దశల పోలింగ్‌లో ఫలితాలు ఎలా ఉంటాయి?

బీహార్‌లో నితీష్‌కుమార్ పార్టీ జెడియు ప్రాబల్యం కోల్పోతే.. దేశవ్యాప్తంగా బిజెపి గుర్తింపు కోల్పోయినట్లే. మొదటి, రెండు పోలింగ్ శాతాన్ని చూసి ముందుగా బిజెపి డిప్రెషన్‌లో ఉంది. ముఖ్యంగా బీహార్‌లో జీవనోపాధి, విద్య, ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలపై మేము ప్రచారం నిర్వహిస్తున్నాం. మేము ప్రజా సమస్యలపైనే దృష్టి కేంద్రీకరించాం. మోడీ చెప్పే అబద్ధాలతో ప్రజలు విసిగిపోయారు. ప్రజలు వాళ్లకి పదేళ్లు అధికారమిచ్చారు. కానీ ఈ పదేళ్లలో వారు ప్రజలకు ఏమి చేశారు? అందుకే ఈ ఎన్నికల్లో స్థానిక సమస్యలే ఎక్కువ ప్రాధాన్యత సంతరించుకున్నాయి. బిజెపి విడుదల చేసిన మేనిఫెస్టోలో దేశాభివృద్ధి గురించి కానీ, ప్రత్యేకంగా బీహార్ అభివృద్ధి గురించి కానీ నిర్దిష్టంగా ఏమీ పొందుపర్చలేదు.

ప్రధాని వైఖరిపై మీ స్పందన ఏమిటి?

దేశ జనాభాలో మెజార్టీగా హిందువులే ఉన్నారు. నిరుద్యోగం, పేదరికం, ద్రవ్యోల్బణం వంటి సమస్యలకు హిందువులే ఎక్కువగా ప్రభావితమవుతున్నారు. మోడీ మందిర్– మసీదు నినాదాన్నే ముందుకు తెస్తారని మాకు తెలుసు. ఆయన నేను చేపలు తినడంపైనా వివాదం చేశాడు. తినే తిండిపైనా ఒక ప్రధాని దిగజారి మాట్లాడతారని ప్రజలు ఊహించరు.

పేదరికం, నిరుద్యోగంపై బిజెపి వైఖరేంటి?

దేశంలో నిరుద్యోగం అతిపెద్ద సమస్య. రెండుసార్లు మోడీ అధికారంలోకి వచ్చినా ఈ సమస్య తీరకపోవడంతో యువత ఆగ్రహంతో ఉన్నారు. బిజెపి నేతలు, ఎంపీలు రాజ్యాంగాన్నే మార్చేస్తామని పదే పదే చెబుతున్నారు. వారు రాజ్యాంగాన్నే అంతం చేయడానికి పూనుకున్నారు. వారి వ్యాఖ్యలు రాజ్యాంగాన్ని గౌరవించే చాలామందిని ప్రభావితం చేశాయి.

బిజెపి నియంతృత్వ ధోరణి ఎలా ఉంది?

దేశవ్యాప్తంగా పరిశీలిస్తే బిజెపి ఓటమి అంచన ఉన్నట్లుగా కనిపిస్తోంది. ఇద్దరు ముఖ్యమంత్రులను జైల్లో ఉంచడం నిజంగా దురదృష్టకరం. అయితే మోడీ ప్రభుత్వ చర్యల వల్ల మేము ఐక్యంగా, మరింత బలంగా పోరాడేలా ప్రేరణనిచ్చింది. ప్రజా ప్రతినిధులను, ముఖ్యమంత్రులను కటకటాల వెనక్కి నెట్టివేస్తే వారు నిరాశ, కోపంతో ఉంటారు. భారతీయ ఓటరు తెలివైనవారు. నైతికత కలిగి ఉంటారు. మోడీ ప్రభుత్వాన్ని ఓటింగ్ రూపంలో తగిన విధంగా శిక్షిస్తారు.

మీ మేనిఫెస్టో ఎలా ఉంది?

మా మేనిఫెస్టో పరివర్తన్ పాత్రకు చాలామంచి స్పందన వస్తోంది. భారత రాజకీయాల్లో కులం అనేది వాస్తవం. కానీ అది ఒక్కటే వాస్తవం కాదు. కుల సమీకరణలకు అతీతంగా పార్టీలను, నాయకులను ప్రజలు అంచనా వేస్తున్నారు. మేము మొదటగా ఉద్యోగాలు, జీవనోపాధి కల్పిస్తామని హామీలిచ్చాం. ఇది ఏ ఒక్క కులానికి మాత్రమే పరిమితం కాదు. కులాలకు అతీతంగా ఈ హామీలను అమలు చేస్తాం. ఈ విషయం ప్రజలకు కూడా తెలుసు. కుల గణన గురించి మేం సంచలనం సృష్టించాలని అనుకోలేదు. ఇది సమగ్రమైన, స్థిరమైన సామాజిక, ఆర్థిక, న్యాయ విధాన కార్యక్రమాలకు సహాయపడే దీర్ఘకాలిక విధాన చర్య.

రైల్వే, ఆర్మీ ఉద్యోగాల పరిస్థితి ఏమిటి?

రైల్వేలోనో, ఆర్మీలోనో అగ్నివీర్‌లు నాలుగేళ్ల శిక్షణకే పరిమితమవుతుతారు. ఆ తర్వాత వారు ఏం చేస్తారు? వారికి పింఛను, క్యాంటీన్ సదుపాయం లేదు. అమరవీరుల గుర్తింపు లేదు. ఈ పథకం గురించి ప్రధాన ప్రతిపక్షాలు వ్యతిరేకంగా మాట్లాడతాయని ప్రజలు ఆశిస్తున్నారు. అందుకే మేము ఈ పథకాన్ని వ్యతిరేకించాము. మేము అధికారంలోకి వస్తే ఈ పథకాన్ని రద్దు చేస్తాం.

ఇండియా బ్లాక్ ఎలా ఉంది?

ఇండియా బ్లాక్ పనితీరు బాగుంది. మా అంచనా మాకుంది. ఎన్‌డిఎను డిఫెన్స్‌లో ఉంచడానికి మేము ప్రయత్నిస్తున్నాం. ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. ఎన్డీయే వెనుకంజలో ఉంది.

రోహిణి ఎన్నికల్లో గెలుస్తారా?

నా సోదరి రోహిణి ఎన్నికల్లో ముందంజలో ఉన్నారు. పాపులారిటీ గ్రాఫ్ వేగంగా పెరుగుతోంది. ఆమెపై వచ్చిన విమర్శలను కూడా బాగా డీల్ చేసింది. వ్యక్తిగతంగానూ, రాజకీయంగానూ బలంగా ఉంది. తప్పక గెలుస్తుంది.

కలం బాణాలు

ల్యాండ్ టైటిల్ యాక్ట్‌పై మంత్రి ధర్మాన ద్వంద్వ వైఖరి

సందేహాలే పెంచిన
ప్రసాదమా ధర్మాన
భూ హక్కుల చట్టంతో
చిక్కులెన్ని వచ్చేన?

దస్తావేజులు మీకే
హస్త గతం అయ్యాక
చస్తామేమో మేమిక
కోర్టులకే తిరగలేక!

టిడిపి జనసేన ఉమ్మడి మేనిఫెస్టో విడుదల

రాష్ట్ర ప్రయోజనాలకొరకె
ఎన్డీయే కూటమి!
అధికారపు వేటతప్ప
ఏమున్నది చూపుమీ?

జట్టులోన ముగ్గురైతె
ఇద్దరిదే ప్రణాళిక
కలసిరాని బిజెపి
ఇచ్చేదేమున్నదిక?

రాజకీయ యుద్ధంలో
అయోమయం చాలక
జనసేన కు గుర్తు గోల
మరో కొత్త చారిక

రాయబరేలి, అమేథీ అభ్యర్థుల్లో వీడని ఉత్కంఠ

ఇందిరమ్మ వారసులకు
ఇంటి సీట్ల సవాలు
ఆ చోటను గెలవలేక
అరుణసీమ పోటీలు

ఒకరైనా చేసేరా
'అమ్మ' సీటులో పోటీ
కాంగ్రెస్ సత్తా మిగిలి
వుందని చెప్పగచాటి

- తె.ర

కూటమిలో కలవని మనసులు

- బిజెపితో పొత్తుపై టిడిపి-జనసేన శ్రేణుల్లో అసంతృప్తి
- హోదా, పోలవరం, విశాఖ స్టీల్‌పై వైఖరి చెప్పని కమలం
- కేంద్రం ద్రోహంపై బాబు, జగన్, పవన్ మౌనాన్ని ఎండగడుతున్న 'ఇండియా'

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఎన్నికలు దగ్గర పడుతున్న క్రమంలో జోష్‌లో ఉండాల్సిన టిడిపి-జనసేన పార్టీల శ్రేణులు.. బిజెపితో పొత్తు కారణంగా నైరాశ్యంలోకి వెళ్లిపోతున్నాయి. ఏదో ఆశించి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపితో పొత్తుపెట్టుకుంటే మేలు జరగకపోగా, పెద్దస్థాయిలో తమకు నష్టం జరుగుతోందని వారు భావిస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ముస్లిం, మైనార్టీ, ఇతర ప్రజాస్వామ్య వాదుల మద్దతును పూర్తిగా కోల్పోయినట్లు అంగీకరిస్తున్న ఆ పార్టీల నేతలు, దేశంలో ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి ఎదురుగాలి వీస్తోందని తెలిసి మరింత ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికి ఎన్నికలు జరిగిన రెండు దశల్లోనూ ఎన్‌డిఎ కూటమిపై ప్రజా వ్యతిరేకత ఉన్నట్లు ట్రెండ్స్ తేల్చి చెబుతున్నాయి. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో అధికారపక్షమైన వైసిపి పోలవరం ప్రాజెక్టు, ప్రత్యేక హోదా, విశాఖ స్టీల్ ప్లాంట్ అంశాలతో టిడిపి-జనసేన-బిజెపి కూటమిని విమర్శిస్తోంది. మరోవైపు రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపితో టిడిపి, జనసేన పొత్తు పెట్టుకోవడాన్ని ఇండియా బ్లాక్ పార్టీలైన కాంగ్రెస్, వామపక్షాలు నిలదీస్తున్నాయి. బిజెపి విషయంలో వైసిపి కూడా సైలెన్స్ పాటిస్తోందని ఎండగడుతున్నాయి. వీటన్నింటినీ పరిశీలిస్తున్న టిడిపి-జనసేన పార్టీల నాయకులు, శ్రేణులు.. బిజెపితో పొత్తుపెట్టుకుని అనవసరంగా ఇరుక్కుపోయామనే భావనలోకి వచ్చి తీవ్రంగా సతమతమైపోతున్నారు.

మద్దతు కరువు

బిజెపితో పొత్తు పెట్టుకున్నా.. రాష్ట్రంలో తమకు ఎటువంటి ప్రయోజనం కలగటం లేదని పలువురు టిడిపి-జనసేన కార్యకర్తలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా అయితే బిజెపితో పొత్తు మూలంగా తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందనే ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు. రాష్ట్ర ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం ఉందని భావిస్తూ, రాష్ట్ర సిఎస్, డిజిపిలను మార్చాలని ఇప్పటికే ఎన్నికల కమిషన్‌కు టిడిపి-జనసేనతో పాటు రాష్ట్ర బిజెపి నేతలు కూడా అనేక ఫిర్యాదులు చేశారు. కానీ ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్ అంత సీరియస్‌గా పరిగణనలోకి తీసుకున్నట్లు కనపించలేదు. అలాగే ఎన్నికల్లో జనసేన సింబల్ అయిన గాజు గ్లాసును కామన్ సింబల్‌గా పేర్కొంటూ, జనసేన పోటీలేని చోట స్వతంత్రులకు, ఇతర పార్టీ అభ్యర్థులకు గాజు గ్లాసును కేటాయించారు.

గాజు గ్లాసును పోలి ఉండే బకెట్, దగ్గర పోలిక ఉండే ఇతర సింబల్స్‌ను ఇండిపెండెంట్, రెబల్ అభ్యర్థులకు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు కేటాయించారు. దీంతో ఒక్కసారిగా టిడిపి-జనసేన శ్రేణులు కంగుతిన్నాయి. కనీసం గాజుగ్లాసు సింబల్‌ను కామన్ సింబల్‌గా కేటాయించకుండా ఆపలేకపోయామని.. ఇంకా బిజెపితో పొత్తుపెట్టుకుని ఏం ప్రయోజమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

హామీ ఇవ్వని మోడీ...

రాష్ట్రంలో ఇటీవల జరిగిన తొలి ఎన్‌డిఎ సభలో పాల్గొన్న ప్రధాని మోడీ రాష్ట్రాభివృద్ధి, సంక్షేమానికి సంబంధించి ఒక్క హామీ కూడా ఇవ్వలేదు. రాజధాని, పోలవరం, రైల్వేజోన్, ఇతర కేంద్ర ప్రాజెక్టులపై కూడా ఆయన ఏమాత్రం స్పందించలేదు. దీంతో టిడిపి-జనసేన శ్రేణులకు బిజెపి వైఖరి ఏంటో కాస్త స్పష్టమైనప్పటికీ, నిదానంగా పరిస్థితులు మారుతాయని భావించారు. ఇప్పటికీ ఎటువంటి మార్పు లేకపోవటంతో ప్రధానంగా టిడిపి శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి. ఓవైపు బలమైన ఓటు బ్యాంకు కోల్పోయి, అధికార పక్షం విమర్శలతో సతమతమై అన్ని అంశాల్లో బిజెపితో పొత్తు వల్ల రెంటికి చెడ్డ రేవడిలా తమ పరిస్థితి తయారైందని భావిస్తున్నారు.

మానిఫెస్టోలో మోడీ "మిస్సింగ్"

- 2014లో ముగ్గురి ఫోటోలు
- ఇప్పుడు చంద్రబాబు, పవన్‌లవే

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

టిడిపి-జనసేన-బిజెపి కూటమి విడుదల చేసిన మానిఫెస్టోలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ బొమ్మ కనపడకపోవడం రాజకీయాల్లో వర్గాల్లో చర్చంశనీయంగా మారింది. 2014 ఎన్నికల్లో ఈ మూడు పార్టీలే కలిసి పోటీ చేశాయి. ఆ సమయంలో విడుదల చేసిన మానిఫెస్టోలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, అప్పటి బిజెపి ప్రధానమంత్రి అభ్యర్థి నరేంద్రమోడీ, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఫోటోలను ముద్రించారు. ప్రస్తుతం విడుదల చేసిన మానిఫెస్టోలో చంద్రబాబు, పవన్ బొమ్మలు మాత్రమే ఉన్నాయి. బిజెపి జాతీయ స్థాయిలో మానిఫెస్టో విడుదల చేసిందని, కాబట్టి ఇది తమ రెండు పార్టీలదేనని చంద్రబాబు అన్నారు. తమ మానిఫెస్టోకు కేంద్రం నుంచి పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు. సోమవారం రాత్రే మానిఫెస్టోను పూర్తిచేసిన కూటమి మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో మానిఫెస్టో విడుదల చేస్తామని మీడియాకు చెప్పారు. చంద్రబాబు ఇంటికి ఉదయం 11.30 గంటలకు పవన్, బిజెపి ఎన్నికల రాష్ట్ర సహాఇన్‌చార్జి సిద్ధార్థనాథ్ సింగ్ చేరుకున్నారు. అయితే ముందుగా రూపొందించిన మానిఫెస్టోపై

ముగ్గురు నేతలు సుమారు 3 గంటలు తీవ్ర కసరత్తు చేశారు. అనంతరం విలేకరుల వద్దకు వచ్చిన ముగ్గురు నేతలు విడుదల చేశారు. అయితే సిద్ధార్థ సింగ్ మానిఫెస్టోను కనీసం పట్టుకోలేదు. మీడియా కోసం పట్టుకోవాలని చెప్పినా ఆయన తిరస్కరించారు. దీంతో చర్చల్లో ఏం జరిగిందోననే ఆసక్తి నెలకొంది.

ప్రధాని మోడీ ఫోటో లేక పోవడం వ్యూహాత్మకమా? లేదా మైనార్టీ ఓట్ల కోసమే అలా చేశారా అనే చర్చ జరుగుతోంది. లేక కేంద్రం నుంచి తమ ఫోటోలు మేనిఫెస్టోలో పెట్టవద్దని స్పష్టమైన ఆదేశాలందాయా? అనే అనుమానాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర పథకాలకు ప్రధాని మోడీ పేరు, బొమ్మలేదని కేంద్ర మంత్రులు రాష్ట్ర పర్యటనల నేపథ్యంలో పలు మార్లు ప్రశ్నించిన బిజెపి నేతలు , కీలకమైన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రధాని మోడీ ఫోటో లేకుండా విడుదల చేయడం దేనిని సూచిస్తుంది?. మోడీ ఫోటోతో మేనిఫెస్టో విడుదల చేస్తే ప్రత్యేకహోదా, రాజధానికి పూర్తి స్థాయిలో నిధులు కేటాయించడం, పోలవరం పూర్తి చేయడంతో పాటు విశాఖ ఉక్కును ప్రైవేటుకు కట్టబెట్టమని నిర్ధిష్టమైన హామీలివ్వాల్సి ఉంటుంది. అంతే కాకుండా దేశ వ్యాప్తంగా సిఎఎ (సిటిజన్ అమెండ్‌మెంట్ యాక్ట్) అమలుతో ముస్లిం మైనార్టీ వర్గాల్లో ఆందోళన నెలకొని ఉంది. అదే విధంగా రిజర్వేషన్ల అంశంపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన హామీని ఇవ్వక పోతే మైనార్టీ ఓట్లు ఎన్‌డిఎ కూటమికి బదిలీ అయ్యే అవకాశాలు సన్నగిల్లుతాయని రాజకీయ పార్టీలు అంచనా వేస్తున్నాయి. బిజెపితో పొత్తు పెట్టుకోవడంతో ఇప్పటికే మైనార్టీల్లో కొంత మేర అభద్రత ఏర్పడింది. ఈ నేపథ్యంలో మేనిఫెస్టోలో బిజెపి ఆనవాళ్లు లేకుండా టిడిపి వ్యూహాత్మకంగా వ్యవహరించిందనే వాదన కూడా వినబడుతోంది.

'విజయనగరం' ఎవరి వశం?

- లోక్‌సభకు 15 మంది అభ్యర్థులు
- వైసిపి, టిడిపి, కాంగ్రెస్ మధ్యే పోటీ
- ఆరు అసెంబ్లీల్లోనూ ఇదే పరిస్థితి
- ఎచ్చెర్లలో బిజెపికి ఎదురుగాలి

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

విజయనగరం లోక్‌సభ, దాని పరిధిలోని శాసనసభ స్థానాల్లో రాజకీయ వేడి రోజురోజుకూ వేడెక్కుతోంది. గత సార్వత్రిక ఎన్నికల్లో విజయనగరం లోక్ సభతోపాటు దాని పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాలు కూడా వైసిపి విజయకేతనం ఎగరవేసింది. ఈసారి కూడా కొంత సానుకూలంగా ఉన్నా వ్యతిరేకత కూడా వినిపిస్తోంది. ఎచ్చెర్ల మినహా మిగతా అన్నిచోట్లా గట్టిపోటీ ఉన్న విషయం తెలిసిందే. పార్లమెంట్ స్థానానికి మొత్తం 15మంది పోటీలో ఉండగా, వైసిపి తరపున సిట్టింగ్ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, టిడిపి అభ్యర్థిగా కలిశెట్టి అప్పలనాయుడు, కాంగ్రెస్ తరపున బొబ్బిలి శ్రీను ఉన్నారు. మిగిలినవారిలో ఆరుగురు స్వతంత్ర్య అభ్యర్థులు, ఇతర పార్టీలకు చెందినవారు ఉన్నారు. ప్రధానంగా వైసిపి, టిడిపి మధ్య గట్టిపోటీ నెలకొంది. ఇండియా వేదిక బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి కూడా ఈసారి బలపడే అవకాశం లేకపోలేదు. ఈ ప్రభావం వైసిపిపై ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. వీరి గెలుపోటములు వీరి వ్యక్తిగత చరిష్మాపై కాకుండా, ఆయా పార్టీలవైఖరి, మెనిఫెస్టో, ఆ పార్టీల తరపున పోటీచేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థుల బలాబలాలు, ప్రచార శైలిని బట్టి ప్రభావం చూపే అవకాశాల కనిపిస్తున్నాయి. ఆ విధంగా చూస్తే మొత్తం ఏడు అసెంబ్లీ స్థానాల్లో 87 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

ఎచ్చెర్లలో ఎన్‌డిఎ బలపర్చిన బిజెపి అభ్యర్థికి ఎదురుగాలి వీస్తోంది. మిగిలిన ఆరు నియోజకవర్గాల్లో బొబ్బిలి మినహా ఐదుచోట్లా టిడిపిలో గ్రూపులు, ముఠాలపోరు తారా స్థాయిలో వున్నప్పటికీ వారం క్రితం చంద్రబాబు మూడు రోజుల పర్యటన తరువాత విజయనగరం అసెంబ్లీలో మినహా పరిస్థితులు అదుపులోకి వచ్చాయి. అసంతృప్తులు, సీటు ఆశించి భంగపడ్డవారు కలిసి పనిచేస్తున్నారు. దీంతో, బొబ్బిలితోపాటు విజయనగరం, రాజాంలలో టిడిపి పరిస్థితి కొద్దిగా మెరుగ్గా ఉండే అవకాశం కన్పిస్తోంది. విజయనగరంలో మాజీఎమ్మెల్యే మీసాల గీత పోటీలో ఉన్నప్పటికీ ప్రధానపోటీ వైసిపి, టిడిపి మధ్యే నెలకొంది. గీత వీరి గెలుపోటములను ప్రభావితం చేసే అవకాశం లేకపోలేదు.

గజపతినగరం వైసిపిలో స్థానిక ఎమ్మెల్యేపై తీవ్ర వ్యతిరేకత ఉన్నప్పటికీ టిడిపి అభ్యర్థి అందుకనుగుణంగా మలచుకోలేక పోతున్నారనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. చీపురుపల్లిలో టిడిపి అభ్యర్థి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రి కిమిడి కళావెంకటరావు మధ్య గట్టిపోటీ ఉంది. కానీ, పోలింగ్ దశకు వచ్చేసరికి ప్రత్యర్థి ఎత్తులను బొత్స వ్యూహాత్మకంగా చిత్తుచేయగలిగే సమర్థుడనే చర్చ కూడా నడుస్తోంది.

బొబ్బిలి శ్రీను

నెల్లిమర్లలో జనసేన అభ్యర్థి లోకం మాధవికి టీడిపి నుంచి భయం పట్టుకుంది. వారంతా సహకరిస్తారా? లేదా? అనే అనుమానంలో ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సామాజిక తరగతి ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈరెండు అంశాలూ వైసిపి అభ్యర్థికి అనుకూలంగా మారే అవకాశాలు ఉండొచ్చునని కూడా విశ్లేషణలు వినిపిస్తున్నాయి. తాజాగా బిజెపి అగ్రనాయకత్వం ఉత్తరాంధ్రకు వచ్చిన సమయంలో హిందూత్వ విషయాలను ప్రస్తావించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ముస్లిములు ఎటువైపు నిలుస్తారనేది కూడా ప్రశార్థకంగా మారింది.

కె. అప్పలనాయుడు


బెల్లాన చంద్రశేఖర్

ఎన్‌డిఎలో గాజు గ్లాసు రచ్చ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎన్‌డిఎ కూటమిలో గాజు గ్లాసు గుర్తు రచ్చ చేస్తోంది. ఈ గుర్తును కామన్ సింబల్‌గా ఎన్నికల కమిషన్ పరిగణిస్తుండటంతో తమ ఓటు బ్యాంక్‌కు గండి పడుతుందనే ఆందోళన కూటమిలో స్పష్టంగా కనబడుతోంది. జనసేన పోటీలో లేని స్థానాల్లో ఇండిపెండెంట్ అభ్యర్థులకు సైతం గాజు గ్లాస్ గుర్తును ఇసి కేటాయించింది. ఎన్‌డిఎ కూటమి పొత్తులో భాగంగా జనసేన రాష్ట్ర వ్యాప్తంగా 21 అసెంబ్లీ, 2 పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేస్తోంది. దీంతో మిగిలిన స్థానాల్లో జనసేన స్థానంలో మిత్రపక్షాలైన టిడిపి, బిజెపి అభ్యర్థులు పోటీలో ఉండనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక స్థానాల్లో గాజు గ్లాస్ గుర్తును ఇతరులకు కేటాయించడంతో తమ కూటమికి ఎదురుదెబ్బ తగులుందనే భయం కూటమి నేతలను వెంటాడుతోంది. అసలే రెబల్ అభ్యర్థులను ఒక వైపు బుజ్జగిస్తూ మరొక వైపు వారిని పోటీలో లేకుండా సర్దుబాటు చేసుకునే పనిలో తలలు పట్టుకున్న ఆయా పార్టీల నేతలకు ఇసి నిర్ణయం తలనొప్పిగా మారింది. . ఇది ఇలా ఉంటే తమ పార్టీ సింబలైన గాజు గ్లాస్ గుర్తును ఇతరులకు కేటాయించవద్దంటూ మంగళవారం జనసేన పార్టీ హైకోర్టును ఆశ్రయించింది. ఒక వైపే న్యాయపోరాటం చేస్తూనే మరొక వైపు గాజు గ్లాస్ గుర్తు పొందిన ఇండిపెండెంట్లను ప్రసన్నం చేసుకునే పనిలో కూటమి నేతలు ఉండగా ఎట్టి పరిస్థితుల్లోనూ పోటీలో ఉంటూ సింబల్‌ను విస్తృతంగా ప్రచారం చేపడితే మిమ్మల్ని సంతృప్తి పరుస్తామంటూ వైసిపి నేతలు భరోసా ఇస్తున్నారు. కీలకమైన నియోజకవర్గాల్లో ఇతరులకు గాజు గ్లాస్ గుర్తు కేటాయించడంతో జనసేన, టిడిపి శ్రేణులు ఎలా ఎదుర్కోవాలనే అంశంపై అంతర్మథనం సాగిస్తున్నాయి. అనకాపల్లి, రాజమండ్రి, గుంటూరు, బాపట్ల, విజయవాడ, ఒంగోలు ఎంపి స్థానలోసిండిపెండెంట్లుకు గుర్తును కేటాయించారు. అదే విధంగా టిడిపి కీలకనేతలు పోటీలో ఉండే కుప్పం, మంగళగిరి, విజయనగరం, టెక్కలి, భీమిలితో పాటు పాటు జగ్గంపేటలో జనసేన రెబల్ అభ్యర్థిగా పోటీలో ఉన్న పి.సూర్యచంద్రకు కూడా గాజు గ్లాస్ గుర్తును కేటాయించారు. వీటితో పాటు రామచంద్రాపురం, మండపేట, రాజమండ్రి అర్బన్, పాలకొల్లు, విజయవాడ సెంట్రల్, విజయవాడ తూర్పు, మైలవరంతో పాటు పలు నియోజకవర్గాల్లో గాజు గ్లాస్ గుర్తు రచ్చ రచ్చ చేస్తోంది. ఇది ఇలా ఉంటే టిడిపి సైతం తమ పార్టీ నుంచి రెబల్ అభ్యర్థులుగా పోటీలో ఉన్న పలువురుని ఇప్పటికే సస్పెన్షన్ చేసిన సంగతి తెలిసిందే. ఏది ఏ మైనప్పటికీ జనసేన పార్టీ గుర్తును ఇతర పార్టీలకు కేటాయించడం తమ ఓటు బ్యాంక్‌కు ఎంతో కొంత నష్టం వాటిల్లడంతో పాటు వైసిపికి లాభం చేకూరుతుందోమోననే భయం ఆ పార్టీనేతలను వెంటాడుతోంది.

ఇతరులకు గ్లాసు గుర్తు కేటాయించొద్దంటున్న జనసేన



రాష్ట్రంలో తగ్గిన సాగు విస్తీర్ణం

- టిడిపి, వైసిపి వైఫల్యంతో అన్నదాత కుదేలు
- దశాబ్దకాలంలో తగ్గిన విస్తీర్ణం 13 లక్షల ఎకరాలు
- వ్యయ సాయంగా మారటంతో భూములను వదిలేస్తున్న రైతులు

ప్రజాశక్తి-అమరావతిబ్యూరో

అన్నపూర్ణగా పేరుగాంచిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం త్వరలోనే ఆ సార్థకతను పూర్తిగా కోల్పోయే ప్రమాదం కనపడుతోంది. ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరితో విసుగుచెందుతున్న అన్నదాత వ్యవసాయాన్ని విడిచిపెట్టేసి, ప్రత్యామ్నాయ మార్గాలవైపు మళ్లుతున్నాడు. ఓ వైపు అప్పులు, మరోవైపు గిట్టుబాటు ధర లేకపోవటం, సమయానికి నీరు అందకపోవటం తదితర కారణాలతో వ్యవసాయం కాస్తా.. 'వ్యయ' సాయంగా మారటంతో దిగాలు చెందుతున్న రైతన్నలు వ్యవసాయం చేయలేక పంటపొలాలను బీడు భూములుగా వదిలేస్తున్నారు.

గడిచిన పది సంవత్సరాలలో రాష్ట్రంలో ఒకసారి టిడిపి ప్రభుత్వం, మరోసారి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాయి. వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తామని అధికారంలోకి వచ్చిన నారా చంద్రబాబు, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. దీంతో గడిచిన దశాబ్ధకాలంగా రాష్ట్రంలో సాగు విస్తీర్ణం దాదాపుగా 13 లక్షల ఎకరాలు తగ్గింది. రాష్ట్ర విభజన సమయానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఖరీఫ్, రబీ కలిసి మొత్తం 65.61 లక్షల హెక్టార్లలో పంటల సాగు జరిగేది. ఈ మొత్తం విస్తీర్ణంలో 21 రకాలకుపైగా పంటలను సాగు చేసేవారు.

ప్రధానంగా వరిని అత్యధిక హెక్టార్లలో సాగు చేస్తుండగా.. జొన్న, మొక్కజొన్న, రాగి, మినుము, పెసలు, కంది, ఇతర పప్పుదినుసులతోపాటు, వేరుశనగన, సనప్లవర్, సోయబీన్ వంటి నూనె దినుసులు, పత్తి, జూట్, పొగాకు, చెరకు వంటి వాణిజ్య పంటలను కూడా పండించేవారు. ప్రతి సంవత్సరం అటు ఖరీఫ్‌లో, ఇటు రబీలో ఒక టార్గెట్ పెట్టుకుని, దానికనుగణంగా వ్యవసాయాన్ని సాగించేవారు. కానీ ప్రస్తుతం ఆ పంటల సాగు విస్తీర్ణం చాలా వరకు రాష్ట్రంలో తగ్గిపోయినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి.

ప్రభుత్వాల వైఫల్యం

రాష్ట్ర విభజనకు ముందు రాష్ట్రంలో వ్యవసాయం బాగానే జరిగేది. రాష్ట్ర విభజన సమయంలో అంటే 2013-2014లో రాష్ట్రంలో మొత్తం 65.61 లక్షలహెక్టార్లలలో పంటల సాగు ఉండేది. తదనంతరం ఆ సాగు విస్తీర్ణం విపరీతంగా తగ్గిపోయింది. వ్యవసాయాన్ని పండుగ చేస్తానంటూ అధికారంలోకి వచ్చిన నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయాన్ని గాలికొదిలేయటంతో, రైతులు దుర్భర పరిస్థితులు అనుభవించారు. ఆయన అధికారంలోకి వచ్చిన తర్వాత అంటే 2014-15లో రాష్ట్రంలో సాగు భూమి 62.35 లక్షల హెక్టార్లు ఉండేది. తర్వాత క్రమంగా తగ్గుతూ ఆయన అధికారం దిగిపోయే సమయానికి అంటే 2018-19 నాటికి 60.49 లక్షల హెక్టార్లకు తగ్గింది. తదనంతరం వ్యవసాయానికి పెద్దపీట వేస్తామంటూ వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత సాగు విస్తీర్ణం మరింత తగ్గసాగింది. 2018-19లో 60.49 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో పంటల సాగు ఉండగా.. 2021-22 నాటికి 60.38 లక్షలకు తగ్గింది. ఇదే క్రమంలో 2023-24 నాటికి రాష్ట్రంలో కేవలం 58.75 లక్షల హెక్టార్లలోనే పంటల సాగు జరిగింది. 2023 ఖరీఫ్‌లో పంటల సాగు టార్గెట్ ఏరియా 35.75 లక్షల హెక్టార్లుగా ఉండగా.. రబీలో 23 లక్షల హెక్టార్లలో పంటల సాగు టార్గెట్ ఉంది. ఖరీఫ్ సీజన్, రబీ పూర్తయ్యే సరికి ఈ టార్గెట్ ఏరియా కూడా పంటలసాగు జరగలేదు.

సంవత్సరం	సాగు భూమి (లక్షల హెక్టార్లలో)
2013-14	65.61
2014-15	62.35
2015-16	62.08
2016-17	60.77
2017-18	60.48
2018-19	60.49
2019-20	60.49
2020-21	60.88
2021-22	60.38

సంపాదకీయం

కక్ష సాధింపు!

విద్వేష విషం చిమ్మడంలోనే కాదు.. ప్రతిపక్ష పార్టీలపై కక్షసాధింపులోనూ తనకెవరూ సాటిరారని నరేంద్రమోడీ సర్కారు నిరూపించుకుంటోంది. ప్రతిపక్ష పాలిత రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరపరిచేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తూ వచ్చిన కమలం పార్టీ ప్రభుత్వం హోం శాఖ కనుసన్నల్లో నడిచే ఢిల్లీ పోలీసులను ఇప్పుడు ప్రయోగిస్తోంది. రిజర్వేషన్లపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా వ్యాఖ్యలపై ఫేక్ వీడియో పోస్ట్ చేశారంటూ ఆ శాఖ ఫిర్యాదు మేరకు ఢిల్లీ పోలీసులు ఆగమేఘాల మీద తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డిపై కేసు నమోదు చేశారు. బుధవారం విచారణకు హాజరు కావాలంటూ హుకుం జారీ చేసేశారు.

అయోధ్య రామాలయం, వికసిత భారత్... అంటూ చెప్పిన కట్టుకథలు ఓట్లు రాల్చవని, మొదటి దశ ఎన్నికల్లో అడుగుజారిందని అర్థమయ్యాక... 2002లో గుజరాత్ మారణకాండకు పురిగొల్పిన భాషను ప్రధాని మోడీ తన అంబులపొదిలోంచి బయటకు తీశారు. మత విద్వేష వ్యాఖ్యలతో ఉద్రిక్తతలు పెంచాలని చూస్తున్నారు. ముస్లింలకు వ్యతిరేకంగా విషంచిమ్మారు. ఈ క్రమంలోనే రిజర్వేషన్లకు వ్యతిరేకంగా బిజెపి అధినాయకత్వం పల్లవి లంకించుకుంది. అవి కూడా ప్రజలను ఆకట్టుకోలేదు సరికదా రిజర్వేషన్లు పొందే తరగతుల వారు ఎదురుతిరిగే పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే ప్రజలను ఏమార్చడానికి ఈ నోటీసుల తతంగాన్ని ముందుకు తెచ్చారన్నది నిర్వివాదాంశం. అసలు రిజర్వేషన్లపై బిజెపి వైఖరి, దాని మాతృసంస్థ ఆర్‌ఎస్‌ఎస్ వైఖరేంటి? దాని వ్యవస్థాపకులేమన్నారు? బిజెపి నేతలు ఇన్నాళ్లూ ఏం మాట్లాడారు? ఈ ప్రశ్నలకు వారెవ్వరూ సమాధానాలివ్వరు. ఇస్తే వారి బండారం బయటపడుతుంది. 'ఇప్పుడు కుల ప్రాతిపదికన రిజర్వేషన్లు అవసరం లేదు. ఎందుకంటే ఏ కులం కూడా వెనుకబడి లేదు. అన్నింటికంటే ముఖ్యంగా ఎస్‌సి, ఎస్‌టిలకు రిజర్వేషన్లు పదేళ్లే కొనసాగించాలి. ఆ తరువాత కుల ప్రాతిపదిక రిజర్వేషన్లు రద్దు చేయాలి' అని ది హిందూ పత్రికతో ఆర్‌ఎస్‌ఎస్ సైద్ధాంతిక వేత్త ఎంజి వైద్య 2015లోనే కుండబద్దలు కొట్టారు. ఇక ప్రస్తుత ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఒక కమిటీ ఏర్పాటు చేసి సమీక్షించాలని, ఏ కేటగిరీకి ఎంతకాలం అవసరమో నిర్ణయించాలని 2015లోనూ, రిజర్వేషన్ల అనుకూలురు, వ్యతిరేకుల మధ్య సామరస్య వాతావరణంలో చర్చలు జరగాలని 2019లోనూ సెలవిచ్చారు. పరివార్ మూల సిద్ధాంతవేత్త హెడ్గేవార్ మొదలు అందరిదీ ఇదే మాట. ఇప్పుడు కొత్తగా ఏం చెబుతారు?

పదేళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న ఏ పార్టీ అయినా ప్రజలకు చేసిందేమిటో చెప్పుకుని ఓట్లడగటం విజ్ఞత. మోడీ సారథ్యంలో... నోట్ల రద్దు, జిఎస్‌టి, నల్ల చట్టాలు, రైతుల ఆందోళనలు... ఉపసంహరణ.., కరోనా కాలంలో శవాల కుప్పలు, పళ్లాల మోతలు.. పెట్రో, గ్యాస్ ధరల బాదుడు... ఆకాశాన్నంటిన ద్రవ్యోల్బణం, నిరుద్యోగం... ఇత్యాది ఘనకార్యాలను ఏమని చెప్పుకోగలరు? ఇక ప్రపంచ సూచీలన్నిటా పాతాళమేనాయె! పేదల్ని నిరుపేదలుగా దిగజార్చి కార్పొరేట్లకు లక్షల కోట్లు కట్టబెట్టడమే మోడీ నెరవేర్చిన గ్యారెంటీ! జిఎస్‌టి పేరుతో రాష్ట్రాల వనరులన్నీ ఊడ్చేసినా, పన్ను కేటాయింపులను తొక్కిపెట్టినా, రుణ పరిమితిని తగ్గించేసినా... కేరళ సహా అనేక ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు బిజెపి పాలిత రాష్ట్రాలకన్నా మెరుగ్గా పాలన సాగిస్తున్నాయి. కేంద్రం అన్యాయంపై కేరళ ప్రభుత్వం ఢిల్లీలో చేపట్టిన నిరసన ప్రతిపక్షాల ఐక్య గొంతును వినిపించింది. తొలుత జార్ఖండ్ మాజీ సిఎం హేమంత్ సోరేన్, ఆ తరువాత ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌లను అరెస్టు చేయించిన కేంద్రం... కేరళ సిఎం పినరయి విజయన్ కుమార్తెపై ఇడి ద్వారా కేసు పెట్టడం, పలు రాష్ట్రాల్లో దాడులు చేయించడం... తదితర ఎత్తులన్నీ ముగిసిపోగా, తాజాగా రేవంత్‌రెడ్డికి ఢిల్లీ పోలీసులతో నోటీసులిప్పించింది. నిరంకుశ పాలకులకు కర్రుకాల్చి వాతపెట్టేందుకు విజ్ఞులైన ప్రజానీకం సిద్ధమవుతున్నారు.

నివాళి

ప్రతి ఒక్కరి జీవితంలోనూ...ప్రతి ఒక్క సమస్య కూడా...రాజకీయాలతో ముడిపడి వుంటుంది. విడదీసి వేరుగా చూడడం సాధ్యం కాదు. అలా ప్రయత్నించడం వల్ల ప్రయోజనం లేదు. వాస్తవాన్ని దాచడానికి పూనుకోవడం తప్ప మరేమీ కాదు.

- పుచ్చలపల్లి సుందరయ్య

జననం : 1.5.1913 - మరణం : 19.5.1985

సందర్భం

మరింత సమరశీలంగా పోరాడుదాం

పెట్టుబడిదారీ వర్గాల దాడికి వ్యతిరేకంగా పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవడానికి కృషి చేస్తున్న ప్రపంచ శ్రామిక ప్రజలకు సిఐటియు హృదయపూర్వక మేడే శుభాకాంక్షలు తెలియజేస్తున్నది.

సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారీ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడేందుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న కార్మికులను ఐక్యం చేయడంలో అగ్రగామిగా వున్న ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్యకు (డబ్ల్యూఎఫ్‌యు) సిఐటియు అభినందనలు తెలియజేస్తున్నది.

సోషలిస్టు దేశాల్లో చైనా, క్యూబా వియత్నాం, ఉత్తర కొరియా లోని శ్రామిక వర్గానికి సిఐటియు శుభాకాంక్షలు తెలియజేస్తున్నది. ప్రపంచం మొత్తం చుట్టుముట్టిన సంక్షోభం కారణంగా తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ తమ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో వారి ప్రజలకు ఆహారం, ఆరోగ్యం, విద్యను అందించడంలో సోషలిస్టు దేశాలు విజయం సాధించాయి.

కేంద్రంలో మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వ వివక్షత, ప్రతీకార వైఖరి కారణంగా తీవ్రమైన సవాళ్లను, ఆర్థిక అవరోధాలను ఎదుర్కొన్నప్పటికీ...కేరళ లోని కార్మికులు, కష్టజీవుల హక్కులను వారి జీవనోపాధిని కాపాడేందుకు, ప్రజానుకూలమైన విధానాలను అమలు చేయటానికి కృషి చేస్తున్న ఎల్‌డిఎఫ్ ప్రభుత్వానికి సిఐటియు అభినందనలు తెలియజేస్తున్నది.

వామపక్ష మద్దతుదారులను భయభ్రాంతులకు గురిచేయడానికి ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో బిజెపి గూండాల క్రూరమైన దాడికి గురవుతున్న త్రిపుర ప్రజలకు, రాష్ట్రంలోని కార్యకర్తలకు, సభ్యులకు సిఐటియు సంఘీభావాన్ని తెలియజేస్తున్నది. బిజెపి ఇలాంటి అమానవీయ దాడులకు తెగబడుతున్నప్పటికీ వామపక్ష శక్తులకు మద్దతు తెలియజేస్తున్న అక్కడి ప్రజలను సిఐటియు అభినందిస్తున్నది. పశ్చిమ బెంగాల్ లోను టిఎంసి పాలనలో హింసను ఎదుర్కొంటూ పోరాడుతున్న ప్రజలకు సిఐటియు అభినందనలు తెలియజేస్తున్నది.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్ధం వల్ల 2023 అక్టోబర్ 7వ తేదీ నుండి 33,000 మందికి పైగా పాలస్తీనా ప్రజలు మరణించారు. వీరిలో సగం మంది మహిళలు, పిల్లలు. ఆ యుద్ధాన్ని సిఐటియు ఖండిస్తోంది. అమెరికా, యుకె, యూరప్ ఇజ్రాయిల్‌లో వున్న యూదులు, ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల ప్రజలు ఇజ్రాయిల్ మారణహోమాన్ని ఖండించారు. పాలస్తీనియన్లకు సంఘీభావం తెలిపారు. బైడెన్ ప్రభుత్వం కాల్పుల విరమణపై కొన్ని ప్రకటనలు చేసినప్పటికీ, ఇజ్రాయిల్‌కు బహిరంగంగా మద్దతు ఇస్తూనే ఉంది.

పాలస్తీనియన్లకు సంఘీభావం తెలిపిన, ప్రపంచవ్యాప్త సంఘీభావ చర్యల్లో భాగస్తులైన ప్రజలను సిఐటియు అభినందిస్తున్నది. కాల్పులను తక్షణమే నిలిపివేయాలని, గాజాకు ఉచితంగా సహాయాన్ని అందించాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది. పాలస్తీనా ప్రజలు మాతృభూమిని 1967 నాటి సరిహద్దులతో వున్న జెరూసలెం రాజధానిగా పాలస్తీనా రాజ్యస్థాపన ప్రాతిపదికన సమస్య పరిష్కారానికి సిఐటియు మద్దతు ఇస్తున్నది. ఇజ్రాయిల్ దురాక్రమణకు వ్యతిరేకంగా పాలస్తీనా ప్రజలకు భారతదేశ మద్దతు నుండి మోడీ ప్రభుత్వం వైదొలగింది. పాలస్తీనా సమస్యపై చూపుతున్న అలసత్వాన్ని సిఐటియు తీవ్రంగా ఖండిస్తున్నది. ఉక్రెయిన్ భూభాగంలో జరుగుతున్న సామ్రాజ్యవాద యుద్ధం మూడవ సంవత్సరంలోకి ప్రవేశించింది.

ప్రపంచ గుత్తాధిపత్యంతో కూడిన సామ్రాజ్యవాదం ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా భౌగోళికంగా రాజకీయంగా ప్రధానమైన సున్నితమైన ప్రాంతాలలో యుద్ధాలు, ఘర్షణలను ఎగదోస్తున్నది. నయా ఉదారవాదాన్ని ప్రోత్సహించేందుకు, అభివృద్ధి చెందుతున్న దేశాల సార్వభౌమాధికారంలోకి దోపిడీ, విధ్వంసం, ఆర్థిక దిగ్బంధనాలు, ఆంక్షలు, జోక్యం, చొరబాట్లను ఆశ్రయిస్తోంది. సామ్రాజ్యవాద కుతంత్రాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కార్మికవర్గం, ప్రజలలో సామ్రాజ్యవాద వ్యతిరేకతకు పదును పెట్టాలని ఈ మే డే నాడు ప్రపంచ కార్మికవర్గ ఉద్యమానికి సిఐటియు పిలుపునిస్తోంది.

ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో అన్ని సామ్రాజ్యవాద యుద్ధాలు, సైనిక జోక్యాలను సిఐటియు తీవ్రంగా ఖండిస్తోంది. నాటోను విచ్ఛిన్నం చేయాలని, శాంతి పునరుద్ధరణకు తక్షణ చర్యలు తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది.

అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలతో సహా ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గం చేస్తున్న వీరోచిత పోరాటాలను సిఐటియు స్వాగతిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కార్మికులు చేస్తున్న అలుపెరుగని పోరాటాలను అభినందిస్తూనే, పెట్టుబడిదారీ దోపిడీని అంతమొందించాలనే లక్ష్యంతో, దోపిడీ లేని సమాజాన్ని తీసుకురావాలనే లక్ష్యంతో, తక్షణ డిమాండ్లపై చేస్తున్న వారి పోరాటాలను ఐక్యం చేయాలని సోషలిస్టు సమాజం కోసం కృషి చేయాలని సిఐటియు కోరుతున్నది.

నేడు కార్మికులు, ప్రజలు నివసించే భూమి మీద ఉన్న తీవ్రమైన సమస్యలను పరిష్కరించడంలో పెట్టుబడిదారీ విధానం అసమర్థ విధానంగా నిరూపించబడిందని సిఐటియు ధృవీకరిస్తోంది. విఫలమైన పెట్టుబడిదారీ వ్యవస్థ నుండి ప్రజలను విముక్తి చేయడం కార్మిక వర్గ చారిత్రాత్మక కర్తవ్యం.

18వ లోకసభ ఎన్నికల పోరులో...భారతదేశంలో 8 గంటల పని దినం హక్కుతో సహా ప్రాథమిక హక్కులను పరిరక్షించాల్సిన నిర్ణయాత్మక అవసరముందని...సిఐటియు భారత కార్మిక వర్గానికి గుర్తుచేస్తున్నది. కార్పోరేట్ మత సంబంధాన్ని ప్రతిబింబించే బిజెపి ప్రభుత్వాన్ని ఓడించడం కార్మికవర్గ కర్తవ్యంగా వుండాలని మేడే నేపథ్యంలో సిఐటియు పిలుపునిస్తోంది.

పది సంవత్సరాలుగా మోడీ ప్రభుత్వం మన దేశంలోని శ్రామిక వర్గ, అన్ని వర్గాల కష్టజీవుల జీవనోపాధిపై అమానుష దాడులకు పాల్పడుతున్నది. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన వినాశకర లేబర్‌కోడ్ నోటిఫికేషన్‌ను భారత కార్మికవర్గం తన నిరంతర ఐక్య పోరాటాల ద్వారా నిలిపివేయగలిగింది. వీటిని సమాధి చేయడానికి బలమైన ఐక్య పోరాటాల ద్వారా కార్మిక వర్గం సిద్ధం కావాల్సిన సమయం అసన్నమైంది.

దశాబ్ద కాలం పాటు మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం దేశంలోని అన్ని వర్గాల శ్రామిక ప్రజలకు, ఒక విపత్తుగా నిరూపించబడింది. నిరుద్యోగం ప్రమాదకర స్థాయికి చేరుకుంది. శ్రామిక ప్రజలలో ఆకలి, పేదరికం దయనీయ స్థాయికి చేరుకున్నాయి. ఆరోగ్య సంరక్షణ, పోష్టికాహారం, విద్య, రవాణా, కమ్యూనికేషన్, విద్యుత్ మొదలైన ప్రాథమిక అవసరాలను...బడా కార్పొరేట్ సంస్థలకు లాభదాయక వ్యాపారాన్ని ప్రోత్సహించడానికి సరుకులుగా మార్చుతున్నది.

శ్రామిక ప్రజలు సృష్టించిన జాతీయ సంపద కొంతమంది వ్యక్తుల చేతుల్లో మూలన పడి వుంది. అసమానతలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. భారతదేశం ఇప్పుడు ప్రపంచంలోని అత్యంత అసమాన సమాజాలలో ఒకటిగా ఉంది. నయా ఉదారవాద విధాన పాలన, దాని నిరంకుశత్వం ఆర్థిక వ్యవస్థ నిర్వహణకే పరిమితం కాకుండా అది ప్రజాస్వామ్యాన్ని అణిచివేసేందుకు రాజకీయ పరిపాలనా రంగంలోకి కూడా చొరబడింది. సామాజికంగా అణగారిన మైనారిటీలపై అనేక రూపాలలో భయాందోళనలను సృష్టించడానికి సామాజిక పాలనా రంగంలోకి పెద్ద ఎత్తున చొరబడింది.

బిజెపి తన సైద్ధాంతిక గురువు ఆర్‌ఎస్‌ఎస్ నేతృత్వంలో, ప్రజల ఐక్యతకు భంగం కలిగించడానికి, వారి ఐక్య పోరాటాలను బలహీనపరిచేందుకు మత విద్వేషాన్ని వ్యాపింపచేస్తోంది. మతం, కులం, భాష, ప్రాంతం మొదలైన వాటి ఆధారంగా వారి రోజువారీ జీవనోపాధి సమస్యల నుండి ప్రజల దృష్టిని మళ్లించాలని...ప్రజలకు వారి ఉమ్మడి శత్రువు అయిన నయా ఉదారవాద విధానాలకు బదులుగా తమలో తాము పోట్లాడుకునేలా వైషమ్యాలు, విద్వేషాలు సృష్టించడానికి ప్రయత్నిస్తోంది. ఇది మన లౌకిక రాజ్యాంగాన్ని తారుమారు చేస్తున్నది. దళితులు, గిరిజనులు, మహిళలకు నీచంగా చూసే మనుస్మృతితో భర్తీ చేయాలని చూస్తోంది. ఇది హిందూ మతం లేదా హిందూ విశ్వాసాన్ని అనుసరించే ప్రజల ప్రయోజనాలతో సంబంధంలేని ఆర్‌ఎస్‌ఎస్ రాజకీయ ప్రాజెక్టు. హిందూ రాష్ట్రాన్ని స్థాపించడానికి ప్రయత్నిస్తున్నది.

ఐ.టి, సిబిఐ, ఇ.డి, ఎన్‌ఐఎ తదితర కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించి భిన్నాభిప్రాయాలను అణిచివేస్తోంది. తద్వారా తన విధానాలకు వ్యతిరేకంగా ఉన్న అన్నింటిని, అందరిని అణచివేసేందుకు ప్రయత్నిస్తోంది. స్వతంత్ర జర్నలిస్టులు, మేధావులు, విద్యార్థులు, ట్రేడ్ యూనియన్ కార్యకర్తలు, మానవ హక్కుల న్యాయవాదులు మొదలైన వారిని అరెస్టు చేయడానికి 'ఉపా' వంటి క్రూరమైన చట్టాలను ఉపయోగిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వాలకు, ప్రత్యేకించి ప్రతిపక్ష పార్టీల నేతృత్వంలోని ప్రభుత్వాలకు, వాటికి రావాల్సిన వాటాను రానీయకుండా చేస్తూ ఆర్థిక వనరులను తన గుప్పెట్లో పెట్టుకుంటోంది. ఒక దేశం, ఒకే ఎన్నికల పేరుతో మన దేశ సమాఖ్య నిర్మాణాన్ని నాశనం చేయాలనుకుంటోంది. ఎలక్టోరల్ బాండ్ల వెల్లడి ద్వారా ఈ పథకం అతి పెద్ద ప్రపంచ కుంభకోణంగా వెలుగులోకి వచ్చింది. మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం తన కార్పొరేట్ దాతలకు ప్రయోజనం చేకూర్చే విధానాలను ఎలా రూపొందించిందో అందరికీ తెలియపరిచింది. తన పదేళ్ల పాలన కేవలం ప్రారంభం మాత్రమే అని మోడీ స్వయంగా ప్రకటించారు. ఆయన మూడవసారి ఎన్నికైనప్పుడు ప్రధాన ఎజెండా (అసలు సినిమా) వస్తుంది.

2024 సార్వత్రిక ఎన్నికలలో దేశాన్ని రక్షించడానికి ప్రజలను కాపాడటానికి మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని కార్మిక సంఘాల ఉమ్మడి వేదిక 2023 జనవరి 30న నిర్వహించిన 'జాతీయ సదస్సు', 2023 ఏప్రిల్ 5న జరిగిన మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీలు ప్రజలకు పిలుపునిచ్చాయి.

ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలలో మోడీని ఓడించడం కార్మికులు, రైతులు, అన్ని వర్గాల కష్టజీవులకు, ప్రజలకు చాలా అవసరం. ఈ కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక, ప్రజా వ్యతిరేక, జాతి వ్యతిరేక మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వాన్ని పారదోలాలని శ్రామిక వర్గం నిర్ణయించుకోవాలి. ఇది మొత్తం కార్మిక వర్గం మాత్రమే కాకుండా, గత కొన్నేళ్లుగా క్రమంగా ఐక్యతను ప్రోదిచేసుకుంటున్న రైతాంగం... నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా, మత విభజన కుతంత్రాలకు వ్యతిరేకంగా, ఐక్య పోరాటాలను ఉధృతం చేయాలి.

ప్రగతిశీల ప్రభుత్వ మనుగడ, ప్రత్యామ్నాయ ప్రజానుకూల విధానాల అమలు...సామాజిక పరివర్తనకు నాయకత్వం వహించే కార్మిక వర్గ ఉద్యమం వివేకంపైన, నిబద్ధతపైన ఆధారపడి వుంటుంది. అంతర్జాతీయ ఫైనాన్స్, సామ్రాజ్యవాదం విధించిన నయా ఉదారవాద పాలనకు వ్యతిరేకంగా శ్రామిక వర్గ పోరాటాలు వివేకంతో నిర్దేశించబడాలి. వాటిని ప్రోత్సహించే విధానాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా, వారిని సమీకరించడం ద్వారా నిర్ణయించబడాలి.

అంతర్జాతీయ ఫైనాన్స్, సామ్రాజ్యవాదం రుద్దిన నయా ఉదారవాద విధానాల వినాశనకరమైన ప్రభావం గురించి మన దేశ కార్మిక వర్గానికి, ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రయత్నిస్తామని సిఐటియు ప్రతిజ్ఞ చేస్తున్నది.

కార్మిక వర్గ ఐక్య పోరాటం, ప్రతిఘటన విస్తృత స్థాయికి చేరాలి. తద్వారా ఆర్‌ఎస్‌ఎస్ మతతత్వం, పాలకవర్గ విభజన రాజకీయాలు, విధ్వంసక, ప్రజా వ్యతిరేక, నిరంకుశ కుతంత్రాలకు వ్యతిరేకంగా నిర్ణయాత్మక పోరాటాన్ని కొనసాగిస్తామని సిఐటియు ప్రతిజ్ఞ చేస్తున్నది.

మొత్తం కార్మిక వర్గాన్ని ఏకం చేయడానికి, ఐక్య పోరాటాలను కొత్త శిఖరాలకు తీసుకెళ్లడానికి సిఐటియు తన ప్రయత్నాలను కొనసాగిస్తుంది. దోపిడీ లేని సమాజం కోసం, అన్ని వర్గాల ప్రజల గౌరవప్రదమైన జీవితం కోసం, రాజ్యాంగ లక్ష్యాన్ని సాధించడం కోసం దేశవ్యాప్తంగా కార్మిక కర్షకుల ఉమ్మడి పోరాటాలను బలోపేతం చేయడానికి సిఐటియు కృషి చేస్తుంది.

/ సిఐటియు మే డే ప్రణాళిక సంక్షిప్తంగా /

మే డే ప్రతిజ్ఞ

- **2024లో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలలో కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక, జాతి వ్యతిరేక బిజెపిని ఓడించాలి.**
- **శ్రామిక వర్గ ఐక్యతను నిలబెట్టి, బలోపేతం చేయాలి. పాలకవర్గాల విభజన కుతంత్రాలను నిర్ణయాత్మకంగా ఓడించాలి.**
- **కార్మికుల, రైతుల ఐక్యతను బలోపేతం చేయడం ఆ ఐక్యతను కింది స్థాయి వరకు తీసుకెళ్లడం, అభివృద్ధి చేయడం, వారి ఉమ్మడి డిమాండ్లపై ఉమ్మడి కార్యచరణను తీవ్రతరం చేయడం.**
- **శ్రామిక వర్గంలో పెరుగుతున్న అసంతృప్తి, దోపిడీ వ్యవస్థ గురించి, నిజమైన స్నేహితులు, శతృవుల గురించి అవగాహన పెంచడం, ప్రత్యామ్నాయ ప్రజానుకూల విధానాల కోసం ఐక్య పోరాటాలను ఉధృతం చేయటం.**

వర్ధిల్లాలి మేడే! కార్మిక వర్గ సంఘీభావం వర్ధిల్లాలి! కార్మిక రైతు కూటమి ఐక్యత వర్ధిల్లాలి! సోషలిజం వర్ధిల్లాలి! పెట్టుబడిదారీ విధానం నశించాలి! సామ్రాజ్యవాదం నశించాలి! శ్రామిక వర్గ అంతర్జాతీయ వాదం వర్ధిల్లాలి!

అంతర్జాతీయం

గాజాపై మారణకాండకు విద్యార్థుల నిరసన !

న్యూయార్క్ విశ్వవిద్యాలయ గౌల్డ్ ప్లాజా భవనాన్ని ఆక్రమించి ధర్నాకు దిగిన వారు ఖాళీ చేయకపోతే శిక్షలను ఎదుర్కోవాల్సి ఉంటుందని అధికారులు చేసిన బెదిరింపులను ఖాతరు చేయలేదు. ఇలా అనేక చోట్ల జరిగింది. గాజా పౌరులు ఎదుర్కొంటున్న ముప్పు కంటే తామెదుర్కొంటున్నది చాలా స్వల్పమని విద్యార్థులు బదులు చెబుతున్నారు. గత కొద్ది రోజులుగా అమెరికా, ఐరోపాల్లో జరుగుతున్న ఆందోళనల వెనుక ఆర్థిక డిమాండ్లు లేవు. గాజాలో మారణకాండ సాగిస్తున్న యూదు దురహంకార ఇజ్రాయిల్, దానికి సంపూర్ణ వత్తాసు పలుకుతున్న తమ పాలక వర్గాలకు వ్యతిరేకంగా చైతన్యయుతంగా సాగిస్తున్న ఉద్యమం ఇది.

ఎం. కోటేశ్వరరావు

గాజాలో పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ జరుపుతున్న మారణకాండకు వ్యతిరేకంగా అనేక చోట్ల ముఖ్యంగా అమెరికా విశ్వవిద్యాలయాల్లో వెల్లడైన విద్యార్థుల నిరసన ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. దాని ప్రభావం ఇతర దేశాల మీద కూడా పడుతుండటంతో మొగ్గలోనే తుంచి వేయాలన్నట్లుగా అణచి వేసేందుకు దమనకాండ జరుపుతున్నారు. జనాన్ని తప్పుదారి పట్టించేందుకు వక్రీకరణలతో ప్రచారం చేస్తున్నారు.

విద్యార్థులు, వారికి మద్దతు ఇస్తున్న అకడమీషియన్లు ముందుకు తెస్తున్న డిమాండ్లేమిటి? మొత్తంగా చూసినపుడు గాజా మీద ఇజ్రాయిల్ మారణకాండను తక్షణమే నిలిపివేయాలన్నది ప్రాథమిక అంశం. ఇజ్రాయిల్‌తో సంబంధం ఉన్న లేదా ప్రస్తుత దాడులతో లబ్ధి పొందుతున్న ఆయుధ సంస్థలలో వున్న వందల కోట్ల డాలర్ల పెట్టుబడులను విశ్వవిద్యాలయాలు ఉపసంహరించాలి. ఇజ్రాయిల్‌తో ఉన్న అకడమిక్ సంబంధాలను తెగతెంపులు చేసుకోవాలి. గాజాలో దాడుల నిలిపివేతతో సహా మానవ హక్కుల పరిరక్షణ ఉద్యమాలకు విశ్వవిద్యాలయాలు మద్దతు ఇవ్వాలి. పాలస్తీనాకు మద్దతు ఇస్తున్న విద్యార్థులపై దమనకాండ నిలిపివేయాలి.

విద్యార్థుల ఆందోళన ఒక్క అమెరికాకే పరిమితం కాలేదు. ఐరోపాకూ విస్తరించాయి. లండన్ విశ్వవిద్యాలయ కాలేజీ విద్యార్థులు ప్రదర్శన చేశారు. గాజా మారణకాండ నిలిపివేయాలని, ఇజ్రాయిల్ నేరాలకు నిధులు ఇవ్వరాదంటూ బ్రిటన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫ్రెంచి రాజధాని పారిస్‌లోని ప్రఖ్యాత పో యూనివర్సిటీలో పాలస్తీనా అనుకూల విద్యార్థుల ప్రదర్శనకు పోటీగా ఇజ్రాయిల్ అనుకూలురు రావటంతో ఘర్షణ వాతావరణం తలెత్తింది. పాలస్తీనా అనుకూలురు క్యాంపస్‌లోని భవనాన్ని ఆక్రమించి జెండాలను ఎగురవేశారు. విశ్వవిద్యాలయ పాలకవర్గం ఇజ్రాయిల్ దుశ్చర్యలను ఖండించాలని డిమాండ్ చేశారు. అన్ని విశ్వవిద్యాలయాలకూ ఆందోళన విస్తరించనున్నదని చెప్పారు. టర్కీ, ఆస్ట్రేలియాలో కూడా నిరసన వెల్లడైంది. కెనడాలోని మాంట్రియల్, కాంకోర్డియా విశ్వవిద్యాలయాల విద్యార్థులు కూడా ఆందోళనకు దిగారు. పాలస్తీనాకు సంఘీభావం తెలుపుతూ మెక్‌గిల్ విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు 5,964 (మొత్తంలో 80 శాతం) మంది ఆమోదించిన విధానాన్ని విశ్వవిద్యాలయం గౌరవించాలని డిమాండ్ చేస్తూ ధర్నా ప్రారంభించారు. ఇజ్రాయిల్ కంపెనీలలో ఉన్న పెట్టుబడులను వెనక్కు తీసుకోవాలని, సంబంధాలను తెంచుకోవాలనేది కూడా ఆమోదించిన విధానంలో ఉందని వారు గుర్తు చేశారు. విద్యార్థుల అభిప్రాయ సేకరణను వ్యతిరేకిస్తూ దాఖలైన పిటీషన్‌పై విచారణ ముగిసేవరకు పాలస్తీనాకు అనుకూలంగా ఎలాంటి వివాదాస్పద విధానాన్ని ఆమోదించకూడదని విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘాన్ని క్విబెక్ ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. దీన్ని అవకాశంగా తీసుకొని విశ్వవిద్యాలయం విద్యార్థులను బెదిరిస్తున్నది. ఇజ్రాయిల్‌కు యుద్ధ విమానాలను సరఫరా చేసిన లాక్‌హీడ్ మార్టిన్, సాఫ్రాన్ అనే ఒక ఫ్రెంచి కంపెనీలో రెండు కోట్ల డాలర్లకు పైగా ఉన్న మెక్ గిల్ విశ్వవిద్యాలయ పెట్టుబడులను వెనక్కు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు. ఓటింగ్‌ను గౌరవించేంత వరకు ధర్నా కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. లండన్‌లో వివిధ తరగతులకు చెందిన వారు రెండు లక్షల మంది ప్రదర్శన చేశారు. పాలస్తీనాకు సంఘీభావంగా జరుగుతున్నవాటిలో ఇది పన్నెండవది.

అమెరికా విశ్వవిద్యాలయాల్లో యూదు వ్యతిరేక ప్రచారం జరుగుతున్నదని ఆరోపించిన అధికార యంత్రాంగం ఆ సాకుతో విద్యార్థులను అణచేందుకు పూనుకుంది. పలు చోట్ల వందలాది మందిని అరెస్టు చేసింది. అనుమతి లేకుండా ప్రాంగణాలలో ప్రవేశించారంటూ తప్పుడు కేసులు బనాయించారు. గుడారాలను తొలగించి ధ్వంసం చేశారు. ఈ చర్యలకు నిరసనగా బోస్టన్ తదితర చోట్ల అనేక మంది విద్యార్థులకు మద్దతుగా నినాదాలు చేశారు. తమ కాలేజీతో సంబంధం లేని వారు విద్యార్థుల్లో చొరబడి యూదు వ్యతిరేకతను రెచ్చగొట్టారని, యూదులను చంపాలని ప్రేరేపించారని దీన్ని సహించేది లేదంటూ కాలేజీ యాజమాన్యం ప్రకటన చేసింది. అలాంటిదేమీ లేదని విద్యార్థులు ఖండించారు. ఇజ్రాయిల్ అనుకూల ప్రదర్శకులే రెచ్చగొడుతూ మాట్లాడారని పేర్కొన్నారు. మసాచుసెట్స్ సాంకేతిక సంస్థ కూడా అలాంటి ఆరోపణలే చేసింది. తొలుత కొలంబియా విశ్వవిద్యాలయ విద్యార్థులు నిరసన ప్రారంభించారు. తరువాత దేశమంతటా వ్యాపించింది. దక్షిణ కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం పట్టాల ప్రదాన కార్యక్రమాన్ని అడ్డుకుంది. సినీదర్శకుడు జాన్ ఎం చు ప్రధాన వక్తగా చేయాల్సిన ప్రసంగాన్ని రద్దు చేశారు. పాలస్తీనియన్లకు బహిరంగంగా మద్దతు తెలపటమే అతను చేసిన తప్పిదం.

ఇజ్రాయిల్ దురాగతాలకు వ్యతిరేకత వెల్లడిస్తున్న విద్యార్థుల నిరసనలను అణచివేస్తున్న తీరు అమెరికా చెప్పే మానవ హక్కులు, భావ ప్రకటనా స్వేచ్ఛ, ప్రజాస్వామ్య కబుర్ల వంచను వెల్లడిస్తున్నది. విద్యార్థుల మీదనే కాదు. కొన్ని చోట్ల రోడ్ల మీద ఉన్న ఇతర పౌరులను కూడా అమెరికా పోలీసులు వదల్లేదు. అట్లాంటా ఎమోరీ విశ్వవిద్యాలయంలో టాసర్ (విద్యుత్) తుపాకులు, భాష్ప వాయు ప్రయోగం కూడా చేశారు. కొన్ని చోట్ల రబ్బరు బుల్లెట్లను కాల్చారు, అశ్విక దళాన్ని మోహరించారు. మరికొన్ని చోట్ల విద్యా సంస్థల పరిసర భవనాలపై తుపాకులతో కాపాలా ఉన్న భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేశారు. పలు చోట్ల మిలిటరీ దుస్తులతో ఉన్న దళాల కవాతు జరిపి భయపెట్టాలని చూశారు. టెక్సాస్ విశ్వవిద్యాలయాన్ని పోలీసులు అదుపులోకి తీసుకోవటంతో తాము తరగతులను నిర్వహించేది లేదని, ఇతర విద్యా సంబంధ పని కూడా చేసేది లేదని అక్కడి సిబ్బంది ఒక ప్రకటనలో తెలిపారు. ఒకవైపు ఎన్నికలు, మరోవైపు ఇజ్రాయిల్‌కు మద్దతుగా మరింతగా ముందుకెళితే నిరసనలు హింసాత్మకంగా మారితే తన పరిస్థితి ఏమిటన్న ఆందోళనలో జో బైడెన్ ఉన్నట్లుగా చెబుతున్నారు. న్యూయార్క్ విశ్వవిద్యాలయ గౌల్డ్ ప్లాజా భవనాన్ని ఆక్రమించి ధర్నాకు దిగిన వారు ఖాళీ చేయకపోతే శిక్షలను ఎదుర్కోవాల్సి ఉంటుందని అధికారులు చేసిన బెదిరింపులను ఖాతరు చేయలేదు. ఇలా అనేక చోట్ల జరిగింది. గాజా పౌరులు ఎదుర్కొంటున్న ముప్పు కంటే తామెదుర్కొంటున్నది చాలా స్వల్పమని విద్యార్థులు బదులు చెబుతున్నారు. కొలంబియా విశ్వవిద్యాలయంలో నిరసన తెలుపుతున్న విద్యార్థులకు మద్దతుగా వెయ్యి మంది బోధనా సిబ్బంది విశ్వవిద్యాలయ అధ్యక్షుడికి ఒక లేఖ రాశారు. సమాజంలో ఆర్థిక పరమైన అంశాలతో జరిగే ఆందోళనలకు విద్యార్థులు మినహాయింపు కాదు. గత కొద్ది రోజులుగా అమెరికా, ఐరోపాల్లో జరుగుతున్న ఆందోళనల వెనుక ఆర్థిక డిమాండ్లు లేవు. గాజాలో మారణకాండ సాగిస్తున్న యూదు దురహంకార ఇజ్రాయిల్, దానికి సంపూర్ణ వత్తాసు పలుకుతున్న తమ పాలక వర్గాలకు వ్యతిరేకంగా చైతన్యయుతంగా సాగిస్తున్న ఉద్యమం ఇది. గతంలో వియత్నాంలో అమెరికా సాగించిన దురాక్రమణ మీద పెద్ద ఎత్తున విద్యార్థులు వెల్లడించిన తరువాత ఒక అంతర్జాతీయ సమస్య మీద మరోసారి ఈ పరిణామం సంభవించింది. ఇది కేవలం ఇజ్రాయిల్ తీరునే కాదు దానికి మద్దతుగా ఉన్న అమెరికా మధ్యప్రాచ్య వైఖరిని కూడా వ్యతిరేకించటమే. ★

మేడే మణిపూసలు

కార్మిక హక్కుల మేడే
శ్రామిక పండుగ నేడే
ఎనిమిది గంటల పనికై
ఎర్రని జెండా తోడే !!

శ్రమ జీవులదే త్యాగం
యజమానులదే భోగం
కార్మిక చట్టాలు నేడు
చినుకులు రాలని మేఘం!!

కార్పొరేట్లకీ నేతలు
కొడుతున్నరు తెగ జోతలు
పన్నెండు గంటల పనికి
చట్టం మార్చిన చేతలు !!

రూపం మారిన చట్టం
యజమానులకే చుట్టం
కార్మిక సంక్షేమంతా
అయిపోయె నేలమట్టం !!

కోట్లమంది కార్మికులున్నా
ఐక్యత మాత్రం సున్నా
పిడికిలి ఎత్తకపోతే
బతుకులు మారవురన్నా!!

- వెన్నెల సత్యం
సెల్ : 94400 32210

ఉబెర్ కప్ చివరి లీగ్‌లో ఓటమి

ఛెంగ్డు(చైనా): ఉబెర్ కప్ చివరి లీగ్ మ్యాచ్‌లో భారత మహిళల జట్టు ఆతిథ్య చైనా చేతిలో ఓటమిపాలైంది. ఇప్పటికే రెండు వరుస విజయాలతో క్వార్టర్స్‌కు చేరిన మహిళల జట్టు మంగళవారం జరిగిన గ్రూప్‌-ఎ చివరి లీగ్ మ్యాచ్‌లో చైనా చేతిలో 5-0తో చిత్తుగా ఓడింది. తొలి సింగిల్స్‌లో ఈషారాణి 12-21, 10-21తో టాప్‌సీడ్ చెన్ యుఫీ చేతిలో కేవలం 33 నిమిషాల్లోనే పరాజయాన్ని చవిచూసింది. మహిళల డబుల్స్‌లో ప్రియా-స్మృతి 13-21, 12-21తో, మూడో సింగిల్స్‌లో అన్మోల్ 9-21, 1-4తో వెనుకబడి ఉన్న దశలో గాయంతో మ్యాచ్‌ను వైదొలిగింది. రెండో డబుల్స్‌లో మ్యాచ్‌లో సిమ్రన్‌-రితిక 9-21, 10-21తో లీ-షెంగ్‌-టాన్ నింగ్ చేతిలో ఓటమిపాలవ్వగా.. చివరి సింగిల్స్ మ్యాచ్‌లో తాన్వీ శర్మ 7-21, 16-21తో వాంగ్ ఝి చేతిలో ఓడింది. దీంతో భారత్ గ్రూప్‌-ఎ నుంచి 2వ స్థానంలో నిలిచి క్వార్టర్‌ఫైనల్లోకి ప్రవేశించింది. ఇక థామస్‌కప్‌లో పురుషుల జట్టు గ్రూప్‌-సిలో మూడో, చివరి లీగ్‌లో పటిష్ట ఇండోనేషియాతో బుధవారం(మే 1న) తలపడనుంది.

సింధుకు పారిస్ ఒలింపిక్స్ బెర్త్

- ప్రణయ్, లక్ష్యసేన్‌తో సహా ఏడుగురి కూడా..
- బిడబ్ల్యుఎఫ్ ర్యాంకింగ్స్ విడుదల

హైదరాబాద్: ఒలింపిక్స్‌కు పివి సింధు వరుసగా మూడోసారి అర్హత సాధించింది. బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్(బిడబ్ల్యుఎఫ్) మంగళవారం ప్రకటించింది. బిడబ్ల్యుఎఫ్ తాజాగా ప్రకటించిన టాప్‌-16లోపు ర్యాంకర్లందరూ నేరుగా ఒలింపిక్స్‌లో ఆడేందుకు అర్హులు. ఈ క్రమంలో మహిళల సింగిల్స్‌లో పివి సింధు(12వ ర్యాంక్) పారిస్ ఒలింపిక్ బెర్త్ దక్కించుకుంది. దీంతో వరుసగా మూడోసారి ఒలింపిక్స్ బరిలో పివి సింధు నిలిచినట్లయ్యింది. సింధు తొలిసారి 2016 రియో ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించగా.. 2021 టోక్యో ఒలింపిక్స్‌లో ఏకంగా రజత పతకంతో సత్తా చాటిన విషయం తెలిసిందే. ఇక పురుషుల సింగిల్స్‌లో హెచ్‌ఎస్ ప్రణయ్ రాయ్(9వ ర్యాంక్), లక్ష్యసేన్(13వ ర్యాంక్)లో నిలిచి నేరుగా ఒలింపిక్ బెర్త్ దక్కించుకున్నారు. అలాగే మహిళల డబుల్స్‌లో అశ్విని పొన్నప్ప-తానీషా క్రాస్టో(13వ ర్యాంక్), పురుషుల డబుల్స్‌లో సాత్విక్‌-చిరాగ్(2వ ర్యాంక్)లకు పారిస్ ఒలింపిక్స్ బెర్త్‌లు దక్కాయి. నిబంధనల ప్రకారం ఒక దేశం నుంచి ఏ విభాగంలోనైనా ఒలింపిక్స్‌లో ఆడేందుకు ఇరువురికి మాత్రమే అవకాశం ఉంది.

భారత నేవీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన అడ్మిరల్ త్రిపాఠి

న్యూఢిల్లీ : భారత నావికాదళం చీఫ్‌గా అడ్మిరల్ దినేష్ కె. త్రిపాఠి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. నేవీ చీఫ్‌గా 40 ఏళ్లకు పైగా సేవలందించిన అడ్మిరల్ ఆర్.హరికుమార్ పదవీవిరమణ చేసిన సంగతి తెలిసిందే. సముద్ర ప్రాంతాల్లో ఇప్పటికే ఉన్న, భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లు,, ఎదురయ్యే ప్రతికూలతలను శాంతియుతంగా అరికట్టడానికి, కాని పక్షంలో యుద్ధాన్ని గెలవడానికి అవసరమైన కార్యాచరణతో నావికా దళం సిద్ధంగా ఉండాలని సూచించారు. ఆత్మనిర్భర భారత్ దిశగా భారత నావికాదళం చేస్తున్న ప్రయత్నాలను బలోపేతం చేస్తానని, వికసిత్ భారత్ ద్వారా నూతన సాంకేతికతలు, వికసిత్ భారత్ కోసం నూతన అన్వేషణలతో నేవీని దేశ అభివృద్ధిలో మూలస్తంభంగా మార్చేలా చేస్తానని అన్నారు. నేవీలో మానవ వనరులను అంటే పురుషులు, మహిళల నైపుణ్యాలను పెంచేందుకు, వారికి అత్యుత్తమ ఆయుధాలు అందించేందుకు, శిక్షణ, వృత్తిపరమైన వాతావరణం, పరిపాలనాపరమైన మద్దతును అందించడానికి తాను ప్రాధాన్యతనిస్తానని అన్నారు.

రిజర్వేషన్లపై కపటప్రేమ!

- కాంట్రాక్ట్ నియామకాలతో రిజర్వేషన్లకు తూట్లు
- కులగణనకూ అడ్డుపుల్లలు
- ఆది నుంచీ బిజెపికి చిన్నచూపే

న్యూఢిల్లీ : అణగారిన, అట్టడుగు వర్గాల ప్రజల రిజర్వేషన్లపై బిజెపి కపట ప్రేమ చూపుతోంది. అంతర్గత వర్గీకరణల ఊసే ఎత్తడం లేదు. ఉద్యోగాలను కాంట్రాక్ట్ పద్ధతిన భర్తీ చేస్తూ రిజర్వేషన్ విధానానికి తూట్లు పొడుస్తోంది. తొలి నుంచీ బిజెపి రిజర్వేషన్లకు వ్యతిరేకమే. రిజర్వేషన్ల అమలుకు శాస్త్రీయ పద్ధతిగా భావిస్తున్న కులగణనకు కూడా కమలదళం 'నో' అంటోంది.

చెప్పిందేమిటి?

సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తానని బిజెపి దేశ ప్రజలకు హామీ ఇచ్చింది. సమాజంలో అట్టడుగు వర్గాల వారికి అధిక ప్రాధాన్యత ఇస్తానని తెలిపింది. రిజర్వేషన్లలో వర్గీకరణను అమలు చేస్తామని చెప్పింది. వీటిలో ఏ ఒక్క వాగ్దానాన్నీ ఆ పార్టీ నిలుపుకోలేదు.

అందరికీ న్యాయం ఒట్టి మాటే

రిజర్వేషన్ల కోసం దేశంలోని వివిధ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళనలు జరిపారు. అనేక వర్గాల వారు అంతర్గత వర్గీకరణకు పట్టుబట్టారు. అందరికీ న్యాయం చేస్తామంటూ ఎన్నికలకు ముందు తప్పుడు హామీలు ఇవ్వడం, అవసరం తీరిన తర్వాత వాటిని విస్మరించడం బిజెపికి అలవాటుగా మారింది. వర్గీకరణ కోసం రాజ్యాంగంలోని సెక్షన్ 341/3ని సవరించాల్సి ఉంది. ఈ డిమాండ్ అనేక సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్నప్పటికీ కనీసం చర్చకు కూడా నోచుకోలేదు. వెనుకబడిన కులాలు, దళితులు, గిరిజనులు, ఇతర అణగారిన వర్గాల వారికి రిజర్వేషన్లు కల్పిస్తే 50% గరిష్ట పరిమితిని తొలగించాల్సి ఉంటుంది. బిజెపి ప్రభుత్వం దీనిపై ఒక్క మాట కూడా మాట్లాడడం లేదు.

అన్నీ కాంట్రాక్ట్ నియామకాలే

ఖాళీగా ఉన్న ప్రభుత్వ పోస్టులను భర్తీ చేయకుండా ఖాళీగా ఉంచేస్తూ... మోడీ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తోంది. ప్రభుత్వ విభాగాలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగులను నియమించుకుంటోంది. తద్వారా రిజర్వేషన్లు అనే పదానికి అర్థమే లేకుండా చేస్తోంది.

కులాల మధ్య చిచ్చు రేపి...

రిజర్వేషన్ల పేరుతో వివిధ వర్గాల వారు పరస్పరం దూషించుకుంటూ వీధుల్లో ఘర్షణలకు దిగడం పరిపాటిగా మారింది. దీనికి కారణం పాలకులే. వివిధ కులాలు, వర్గాల మధ్య రిజర్వేషన్ మంటలు రేపి, వాటితో చలి కాచుకుంటున్నారు. చివరికి ఎవరికీ ఏమీ ఇవ్వరు. ప్రతి వారూ వంచనకు గురవుతున్నారు.

కులగణనకు ససేమిరా

అట్టడుగు వర్గాల ప్రజలకు న్యాయం చేకూర్చాలన్న ఉద్దేశంతో బీహార్‌లో నిర్వహించిన కులగణనను అంగీకరించేందుకు బిజెపి నిరాకరించింది. కొత్తగా కులగణన చేపట్టేందుకు వారు సుముఖంగా లేరు. సమగ్ర కులగణన చేపడితే జన సంఖ్య ఎంతో కచ్చితంగా అంచనా వేయవచ్చు. ప్రతి కులం వారి సామాజిక, ఆర్థిక ప్రతిపత్తిని తెలుసుకోవచ్చు. దీనివల్ల సరైన రిజర్వేషన్ విధానాన్ని రూపొందించుకోవచ్చు. అయితే ఈ శాస్త్రీయ విధానాన్ని బిజెపి అంగీకరించలేదు.

అడగకపోయినా ఇచ్చేశారు

ఆర్థికంగా వెనుకబడిన తరగతుల పేరుతో బ్రాహ్మణులు సహా అగ్రవర్ణాలు రిజర్వేషన్లు కోరకపోయినప్పటికీ బిజెపి ప్రభుత్వం ఆ వర్గానికి కొత్తగా వాటిని కల్పించింది. దేశ జనాభాలో కేవలం 4%గా ఉన్న వర్గానికి 10% రిజర్వేషన్లు ఇచ్చింది. ఈ రిజర్వేషన్లు అమలు చేయడానికి ముందు వాటిపై కనీసం చర్చ జరపలేదు. ఎలాంటి అధ్యయనం నిర్వహించలేదు. కార్యనిర్వాహక ఆదేశాల ద్వారా నేరుగా రిజర్వేషన్లను అమలు చేశారు. ఆశ్చర్యకరమైన విషయమేమంటే ప్రస్తుతం అమలులో ఉన్న 50% గరిష్ట పరిమితి ఈ రిజర్వేషన్లకు అడ్డంకి కాలేదు. ఇతర వర్గాలు రిజర్వేషన్ల కోసం ఆందోళన, పోరాటం చేస్తుంటే ఈ వర్గానికి అడగకపోయినా ఇచ్చేశారు.

ఆది నుండి వ్యతిరేకమే

బిజెపిని ఆర్‌ఎస్‌ఎస్ రాజకీయాలు శాసిస్తున్నాయి. ఆర్‌ఎస్‌ఎస్ మౌలికంగా బ్రాహ్మణీయ సంస్థ. అందుకే అది మొదటి నుండీ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తోంది. వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కల్పించాలన్న మండల్ కమిషన్ సిఫార్సును ఆమోదించినప్పుడు కూడా ఎబివిపి, విహెచ్‌పి వంటి సంస్థల నుండి వ్యతిరేకత వ్యక్తమైంది.

మోసపూరిత ఎత్తుగడ

మాదిగలు, బంజారాలు, కర్ణాటకలోని బోవిస్‌లకు రిజర్వేషన్లు పెంచుతామని, ఆదివాసీలకు రిజర్వేషన్లు ఇస్తామని బిజెపి హామీ ఇచ్చింది. ఇది ఆయా వర్గాల వారిని వంచించి వారి ఓట్లు దండుకునేందుకు బిజెపి వేసిన మోసపూరిత ఎత్తుగడ మాత్రమే. సామాజిక వాస్తవాలు, సమానత్వం, న్యాయం అనే మాటలను అది ఎంతమాత్రం పట్టించుకోదు.

బాబా రామ్‌దేవ్ అన్ని హద్దులు దాటారు

- ఐఎంఎ అధ్యక్షుడు అశోకన్

న్యూఢిల్లీ : కోవిడ్ వ్యాధిని నిర్మూలిస్తానని చెబుతూ అదే సమయంలో ఆధునిక వైద్యాన్ని పనికిమాలినదిగా, దివాళా తీసిన శాస్త్రం అని అవమానించడం ద్వారా బాబా రామ్‌దేవ్ అన్ని హద్దులు మీరారని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) అధ్యక్షుడు డాక్టర్ ఆర్‌వి అశోకన్ విమర్శించారు.. కోవిడ్ వాక్సినేషన్ కార్యక్రమంపైన, ఆధునిక వైద్య విధానంపైన తప్పుడు ఆరోపణలు చేసి, సైన్స్ ప్రతిష్టను దెబ్బతీశారంటూ రామ్‌దేవ్‌పై ఐఎంఎ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. సుప్రీం కోర్టు రామ్‌దేవ్ చేత, ఆయన ఆధ్వర్యంలోని పతంజలి ఆయుర్వేద్ కంపెనీ చేత జాతికి క్షమాపణలు చెప్పించి, వారిని గట్టిగా చీవాట్లు పెట్టిన తరువాత ఐఎంఎ ఈ అంశంపై మొదటిసారి స్పందించింది.

సమాజంలో పలుకుబడి కలిగిన, రాజకీయ సంబంధాలు ఉన్న రామ్‌దేవ్, ఆయన అధీనంలోని పతంజలి సంస్థ ఉత్పత్తి చేసిన కొరోనిల్ ట్యాబ్లెట్ గురించి తప్పుడు వ్యాపార ప్రకటన ఇవ్వడం జాతికి ద్రోహం చేయడమేనని అన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ దీనిని అనుమతించిందని పచ్చి అబద్ధాలు చెప్పారని అశోకన్ అన్నారు. రామ్‌దేవ్ ప్రకటన 2022లో డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమిడీస్ (అభ్యంతరకర ప్రకటనలు) చట్టానికి పూర్తి విరుద్ధమని అందుకే ఆయనపై కేసు పెట్టామని అన్నారు. రెండు మూడు సంవత్సరాల పాటు తీవ్రంగా శ్రమించిన తర్వాత సుప్రీంకోర్టు ఈ విధంగా స్పందించిందని అన్నారు. అసోసియేషన్ లోపలి నుండి కానీ, బయట నుండి కానీ తమకు ఎలాంటి ఒత్తిడి రాలేదని తెలిపారు. సోషల్ మీడియా నుంచి అవమానాలు ఎదురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. జరుగుతున్నది ఏమిటో వారికి తెలియకపోవడమే దీనికి కారణమని అన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చే తుది తీర్పు కోసం ఎదురు చూస్తున్నామని ఆయన చెప్పారు. తాము సంతృప్తి చెందామా లేదా అనేది తీర్పుపై ఆధారపడి ఉంటుందని అన్నారు. రామ్‌దేవ్ చెప్పిన క్షమాపణ గురించి తాము ఆలోచించడం లేదని, ఆధునిక వైద్యాన్ని అవమానించడం ద్వారా ఆయన గీత దాటారా? లేదా? అన్నది కోర్టు నిర్ణయించాల్సి ఉంటుందని అశోకన్ తెలిపారు.

సిసోడియాకు బెయిల్ నిరాకరణ

న్యూఢిల్లీ : ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి, ఆప్ నాయకులు మనీష్ సిసోడియా బెయిల్ పిటీషన్‌ను ఢిల్లీ కోర్టు మంగళవారం తిరస్కరించింది. సిబిఐ, ఇడి నమోదు చేసిన అవినీతి, మనీలాండరింగ్ కేసుల్లో మనీష్ సిసోడియాకు ప్రత్యేక జడ్జి కావేరీ బవేజా బెయిల్‌ను తిరస్కరించారు. ప్రస్తుత సమయంలో బెయిల్ ఇవ్వడం సాధ్యం కాదని చెప్పారు. సిటీ కోర్టు ఆదేశాలకు వ్యతిరేకంగా హైకోర్టుకు వెళతామని ఆప్ నాయకులు తెలిపారు. మద్యం పాలసీ కేసులో గత ఏడాది ఫిబ్రవరి 26న సిసోడియాను సిబిఐ అరెస్టు చేసింది. మనీలాండరింగ్ కేసులో గత ఏడాది మార్చి 9న ఇడి అరెస్టు చేసింది. ఈ రెండు కేసుల్లో బెయిల్ కోసం సిసోడియా పిటీషన్ వేశారు. గత ఏడాది ఫిబ్రవరి 28న మంత్రి పదవికి సిసోడియా రాజీనామా చేశారు.

రారెత్తిస్తున్న ఎండలు

- 41 డిగ్రీలకు పైగా పగటి ఉష్ణోగ్రతలు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఎండలు రారెత్తిస్తున్నాయి. జిల్లాలో 41 డిగ్రీలకు పైగా పగటి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో ప్రజలు విలవిల్లాడుతున్నారు. రోజు రోజుకూ పెరుగుతున్న వేడి, వడగాల్పులతో బెంబేలెత్తుతున్నారు. ఉదయం 8 గంటల నుంచే భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. సాయంత్రం 8 గంటలు దాటినా వేడి తగ్గడం లేదు. మధ్యాహ్న సమయంలో వడగాల్పులు వీస్తున్నాయి. మంగళవారం జిల్లాలో సరాసరి 41 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు కావడం ఆందోళనకు గురి.చేస్తోంది. వేడి, ఉక్కపోత భరించలేక ప్రజలు విలవిల్లాడుతున్నారు.

బయట అడుగుపెట్టాలంటే...

ఎండలకు బయటకు వెళ్ల డానికి జనం తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే బయటకు వస్తున్నారు. మధ్యా హ్నం సమయంలో వీధులన్నీ బోసిపో తున్నాయి. ప్రధాన సెంటర్లలో కర్ఫ్యూ వాతావరణం నెలకొంటోంది. ఎండల బారి నుంచి రక్షణ పొందాలంటే అవసర మైన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. రానున్న రోజుల్లో ఎండలు మరింత ఉగ్రరూపం దాల్చే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. పచ్చగా కళకళలాగే ఈ జిల్లాలో భిన్న వాతావరణం ఉంటోంది. పచ్చని పంటపొలాలు ఉన్న చోట సైతం భానుడు భగ్గుమంటున్నాడు. కాకినాడ రూరల్, పెద్దాపురం, సామర్లకోట వంటి ప్రాంతాల్లో పరిశ్రమలు పెద్ద ఎత్తున ఉండడంతో వాతావరణంలో కాలుష్యం అధికమవ్వడంతో మరింత వేడి పెరిగింది.

ఉపాధి కూలీల వెతలు..

ఎండ వేడిమిని తట్టుకోలేక ఉపాధి కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.పని ప్రదేశంలో అధికారులు సరైన సౌకర్యాలు కల్పించకపోవడంతో కూలీలు ఎండబారిన పడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

అనంతనాగ్-రాజౌరి ఎన్నిక 25కి వాయిదా

- ఇసి వెల్లడి

న్యూఢిల్లీ: భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) అనంత్‌నాగ్‌-రాజౌరీ స్థానానికి మే 7 నుంచి మే 25 వరకు వాయిదా వేస్తున్నట్లు మంగళవారం ప్రకటించింది. కంద్ర పాలిత ప్రాంతం జమ్మూ, కాశ్మీర్‌లో ఎన్నికలను రీషెడ్యూల్ చేయాలని కోరుతూ బిజెపి, మరికొన్ని రాజకీయ పార్టీల నుండి ఒత్తిళ్లు వచ్చిన నేపథ్యంలో ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకుంది. అనంతనాగ్‌-రాజౌరి ఎన్నికల తేదీల రీషెడ్యూల్ గురించి ఎన్నికల సంఘం కార్యదర్శి సంజీవ్ కుమార్ ప్రసాద్ మంగళవారం నాడు ఇక్కడ వెల్లడించారు. పిడిపి అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ, అనంత్‌నాగ్‌-రజౌరీ నుంచి పోటీ చేసిన ఎన్‌సి వైస్ ప్రెసిడెంట్ ఒమర్ అబ్దుల్లా ఎన్నికలను వాయిదా వేయవద్దని ఇసిఐని కోరారు.

భరోసా లేని బతుకులు

- కార్మికులకు తప్పని వ్యధలు
- నేడు ప్రపంచ కార్మిక దినోత్సవం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఉమ్మడి కర్నూలు జిల్లాలో లక్షల్లో కార్మికులు ఉన్నా వారి బతుకులకు మాత్రం భరోసా లేదు. రోజూ కార్మికులకు వ్యధలు తప్పడం లేదు. నేడు కార్మిక దినోత్సవం సందర్భంగా జిల్లాలోని కార్మికులపై ప్రజాశక్తి కథనం..

కర్నూలు జిల్లా అవుకు మండలంలో 6 వేలకు పైగా గనుల్లో పని చేసే కార్మికులున్నారు. ఈ మూడు గ్రామాల పరిధిలో 250 పైగా గనులున్నాయి. ఇందులో పనిచేసే కార్మికులు ఎస్‌సి, బిసి మైనార్టీలే అధికంగా వున్నారు. ఒకరకం కార్మికులు గనుల్లో పని చేస్తే మరో రకం కార్మికులు బండల డిపోలో పనిచేస్తారు. గనుల యజమానులు ఈ కార్మకులకు ముందే కొంత సొమ్ము అప్పుగా ఇచ్చి పనిలోకి తీసుకుంటారు. అప్పు కొద్ది కొద్దిగా చెల్లిస్తూ మిగతా డబ్బులతో కుటుంబాన్ని పోషించుకోవాలి. బండలు ఒక ట్రాక్టర్ లోడింగ్ అన్‌లోడింగ్ కలుపుకొని నాల్గువందలిస్తారు. రెండోరకం కార్మికులు బండల డిపోలలో పనిచేస్తారు. వీరు డిపోలోని బండలను సైజులుగా విడగొడ్తారు. వీరికి పొద్దంత పనిచేస్తే రూ.200 నుండి రూ.300 వరకు కూలీ వుంటుంది. వీరిలో ఏ కార్మికుడికి ఎటువంటి ప్రమాదం జరిగినా బీమా ఉండదు.

బేతంచర్ల నాపరాతి గని కార్మికులు

బేతంచర్లలో 26 నాపరాతి గనులున్నాయి. మూడు రకాల కార్మికులున్నారు. గనుల్లో పని చేసే కార్మికులు, లోడింగ్ అన్‌లోడింగ్ కార్మికులు, బండలను పాలీష్ చేసే కార్మికులు. పాలీష్‌బండలను కట్టింగ్ చేసేందుకు రూ.200 ఇస్తారు. మహిళా కార్మికులు లోడింగ్‌లో పాల్గొంటే రూ. 120 రూపాయలిస్తారు. బేతంచర్లలో 600 బండల పాలీషింగ్ ఫ్యాక్టరీలున్నాయి. గనుల మీద ఫ్యాక్టరీల మీద బతికే కార్మికులకు క్రమేపి జీవనాధారం లేక వలసకెళ్లిన పరిస్థితి కనిపిస్తుంది. గని కార్మకులకు సొంత ఇళ్ళు కూడాలేవు. అద్దె ఇళ్ళల్లోనే ఎక్కువగా నివాసం వుంటున్నారు. గనుల్లోను ప్రమాదాలు జరిగితే వైద్య సదుపాయం లేదు. ఈ నాపరాతి గనుల్లో సుమారుగా అన్ని రకాల కార్మికులు కలుపుకొని పది నుండి 15 వేల మంది ఉంటారు. లోడింగ్ అన్ లోడింగ్ కార్మికులకు ఎక్కువగా ప్రమాదాలు అధికంగా జరుగు తుంటాయి. ఇక్కడ పనిచేసే కార్మికులకు కనీసం గుర్తింపు కార్డులు కూడా లేవు.

కర్నూలు ఆటో కార్మికులు

వీరిలో చదువులేని ఆటో కార్మికులు, చదువకున్న ఆటో కార్మికులు, సాధారణ ఆటో కార్మికులుగా మూడు రకాలుగా ఉన్నారు. చదువులేని ఆటో కార్మికులు సొంత ఆటోలు కూడా లేక రోజుకు రూ.200 అద్దె చెల్లించి ఆటోలు బాడుగకు తీసుకుని జీవనం చేసే ఆటో కార్మికులు. వీరు ఎక్కువగా నిరక్ష్యరాస్యులు. ఉద్యోగాలు రాక నిరుద్యోగ సమస్యతో ఆటో కార్మికులుగా మారినవారు కూడా ఉన్నారు. ఈ వర్గంలో బి.టెక్, ఎంటెక్ తో పాటు ఎన్నో ప్రొఫెషనల్ డిగ్రీలు చదివినవారున్నారు. చదివినా ఎటువంటి అవకాశాలు లేనివారున్నారు. అనేక పోటీ పరీక్షలకు పగలు కోచింగ్‌ల చుట్టూ రాత్రి బతుకుకోసం ఫీజుల కోసం ఆటోలు నడిపే వారున్నారు. కర్నూలు నగర వాసులకంటే వేరే ప్రాంతాల నుండి వచ్చిన వారే అధికం. వీరి సంపాదన అన్నీ పోను రోజుకు రూ.500 నుండి రూ.600. సాధారణ ఆటోకార్మికులు ఆటోనే కుటుంబానికి ప్రధాన ఆదాయ వనరుగా వుంటుంది. వీరిలో సొంత ఆటోలున్నవారు. బాడుగ ఆటోలున్నవారు ఉన్నారు. చిన్న ఆటో రూ.200 బాడుగ, పెద్ద ఆటోకు రూ.600 బాడుగ. టాటా ఏస్ రూ.800 బాడుగకు లభిస్తాయి.వీరు కార్మకసంఘాల్లో సభ్యులుగా ఉన్నవారు అధికంగా ఉన్నారు. వీరు ప్రమాదానికి గురైనప్పుడు, పోలీసు కేసుల సందర్భాలలో కార్మిక సంఘాల మధ్యవర్తిత్వంతో సమస్యలను పరిష్కరించుకుంటారు. నగరంలో ఆటోలసంఖ్య గణనీయంగా రోజు రోజుకు పెరగడం మూలంగా డిమాండ్ తగ్గంది. లింక్ రూ.20 కొనసాగుతుండగా కొంత మంది లింక్‌తో ప్రమేయం లేకుండా ఆటోలను నడుపుతూ ఎంతో కొంత ఆదాయం సరే నన్న చందాగా ఆటోలు నడుపుతున్నారు. ప్రమాద బీమా సౌకర్యం లాంటివి వీరికి లేవు. వీరిలో గుర్తింపు కార్డులు లేని వారు చాలా మంది వున్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చి స్థిర పడ్డవారు, పంటలు పండక, గ్రామాల్లో వ్యవసాయ పనుల్లేక నగరానికొచ్చి ఆటో కార్మికులైన వారున్నారు. వీరిలో అధికంగా పది లేదా అంతకంటే లోపు తరగతి చదువుకున్నవారు అధికంగా ఉన్నారు. 90శాతం మందికి సొంత ఇళ్ళు లేవు.

అనంతలో రూ.1.99 కోట్ల నగదు స్వాధీనం

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురంలో భారీగా నగదు పట్టుబడింది. అనంతపురం నగరంలోని విద్యుత్ నగర్ సర్కిల్లో రెండవ పట్టణ పోలీసులు మంగళవారం ఉదయం వాహనాల తనిఖీ చేపట్టారు. ఎపి 39 ఆర్‌క్యూ 0999 నెంబర్ గల ఫార్చ్యూనర్ కారును తనిఖీ చేయగా అందులో రెండు బ్యాగుల్లో ఉంచిన రూ.1,99,97,500 నగదును గుర్తించారు. ఇందుకు సంబంధించి ఎలాంటి ఆధారాలూ లేకపోవడంతో పోలీసులు దానిని సీజ్ చేశారు.

బహిరంగ ప్రకటన

(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016 లోని సెక్షన్ 102 క్రింద & ఐబిబిఐలోని రెగ్యులేషన్ 7(1)క్రింద)
(ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రొసెస్ ఫర్ పర్సనల్ గ్యారంటర్స్ టు కార్పొరేట్ డేటార్స్) రెగ్యులేషన్స్, 2019)

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా **మెసర్స్ సెగ్నో సెరామిక్స్ ప్రైవేట్ లిమిటెడ్** కు పొడగించిన వ్యక్తిగత హామీదారు విషయంలో **సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**చే దాఖలుచేసిన ఐబిసిలోని సెక్షన్ 95 క్రింద అర్డర్ సిపి (ఐబి) నెం.12/95/ఎఎంఆర్/2022 ఆధారంగా 23.04.2024న మరియు సర్టిఫైడ్ కాపీ 29.04.2024న అందుబాటులో కలదు **శ్రీ.కంచర్ల మోహన్ రావు,** నివాసం గుంటూరు వారికి వ్యతిరేకంగా ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రొసెస్ ప్రారంభమైనదిగా కోడ్ యొక్క సెక్షన్ 95 క్రింద ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రొసెస్ విషయంలో గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ ఆదేశించింది.

శ్రీ.కంచర్ల మోహన్ రావు యొక్క రుణదాతలను వారి క్లెయింలను రుజువును 'రెగ్యులేషన్‌లోని ఫారం-బి లో రిజొల్యూషన్ ప్రొఫెషనల్, అతని చిరునామా: ఫ్లాట్ నెం.501, రాజ్యలక్ష్మి హీవెన్స్, రోడ్ నెం.3, అశోక్‌నగర్, ఏలూరు-534002 (ఆం.ప్ర)వారికి 22.05.2024న లేదా ముందుగా దాఖలుచేయాలి.

రుణదాతలు వారి క్లెయింలను ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ద్వారా లేదా కొరియర్, స్పీడ్ పోస్టు లేదా రిజిష్టర్డు లెటర్ ద్వారా దాఖలుచేయాలి.

క్ర.సం.	వ్యక్తిగత హామీదారు శ్రీ.కంచర్ల మోహన్ రావు యొక్క వివరాలు	
1.	వ్యక్తిగత హామీదారు పేరు	శ్రీ కంచర్ల మోహన్‌రావు
2.	వ్యక్తిగత హామీదార్ చిరునామా	ఫ్లాట్‌నెం.301, డిజె రత్నం టవర్స్, 6/13, బ్రాడిపేట్, గుంటూరు-522002
3.	వ్యక్తిగత హామీదారుకుకు సంబంధించి ఇన్సాల్వెన్సీ ప్రారంభ తేది	23/04/2024
4.	వ్యక్తిగత ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రొసెస్ యొక్క ముగింపు అంచనా తేది	23/10/2024
5.	క్లెయింలు దాఖలుచేయుటకు చివరి తేది	22/05/2024
	రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వివరాలు	
6.	రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరిస్తున్న ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్ వారి పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	పేరు: పి వి ఎస్ కలికి మూర్తి Reg. No.:IBBI/IPA-003/IP-N00367/2021-2022/13871
7.	బోర్డులో నమోదు చేసినట్లు రిజొల్యూషన్ ప్రొఫెషనల్ పేరు మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం.501, రాజ్యలక్ష్మి హీవెన్స్, రోడ్ నెం.3, అశోక్‌నగర్, ఏలూరు-534002 (ఆం.ప్ర) Email: pvskmurthy@yahoo.com
8.	రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌తో సంప్రదింపులకు వాపయోగించబడు చిరునామా & ఇ-మెయిల్	ఫ్లాట్ నెం.501, రాజ్యలక్ష్మి హీవెన్స్, రోడ్ నెం.3, అశోక్‌నగర్, ఏలూరు-534002 (ఆం.ప్ర) Email: pg.segnoceramics@gmail.com

గమనిక: ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియు ఏదేని ఇతర వర్తించు చట్టాల యొక్క నియమాలను అనుసరించి తప్పుడు లేదా తప్పుత్రోవ పట్టించు క్లెయిం దాఖలుచేయుట జరిమానాలు విధించబడతాయి లేదా జైలు శిక్షకు దారితీయును.

తేది: 01-05-2024
ప్రదేశం: ఏలూరు

పివిఎస్ కలికి మూర్తి
రిజల్యూషన్ ప్రొఫెషనల్

IDBI BANK

IDBI BANK LIMITED,
Vijayawada Branch D NO.27-37-20,
Sambhav Enclave, Rajagopalchari Street,
Governerpeta Vijayawada-520002.

అనుబంధం-4 రూల్ 8(1))
స్వాధీనతా ప్రకటన
(స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు **ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అదీకృత అధికారిగా,సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా డిమాండ్ నోటీసులో పేర్కొనబడిన మొత్తం **రూ.19,50,395.75 (రూపాయలు పందొమ్మిది లక్షల యాభైవేల మూడువందలల తొంభైఐదు & డెబ్బైఐదు పైసలు మాత్రమే)**లను తిరిగిచెల్లింపవలసిందిగా రుణగ్రహీత: **శ్రీ డి.పవన్ కుమార్ తండ్రి లేట్ శ్రీ డి.సంజీవ కుమార్** వారిని కోరుతూ **తేది.23.03.2023నాటి డిమాండ్ నోటీసులు** జారీచేశారు.

రుణగ్రహీత మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందియున్న కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారులు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవగల చట్టంలోని సెక్షన్ 13 యొక్క వాప-సెక్షన్(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **26 ఏప్రిల్, 2024**న స్వాధీనంలోకి తీసుకున్నారు.

ప్రధానంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తులతో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తులతో లావాదేవీలు జరుపదలచిన వారు **ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్** వారికి బాకీ మొత్తాలు 11.03.2024 నాటికి **రూ.18,84,487.75 (రూపాయలు పద్దెనిమిది లక్షల ఎనభైనాలుగువేల నాలుగువందల ఎనభైఏడు & డెబ్బైఐదు పైసలు మాత్రమే)** ప్లస్ దానిపై వడ్డీని చెల్లించుటకు లోబడి వాంటుంది.

సెక్యూర్డు ఆస్తుల విమోచనానికి అందుబాటులోన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క వాప-సెక్షన్ (8) నియమాలను అనుసరించి రుణగ్రహీత శ్రద్ధను ఆహ్వానిస్తున్నారు.

స్థిరాస్తి వివరణ:

తనఖా పెట్టబడిన ఆస్తులు: (ఆస్తుల యజమాని మరియు తాకట్టుదారు లేట్ శ్రీ డి.సంజీవకుమార్, 07.10.2019న రిజిష్టర్డుగల పత్రంనెం.11405/2019 ఆధారంగా ఐడిబిఐ బ్యాంక్ పేరున టైటిల్ డీడ్ డిపాజిట్ యొక్క రిజిస్టర్డ్ మెమోరాండం ప్రకారం, మరియు 06.01.2016న రిజిస్టర్డుగల పత్రం నెం.119/2006 ఆధారంగా లేట్ శ్రీ డి.సంజీవ వామార్ తండ్రి డి కోటయ్య వారిపేరునగల రిజిష్టర్డు సేల్ డీడ్ ప్రకారం).

సుందరయ్య నగర్, పాయకాపురం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కృష్ణా జిల్లా గాంధీనగర్‌లోని ఆర్‌ఎస్ నెం.42- 43-47పి కలిగిన స్థలంపై నిర్మించిన 72చ.గ.ల విస్తీర్ణపు స్థలంతో 1వ అంతస్తులోని 393చ.అ.లు మరియు గ్రౌండ్ ఫ్లోర్‌లోని 393చ.అ.ల ప్లింత్ ఏరియాతో అసెస్ట్ నెం.1073153982, బ్లాక్ నెం.8, ప్లాట్ నెం.16, ఆర్‌ఎస్ నెం.42, 43పి,47పి, డోర్ నెం.77-153-6లోని నివాసిత ఇంటి మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం:917 ఆస్తి, పడమర: ప్లాట్ నెం:915 ఆస్తి, ఉత్తరం:ప్లాట్ నెం:903 ఆస్తి, దక్షిణం: మున్సిపల్ రోడ్. దానిపై ఉన్న అన్ని నిర్మాణాలు మరియు భూమికి అనుసంధానించబడిన అన్ని వస్తువులు లేదా భూమికి అనుసంధానించబడిన దేనికైనా శాశ్వతంగా కట్టుబడి ఉంటాయి.

తేది: 01-05-2024
ప్రదేశం: విజయవాడ

అధీకృత అధికారి,
ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్

Mahindra రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : సాధన హౌస్, 4వ అంతస్తు, మహీంద్ర టవర్స్, పి కె కుర్నేచౌక్, ఒర్లి, ముంబై, మహారాష్ట్ర-400 018.
రీజినల్ కార్యాలయం : హౌ.నం.54-1/2డి, 4వ అంతస్తు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటెరినరీ కాలనీ, గుణదల, ఎన్.హెచ్- 5వ రోడ్డు, విజయవాడ-520008.

స్థిరాస్తి అమ్మకం కం వేలం కొరకు పబ్లిక్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 (ఇకపై "సర్ఫేసీ యాక్ట్" గా సూచించబడతాయి) మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (ఇకపై "రూల్స్" గా సూచించబడతాయి) యొక్క రూల్ 8 మరియు 9 యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి అందించబడిన అధికారాలను వినియోగించుకుంటూ సెక్యూర్డ్ డెబ్ట్‌ను రికవరీ చేసే ఉద్దేశ్యంతో, సురక్షిత రుణదాత మెసెర్స్. మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి (ఇకపై "ఎమ్‌ఆర్‌హెచ్‌ఎఫ్‌ఎల్" అని సూచిస్తారు) సురక్షిత ఆస్తిని (స్థిరాస్తి) విక్రయించాలని నిర్ణయించారు, సర్ఫేసీ యాక్ట్, సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి భౌతిక స్వాధీనం చేసుకొని, "ఎక్కడ ఉన్నదో ఆధారం", మరియు "ఏది ఆధారం అయితే" క్రింద వివరించబడింది మరియు ప్రజలు మరియు సంబంధిత రుణగ్రహీతలు/తాకట్టుదారులు, వారి ప్రతినిధులతో సహా సంబంధిత అందరూ, దీని కోసం వివరాలు ఇక్కడ అందించబడ్డాయి.

ఒప్పందం నం./ఫినోన్ నం. రుణగ్రహీతలు/హామీదారులు/ మరియు చిరునామా	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్థిరాస్తి వివరణ	రిజర్వు ధర / ఇఎమ్‌డి / బిడ్ ఇంక్రీస్ మొత్తం	ఆస్తి తనిఖీ తేది మరియు సమయం	వేలం తేది మరియు సమయం మరియు ప్రదేశం
XSEMVJW00474243 /557754 1. శ్రీ. అనిల్ చాంద్ లింగతోటి, తండ్రి. ప్రకాశరావు, డో.నం.7-84/ఎ, మణికొండ గ్రామం, ఆర్‌సిఎమ్ చర్చి మరియు ఆర్‌సిఎమ్ ప్రైమరీ స్కూల్ రోడ్డు, వుంగుటూరు మండలం, కృష్ణాజిల్లా, ఎపి-521260 2. శ్రీ.కమల కుమారి లింగతోటి, డో.నం.7-84/ఎ, మణికొండ గ్రామం, ఆర్‌సిఎమ్ చర్చి మరియు ఆర్‌సిఎమ్ ప్రైమరీ స్కూల్ రోడ్డు, వుంగుటూరు మండలం, కృష్ణాజిల్లా, ఎపి-521260.	03.03.2023, రూ.6,73,245/- 05.02.2023 నాటికి బకాయి.	కృష్ణాజిల్లా, కంకిపాడు మండలం, పునాదిపాడు, గొల్లగూడెం గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ భాగం మరియు పార్శిల్ సైట్ కొలిచే పరిధి 136.88 చ.గ.లు. లేదా 114.44 చ.మీ.లు. మరియు ఆర్.ఎస్.నం.400/బి లో ఆర్‌సిసి రూఫ్డ్ నిర్మాణాలు కం అందులో ఆర్‌సిసి దాబా ఇల్లు, డో.నం.2-67, మూల్యాంకంనం నం.130. ఉన్న హద్దులు : ఉత్తరం : దాసరి ప్రకాశరావు ఆస్తి, దక్షిణం : పంచాయతీ బజార్, తూర్పు : షెడ్యూల్ ఆస్తి, దాసరి రామయ్య మరియు ఇతరుల 3 అ.లు. ఉమ్మడి రోడ్డు, పడమర : దాసరి రామారావు ఆస్తి.	Rs.8,53,040/- Rs.85,304/- Rs. 10,000/-	02.05.2024 నుండి 01.06.2024, ఉ.10.00 గం. నుండి సా. 5.30 గం. మధ్య	03.06.2024, ఉ .11.00 గం. నుండి మెసెర్స్ మహీంద్ర రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, హౌ.నం.54-1/ 2డి, 4వ అంతస్తు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటెరినరీ కాలనీ, గుణదల, ఎన్.హెచ్-5వ రోడ్డు, విజయవాడ- 520008.

షరతులు మరియు నిబంధనలు :

1. ఉద్దేశించిన బిడ్డర్‌దారులు 02.06.2024, మ.2.30 గం. వరకు విజయవాడలో "మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్"కు అనుకూలంగా చెల్లించాల్సిన డ్రా అయిన "డిమాండ్ డ్రాఫ్ట్" ద్వారా, బయానా (ఇఎమ్‌డి)గా ఆస్తి రిజర్వ్ ధరలో పది శాతాన్ని (10%) చెల్లించాలి.
2. ఉద్దేశించిన బిడ్డరుదారులు ఆస్తి/ఆస్తుల గురించి తమను తాము తనిఖీ చేసి సంతృప్తి చెందవచ్చు మరియు వేలం తేదీకి ముందు ఉ. 10.00 గం. మరియు 4.00 గం. మధ్య ఆస్తికి సంబంధించిన పత్రాలు/ ఆస్తి తనిఖీ చేయడానికి రమేష్ నాయుడు -కలెక్షన్ మేనేజర్, సెల్ నెం:9676263507, వై.భాను ప్రకాష్- శాఖ మేనేజర్- 6281621113 ను సంప్రదించవచ్చు.
3. విజయవంతమైన బిడ్డర్ బిడ్ మొత్తంలో ఇరవై ఐదు శాతం (25%) (తక్కువ ఇఎమ్‌డి) వెంటనే అదే రోజున లేదా తదుపరి పనిదినం తర్వాత కాకుండా, తప్పకుండా జమ చేయాలి మరియు అమ్మకం అతనికి అనుకూలంగా పడగొట్టబడిన వెంటనే వేలం మొత్తంలో (25%) శాతం ఇఎమ్‌డి ఇరవై ఐదుకి సర్దుబాటు చేయబడుతుంది. పైన ప్రారంభించిన బిడ్ మొత్తంలో ఇరవై ఐదు శాతం (25%) డిపాజిట్ చేయడంలో డిఫాల్ట్ అయినట్లయితే, ఇఎమ్‌డి జప్తు చేయబడుతుంది మరియు ఆస్తి వెంటనే మళ్లీ విక్రయించబడుతుంది.
4. విజయవంతమైన బిడ్డర్ తన అభీష్టానుసారం అధీకృత కార్యాలయం/సెక్యూర్డ్ క్రెడిటర్ వ్రాతపూర్వకంగా అంగీకరించిన విధంగా విక్రయించిన 15 రోజులలోపు లేదా పొడిగించిన వ్యవధిలో బిడ్ మొత్తంలో డెబ్బై ఐదు శాతం (75%) డిపాజిట్ చేయాలి. నిర్ణీత వ్యవధిలోపు మొత్తాన్ని డిపాజిట్ చేయడంలో ఏదైనా డిఫాల్ట్ అయితే, డిఫాల్ట్ అయిన కొనుగోలుదారు తన వడ్డీకి సంబంధించిన అన్ని క్లెయిమ్‌లను లేదా ఆ తర్వాత విక్రయించే మొత్తంలో ఏదైనా భాగానికి జప్తు చేసే సబ్ సెక్షన్ (5) ప్రకారం డిపాజిట్ జప్తు చేయబడుతుంది.
5. సర్ఫేసీ చట్టం ప్రకారం బిడ్‌లో పాల్గొనడం కోసం డిపాజిట్ చేసిన మొత్తానికి వడ్డీ చెల్లించబడదు.
6. అధీకృత అధికారి యొక్క ఉత్తమ జ్ఞానం మరియు సమాచారం మేరకు, ఆస్తులు ఎటువంటి భారాలు లేవు. ఆస్తి/తాత్కాలిక హక్కు/ బ్యాంకుకు తెలియని అన్ని ప్రస్తుత మరియు భవిష్యత్తు భారంతో విక్రయించబడుతోంది. ఉద్దేశించిన బిడ్డరుదారులు తమ బిడ్‌ను సమర్పించే ముందు ఆస్తిపై భారం/క్లెయిమ్‌లు/హక్కు/బకాయిలు/ప్రభావానికి సంబంధించి వారి స్వంత స్వతంత్ర విచారణలు చేసుకోవాలని కూడా సూచించారు.
7. అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటర్ విక్రయం కింద ఉన్న ఆస్తులకు సంబంధించి ప్రభుత్వానికి లేదా ఎవరికైనా ఎలాంటి ఛార్జీలు, తాత్కాలిక బాధ్యతలు, ఆస్తి పన్ను లేదా ఏదైనా ఇతర బకాయిలకు బాధ్యత వహించరు.
8. విజయవంతమైన బిడ్డరుదారులు చట్ట ప్రకారం వర్తించే విధంగా రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంప్ డ్యూటీ మొదలైన రవాణా కోసం చెల్లించాల్సిన ఛార్జీలు/ఫీజులను భరించాలి.
9. అధీకృత అధికారికి ఎలాంటి కారణం చెప్పకుండానే అమ్మకాన్ని అంగీకరించడానికి/తిరస్కరించడానికి/వాయిదా చేయడానికి లేదా రద్దు చేయడానికి సంపూర్ణ హక్కు ఉంటుంది. విక్రయానికి ఎటువంటి కారణం చెప్పకుండానే దాని నిబంధనలు మరియు షరతులను మార్చగలరు.
11. ఆస్తి/ఆస్తులు "ఎక్కడ ఉన్నాయో అలాగే ఏవి ఆధారం మరియు ఏ షరతు ఉందో" వేలం వేయబడతాయి.
12. అధీకృత అధికారి పైన వివరించిన స్థిరాస్తి/ఆస్తిలను భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు, దానిని వేలం కొనుగోలుదారుకు మాత్రమే బదిలీ చేయవచ్చు.
13. ఉద్దేశించిన బిడ్డరుదారు గుర్తింపు రుజువులో ఏదైనా ఒక దానిని తీసుకురావాలి, అనగా. బిడ్‌లో పాల్గొనే సమయంలో ఆధార్ కార్డ్, పాస్ పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, రేషన్ కార్డ్, ఓటర్ ఐడి, పాన్ కార్డ్ మొదలైనవి.
14. చెల్లింపు నిబంధనలకు కట్టుబడి ఉంటే మరియు మరే ఇతర పేరుతో జారీ చేయబడకపోతే, విక్రయ ధృవీకరణ పత్రం కొనుగోలుదారు/ విజయవంతమైన బిడ్డర్ పేరుతో జారీ చేయబడుతుంది. కొనుగోలుదారు స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు మరియు సేల్ సర్టిఫికేట్ అమలుకు సంబంధించి అన్ని ఇతర కనెక్ట్ చేయబడిన ఫీజులు, డ్యూటీస్టాక్స్ మొదలైనవాటిని భరించాలి.
15. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 క్రింద నిర్దేశించబడిన నియమాలు/షరతులకు లోబడి ఉండాలి. అమ్మకం నోటీసు మరియు దాని నిబంధనలు మరియు షరతులను సరిగ్గా చదవాలని ఉద్దేశించిన బిడ్డర్‌లకు సూచించబడింది.
16. విజయవంతమైన బిడ్డర్/కొనుగోలుదారు ఆదాయపు పన్ను, 1961 సెక్షన్19(1-ఎ) ప్రకారం అమ్మకానికి వచ్చిన ఆదాయంపై టిడిఎస్ 1% తీసివేస్తారు మరియు ఫారమ్ 26 క్యూబిలో చలాన్‌ను అందించడం ద్వారా దానిని డిపాజిట్ చేస్తారు మరియు ఎమ్‌ఆర్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌కు టిడిఎస్ సర్టిఫికేట్ యొక్క అసలు రశీదును సమర్పించారు.
17. సురక్షితమైన ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలపై రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించారు.
18. విక్రయ ప్రకటన వెబ్‌సైట్ (**www.mahindrahomefinance.com**)లో కూడా అప్‌లోడ్ చేయబడింది/ప్రచురించబడింది. మరిన్ని వివరాల కోసం, పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో టెరిటరీ మేనేజర్ మరియు బ్రాంచ్ మేనేజర్ని సంప్రదించండి.

ప్రదేశం : విజయవాడ
తేది : 27.04.2024

సం/- అధీకృత అధికారి
మహీంద్ర రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

మీ కోసం

ఓట్స్, పెరుగు, నిమ్మరసం కలిపిన మిశ్రమాన్ని ముఖానికి పట్టించి, ఆరిన తర్వాత స్క్రబ్ చేస్తూ కడిగేస్తే చర్మం తాజా మెరుపును సంతరించుకుంటుంది.

జీవన సౌరభం

భయం, అనుమానంతో ఏ పని చేసినా పరిపూర్ణత ఉండదు. వివేకం, విశ్వాసంతో చేసే పని సంతృప్తినిస్తుంది.

శ్రమజీవులకు జేజేలు

శ్రమజీవుల
చెమట చుక్కలు
నాగరికత సోపానాలు
శ్రమైక జీవనం
ఆరోగ్యం ఆనందము

కర్షక కార్మికుల
శ్రమశక్తే ఉత్పాదన
పునాదులు అంతస్తులు
శ్రమ జీవన సౌందర్యమే
ఆనందరాగమే!

కుమ్మరి చక్రం
చేనేత మగ్గం
కమ్మరి హస్తం
వడ్రంగి నైపుణ్యం
నిరంతర గమనం

కాలే కడుపు
నింపడం కోసం
కాళ్లు చేతులు
నిరంతర పోరాటం
అదే శ్రమ జీవనం

ఎండా వానా
శ్రమజీవికి ఒకటే
పయనం ఆపక
పరుగు పెట్టును
శ్రామిక జనం

కాయకష్టమే పెట్టుబడిగా
కూలిడబ్బులే ప్రతిఫలంగా
ముందుకు శ్రామికులు
ప్రపంచ ప్రగతికి కారకులు

శ్రమజీవులకు జేజేలు
సదా వారికి కృతజ్ఞతలు!

- మొర్రి గోపి,
88978 82202.

జత చేయండి

పిల్లలూ, ఇక్కడ కొన్ని జీవులు ఉన్నాయి. వాటి ఎదురుగా అవి తినే ఆహార పదార్థాలు గజిబిజిగా ఇచ్చాం. ఏ జంతువుకి ఏ ఆహారం సరైనదో గుర్తించి జత చేయండి.



నేను గీసిన బొమ్మ

- ఎం.అభిజ్ఞ,
7వ తరగతి,
జెడ్‌పిహెచ్,
మారికల్,
వికారాబాద్.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

తరం మారుతోంది .. ఆ స్వరం కొనసాగుతోంది!

ఈ విశ్వంలో ఏదీ తన సహజ స్వభావాన్ని వదులుకోదు. భూమి అనుక్షణం మున్ముందుకు తిరుగుతూనే ఉంటుంది. సూర్యుడు క్షణక్షణం మహోగ్రంగా మండుతూ, ప్రకృతికి వెలుగూ, వేడీ పంచుతూనే ఉంటాడు. నదీనదాలు ఎత్తు నుంచి పల్లానికి గలగలా ప్రవహిస్తూనే ఉంటాయి. అలాగే, తరాలు ఎన్ని మారినా యువతరం తన సహజ స్వభావాన్ని ప్రదర్శిస్తూనే ఉంటుంది. కాకపోతే, చుట్టూ అలముకొన్న పరిస్థితులను బట్టి - ఒక్కోసారి ఉద్ధృతంగా, ఇంకోసారి నెమ్మదిగా.

"నువ్వు మనిషివి కావు. యంత్రానివి. భావాలు వ్యక్తం చేయకూడని బానిసవు." అంటోంది కార్పొరేట్ సామ్రాజ్యం. గూగుల్ సంస్థలో తాజాగా జరిగిన ఉదంతమే దీనికి ఉదాహరణ. "ఉద్యోగులు చెప్పిన పని చేయాలి తప్ప– ఆ పనిలోని మంచిచెడ్డల గురించి మాట్లాడకూడదు" అంటోంది ఆ సంస్థ. ఇజ్రాయేల్ ప్రభుత్వం గూగుల్ సంస్థతో ఒక ఒప్పందం చేసుకొంది. 'నింబూస్' అని పిలిచే ఆ ప్రాజెక్టు విలువ రూ.10 వేల కోట్లకు పైనే! ఆ ప్రాజెక్టు ఇజ్రాయేల్ సైనిక రంగానికి సంబంధించినది. అది పాలస్తీయన్ల మీద నిఘా పెంచటానికి, చట్టవిరుద్ధంగా వారి డేటాను సేకరించటానికి సహాయపడుతుంది. దీని ఆధారంగా పాలస్తీనా భూభాగంలో ఇజ్రాయేల్ సైనిక స్థావరాలు మరింత విస్తరిస్తాయి. పాలస్తీనా ప్రజల ప్రాణాలను బలిగొంటాయి. ఇలాంటి ప్రాజెక్టును తమ సంస్థ నిర్వహించటం అమానుషమైనదని గూగుల్ ఉద్యోగులు కొందరు సంస్థ ఉన్నతాధికారులకు లేఖ రాశారు. అంతర్గత సమావేశాల్లో తమ అభిప్రాయం చెప్పారు. కానీ, సంస్థ పట్టించుకోలేదు. దీంతో, సంస్థ న్యూయార్క్ కార్యాలయంలో ఏప్రిల్ 15వ తేదీన కొందరు ఉద్యోగులు ధర్నా చేపట్టారు. "నింబూస్ ప్రాజెక్టు నుంచి తప్పుకోవాలి", "టెక్నాలజీ మారణహోమానికి కాదు" అని రాసి ఉన్న టీషర్టులు ధరించారు. ఈ నిరసన పట్ల గూగుల్ తీవ్రంగా స్పందించింది. 'ఇలా నిరసన చేపట్టటం సంస్థ నిబంధనలను ఉల్లంఘించటమే' నంటూ ఆగ్రహం వ్యక్తం చేసి, తొలుత 28 మందిని, ఆ తరువాత 20 మందినీ ఉద్యోగాల్లోంచి తీసేసింది.

గూగుల్ తీరుపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. "ఇది చాలా అన్యాయం. ఇజ్రాయేల్ ప్రతీకార చర్యలకు మనం సాంకేతికంగా సహాయపడకూడదన్న ఉద్యోగుల మానవీయమైన స్పందనలో తప్పేముంది? ఉద్యోగులు అంటే చలనం లేని రాతిబొమ్మలా? ఇజ్రాయేల్ దాడుల వల్ల ఇప్పటివరకూ 35 వేల మంది పౌరులు చనిపోయారు. అందులో 14 వేల మంది పిల్లలు, 10 వేల మంది మహిళలు. చాలా ఆటవిక చర్య కదా ఇది. మనుషులుగా ఉన్న వాళ్లం కళ్లముందు జరుగుతున్న దారుణం పట్ల స్పందించకూడదు అనటం అన్యాయం. గూగుల్ తన ముసుగు తొలగించుకొంది." అని వ్యాఖ్యానించారు ఆ సంస్థలో మేనేజర్‌గా పనిచేస్తున్న ఇమామ్ హసీమ్. ఆమెతో పాటు చాలామంది గొంతు కలుపుతున్నారు. ఉన్న ఉద్యోగం పోయినా, వాళ్ళు భయపడడం లేదు. "మనుషులుగా గొంతెత్తండి. మీ ప్రపంచం గురించి మీరు మాట్లాడండి." అంటూ యువతరానికి పిలుపిస్తున్నారు.

విశ్వవిద్యాలయాల్లో ...

పాలస్తీనా పౌరులను బలిగొంటున్న ఇజ్రాయేల్ యుద్ధోన్మాదంపై ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. అనేక రూపాల్లో యువతీ యువకులు గొంతెత్తుతున్నారు. వారం రోజులుగా అమెరికాలోని పలు యూనివర్సిటీలు యుద్ధ వ్యతిరేక నినాదాలతో హోరెత్తుతున్నాయి. "యూనివర్సిటీ ప్రాంగణాల్లో వివక్షకు తావులేదు. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను మేం అడ్డుకోము" అంటూ ఆ దేశాధ్యక్షుడు బైడెన్ ప్రకటించాడు. కానీ, ఆచరణ అందుకు భిన్నంగా ఉంది. వందమందికి పైగా విద్యార్థులను అరెస్టు చేశారు. ప్రిన్స్‌టన్ యూనివర్సిటీలో భారత సంతతికి చెందిన అచింత్యా శివలింగన్ కూడా ఆందోళనలో పాల్గొంది. క్రమశిక్షణ ఉల్లంఘనకు పాల్పడ్డారంటూ ఆమెను అధికారులు యూనివర్సిటీ నుంచి తొలగించారు. స్వేచ్ఛ గురించి మాట్లాడే అమెరికాలోని చాలా యూనివర్సిటీలు ఇప్పుడు పోలీసు పహారాతో నిండిపోయాయి. విద్యార్థులు పాలస్తీనా సంఘీభావ శిబిరాలను ఏర్పాటు చేస్తే, వారు వెంటనే తొలగిస్తున్నారు. అయినా, విద్యార్థులు తమ గొంతును దాచుకోవటం లేదు. వినిపించేంత మేర వినిపిస్తూనే ఉన్నారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా ...

మనదేశంలో మతోన్మాదానికి, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా యువత గొంతు వినిపిస్తోంది. జర్మనీలోని ప్రఖ్యాత యూనివర్సిటీలో చదువుకున్న ధ్రువ్ రథీ ... బిజెపి హయాంలో దేశానికి ఎంత నష్టం జరుగుతుందో ఘంటాపథంగా చెబుతున్నాడు. మతోన్మాదం, నియంతృత్వ ధోరణి, ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించటం, యువతని ఉన్మాదంలోకి లాగటం, మోడీ షా ద్వయం అబద్ధాలూ ... ఇలాంటి అంశాల మీద అన్ని ఆధారాలూ చూపిస్తూ, వీడియోలు చేస్తున్నాడు. ఏప్రిల్ 14 నుంచి కన్నడ, తెలుగు తదితర భాషల్లో కూడా ఈ యూట్యూబ్ వీడియోలు వస్తున్నాయి. ఎంతోమంది స్టాండప్ కామెడీ ఆర్టిస్టులు దేశంలో ప్రజాస్వామ్యం గురించి వ్యంగ్య కళా ప్రదర్శనలు చేస్తున్నారు. తెలుగులో తులసీ చందు వంటి యూట్యూటర్లు సమాజానికి ఉపయోగపడే వీడియోలు అందిస్తున్నారు. వీళ్లందరిపై కాషాయ మూకల నుంచి బెదిరింపులు, అదిలింపులూ, తిట్లు, దుష్ప్రచారాలూ, కేసులూ తామరతంపరలా దాడి చేస్తూనే ఉన్నాయి. అయినా, సరే ... వాళ్ళు గొంతెత్తుతున్నారు. చెప్పాల్సింది చెబుతున్నారు.

యువతరం సహజంగానే సమాజం గురించి ఆలోచిస్తుంది. అక్రమాలను, అన్యాయాలను, అధర్మాలనూ వ్యతిరేకిస్తుంది. వాళ్ళు అలా ఆలోచించకుండా పాలకులు ఉన్మాదాల వైపు మళ్లిస్తారు. కార్పొరేట్లు యంత్రాల్లా మార్చి పనుల్లో కూరేస్తారు. ఆ నిర్బంధ వ్యూహం సహజత్వానికి ఎంత వ్యతిరేకమైందో యువతరం గుర్తిస్తోంది. ఆ బంధనాల నుంచి బయటపడే ప్రతి గొంతూ ప్రజాపక్షంగా నినదిస్తోంది. మంచి మార్పు కోసం పిడికిలి బిగిస్తోంది. కాకపోతే, చుట్టూ అలముకొన్న పరిస్థితులను బట్టి - ఒక్కోసారి ఉద్ధృతంగా, ఇంకోసారి నెమ్మదిగా.

సత్యదేవ్ కోసం స్టార్ దర్శకులు

సత్యదేవ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'కృష్ణమ్మ'. ఈ సినిమాకు వి.వి.గోపాల కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. అరుణాచల క్రియేషన్స్ బ్యానర్‌లో కృష్ణ కొమ్మలపాటి నిర్మిస్తున్నారు. కొరటాల శివ సమర్పిస్తున్నారు. మే 10న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో ప్రీ రిలీజ్ వేడుకను మేకర్స్ భారీఎత్తున ప్లాన్ చేశారు. ఈ వేడుక కోసం టాలీవుడ్ దర్శకులు ఎస్ఎస్ రాజమౌళి, సుకుమార్, కొరటాల శివ, అనిల్ రావిపూడి, గోపిచంద్ మలినేని ముఖ్య అతిథులుగా రానున్నారు. ఈ విషయాన్ని చిత్రబృందం సోషల్ మీడియాలో వెల్లడించింది. ఈ వేడుకను హైదరాబాద్ మాదాపూర్‌లో నిర్వహించనున్నట్లు తెలిపింది.

రోహిత్‌శర్మకు వెంకటేష్ పుట్టినరోజు శుభాకాంక్షలు

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ పుట్టినరోజు సందర్భంగా టాలీవుడ్ హీరో వెంకటేశ్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో దిగిన ఫొటోను ట్విటర్‌లో పంచుకున్నారు. ఇది చూసిన అభిమానులు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. వెంకటేశ్‌కు క్రికెట్ అంటే చాలా అభిమానం. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్‌కు మద్దతుగా ఉంటారు.

'అలసిన ఊపిరి..' అంటున్న 'శబరి'

వరలక్ష్మి శరత్‌కుమార్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం 'శబరి'. అనిల్ కట్జ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ద్విభాషా చిత్రంగా తెరకెక్కుతోంది. తాజాగా ఈ చిత్రం నుంచి 'అలసిన ఊపిరి..' అంటూ సాగే పాటను డైరెక్టర్ కరుణకుమార్ విడుదల చేశారు. 'పాట లిరిక్స్, విజువల్ ప్రెజెంటేషన్ నాకు బాగా నచ్చాయి. సినిమాలో చూపించిన తల్లీ కూతుళ్ల సెంటిమెంట్ యూనివర్సల్ స్థాయిలో ఉంది. సినిమా కోసం టీమ్ తమ మనస్సు పెట్టి పనిచేసింది. వరలక్ష్మి లేడీ ఓరియెంటెడ్ పాత్రలో అద్భుతంగా నటిస్తున్నారు. దర్శకుడు అనిల్ కట్జ్ చాలా ఆసక్తికరమైన విషయాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాడు' అని కరుణాకర్ ఈ సందర్భంగా చిత్ర విశేషాలు పంచుకున్నారు. ఈ చిత్రంలో గణేశ్ వెంకట్రామన్, మిమే గోపి, సునయన, శశాంక్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి గోపీ సుందర్ సంగీతం అందిస్తున్నారు. మహర్షి కొండ్ల సమర్పణలో మహేంద్ర నాథ్ కొండ్ల నిర్మిస్తున్నారు.

డిసెంబరు 20న 'ది లయన్ కింగ్' ప్రీక్వెల్

1994లో వచ్చిన 'ది లయన్ కింగ్' యానిమేటెడ్ సినిమాకు ప్రీక్వెల్ సిద్ధమౌతోంది. 'ముఫాసా : ది లయన్ కింగ్' పేరుతో ఈ సినిమా రానుంది. మొదటి రెండు పార్ట్‌లలో అడవికి రాజుగా ముఫాసా తన రాజ్యాన్ని కాపాడుతూ ఉండడం అతడికి సింబా అనే కుమారుడు జన్మించడం చూడవచ్చు. అయితే ఈ ప్రీక్వెల్‌లో ముఫాసా అడవికి రాజుగా అసలు ఎలా ఎదిగాడు అన్నది చూపించబోతున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి ట్రైలర్ విడుదల చేశారు. ఆరోన్ స్టోన్, కెల్విన్ హ్యారిసన్ జూనియర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి అకాడమీ అవార్డ్ విజేత బేరీ జెంకిన్స్ దర్శకత్వం వహించారు. డిసెంబర్ 20న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

త్రినాథరావుకు పితృవియోగం

టాలీవుడ్ దర్శకుడు నక్కిన త్రినాథరావుకు పితృవియోగం కలిగింది. ఆయన తండ్రి సూర్యారావు సోమవారం రాత్రి కన్నుమూశారు. వయోభారం కారణంగా ఆయన తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సూర్యారావు భౌతికకాయాన్ని పలువురు సినీ రంగ ప్రముఖులు సందర్శించి ఘనంగా నివాళు లర్పించారు. 'మేం వయసుకు వచ్చాం' చిత్రంతో దర్శకుడిగా పరిచయమైన త్రినాథరావు ఆ చిత్రంతో సూపర్‌హిట్ అందుకున్నారు. ఆ తర్వాత 'సినిమా చూపిస్తా మావ', 'నేను లోకల్, 'హలో గురు ప్రేమ కోసమే' చిత్రాలతో చక్కని విజయం అందుకున్నారు. ఇటీవల రవితేజతో తీసిన 'ధమాకా' చిత్రం సూపర్‌హిట్ అయిన సంగతి తెలిసిందే!

పంత్, సంజు ఇన్..

రాహుల్, శ్రేయస్, ఇషాన్ ఔట్..

- **టి20 ప్రపంచకప్‌కు జట్టును ప్రకటించిన బిసిసిఐ**

లక్నో: వెస్టిండీస్–అమెరికా వేదికగా జూన్‌లో జరగనున్న ఐసిసి టి20 ప్రపంచ కప్‌కు భారత జట్టు సిద్ధమైంది. భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) 15మంది ఆటగాళ్లతో కూడిన జట్టుతో పాటు మరో ముగ్గురిని రిజర్వుగా ఎంపిక చేసింది. బిసిసిఐ మంగళవారం ప్రకటించిన 15మంది ఆటగాళ్ల జాబితాలో యజ్వేంద్ర చాహల్, సంజు శాంసన్, రిషబ్ పంత్ చోటు దక్కించుకోగా.. మ్యాచ్ ఫినిషర్ రింకు సింగ్ రిజర్వు ఆటగాడిగా ఎంపికయ్యాడు. శివమ్ దూబె అనూహ్యంగా తుది 15మంది ఆటగాళ్ల జాబితాలో చోటు దక్కించుకోగా.. శుభ్‌మల్ గిల్ రిజర్వులోకి వెళ్లిపోయాడు. ఇక కారు యాక్సిడెంట్‌లో తీవ్రంగా గాయపడి దాదాపు రెండేళ్ల తర్వాత బ్యాట్ పటిన వికెట్ కీపర్ రిషబ్ పంత్‌కు తుది 15మంది ఆటగాళ్లలో చోటు దక్కింది. ఈ సీజన్ ఐపిఎల్‌లో ఢిల్లీ తరఫున పంత్ 8మ్యాచుల్లో 158.51 స్ట్రయిక్‌రేట్‌తో 251 పరుగులు చేసి సెలెక్టర్ల దృష్టిలో పడ్డాడు. ఇక స్పిన్నర్ల కోటాలో కుల్దీప్, చాహల్‌తోపాటు పేసర్ల విభాగంలో బుమ్రా, సిరాజ్‌తోపాటు అర్ష్‌దీప్‌కు చోటు దక్కింది. రాజస్తాన్ రాయల్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న సంజు శాంసన్ దుర్భేధ్యఫామ్‌లో ఉండడంతో అతడు మరోసారి జాతీయ జట్టులో చోటు దక్కించుకున్నాడు. హార్దిక్, జడేజా, శివమ్ దూబె, అక్షర్ పటేల్ ఆల్‌రౌండర్ కోటాలో ఎంపికయ్యారు.

టి20 ప్రపంచకప్‌కు దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్ జట్లు ఇవే..

ఇంగ్లండ్ : బట్లర్(కెప్టెన్), మొయిన్ అలీ, ఆర్చర్, బెయిర్‌స్టో, బ్రూక్, సామ్ కరన్, డకెట్, టామ్ హార్ట్లే, జాక్స్, జోర్డాన్, లివింగ్‌స్టోన్, ఆదిల్ రషీద్, సాల్ట్, టోప్లే, మార్క్ వుడ్.

దక్షిణాఫ్రికా : మార్క్రమ్(కెప్టెన్), బార్ట్‌మన్, కోర్జీ, డికాక్, ఫార్చ్యూన్, హెండ్రిక్స్, జాన్సెన్, క్లాసెన్, మహరాజ్, డేవిడ్ మిల్లర్, నోర్జే, రబడా, రికెల్టన్, షాంసీ, స్టబ్స్, రిజర్వ్: బర్గర్, ఎన్గిడి.

వీరికి నిరాశ

లక్నో సూపర్‌జెయింట్స్ కెప్టెన్ కేఎల్ రాహుల్‌కు నిరాశే ఎదురైంది. వికెట్‌కీపర్ బ్యాటర్‌గా పంత్, శాంసన్‌తో కేఎల్ రాహుల్ పోటీపడ్డా.. ఎవరిని ఎంపిక చేయాలనే దానిపై సెలెక్టర్లు తర్జనభర్జన పడ్డారు. చివరకు సెలెక్టర్లు పంత్, శాంసన్‌ల వైపు మొగ్గు చూపారు. అలాగే హైదరాబాద్ బ్యాటర్ తిలక్ వర్మతోపాటు ముకేశ్ కుమార్‌లకూ నిరాశ తప్పలేదు. ఐపిఎల్‌లో 150 కి.మీ. వేగంతో బౌలింగ్ చేస్తున్న మయాంక్ యాదవ్‌పైనా సెలెక్షన్ కమిటీ దృష్టి సారించలేదు.

జట్టు : రోహిత్ శర్మ(కెప్టెన్), పాండ్యా(వైస్ కెప్టెన్), కోహ్లి, జైస్వాల్, సూర్యకుమార్, శాంసన్, పంత్(వికెట్ కీపర్లు), జడేజా, దూబె, అక్షర్, సిరాజ్, బుమ్రా, కుల్దీప్, చాహల్, అర్ష్‌దీప్.

రిజర్వు: రింకు సింగ్, శుభ్‌మన్, ఖలీల్ అహ్మద్, ఆవేశ్ ఖాన్.

కదం తొక్కిన లక్నో బౌలర్లు

ముంబయిపై నాలుగు వికెట్ల తేడాతో ఘన విజయం
మూడోస్థానానికి ఎగబాకిన సూపర్ జెయింట్స్

లక్నో: సొంత గడ్డపై లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లు సమిష్టిగా విజృంభించారు. ముంబయి ఇండియన్స్‌తో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో లక్నో బౌలర్లు చెలరేగడంతో లక్నో జట్టు నాలుగు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన ముంబయి జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 144 పరుగులు చేయగా.. ఆ లక్ష్యాన్ని లక్నో జట్టు 19.2 ఓవర్లలో 6వికెట్లు కోల్పోయి 145పరుగులు చేసి గెలిచింది. స్టొయినీస్(62) అర్ధసెంచరీకి తోడు కెప్టెన్ కెఎల్ రాహుల్(28) బ్యాటింగ్‌లో రాణించారు. ఛేదనలో భాగంగా లక్నో జట్టు ఓపెనర్ కుల్‌కర్ణి(0) డకౌట్ అయినా.. కెఎల్ రాహుల్, స్టొయినీస్ కలిపి 2వ వికెట్‌కు 58పరుగులు జతచేశారు.

ఆ తర్వాత రాహుల్ ఔటైనా.. స్టొయినీస్ ఆచి తూచి ఆడి మ్యాచ్‌ను విజయ తీరాలకు తీసుకెళ్లాడు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబయి ఇండియన్స్ ఆదిలోనే కష్టాల్లో పడింది. స్టొయినిస్, మొహిసిన్ ఖాన్ విజృంభించడంతో రోహిత్ శర్మ(4), సూర్యకుమార్ యాదవ్(10)లు త్వరగా పెవీలియన్‌కు చేరిపోయారు. 18 పరుగులకే రెండు వికెట్లు పడిన ముంబయిని ఆదుకుంటాడనుకున్న తిలక్ వర్మ(7)ను బిష్ణోయ్ సూపర్ త్రోతో రనౌట్ చేశాడు. ఆ కాసేపటికే కెప్టెన్ హార్దిక్ పాండ్యా(0)ను నవీన్ ఉల్ హక్ గోల్డెన్ డక్‌గా చేర్చాడు.

ఆ దశలో.. ఇషన్, నేహల్ వధేరా ఒత్తిడిలోనూ స్ఫూర్తిదాయక ఇన్నింగ్స్ ఆడారు. అడపాదడపా బౌండరీలు బాది ఐదో వికెట్‌కు 53 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. అర్ధ శతకానికి 4 పరుగుల దూరంలో వధేరాను యార్కర్‌తో మొహిసిన్ ఖాన్ బౌల్డ్ చేసి ముంబయిని ముంచాడు. ఆఖర్లో టిమ్ డేవిడ్(35 నాటౌట్) పోరాడడంతో పాండ్యా సేన 7 వికెట్ల నష్టానికి 144 రన్స్ కొట్టింది. లక్నో బౌలర్లలో మొహిసిన్‌కు రెండు, బిష్ణోయ్, స్టొయినీస్, నవీన్ ఒక వికెట్ పడగొట్టారు.

స్కోర్‌బోర్డు(సంక్షిప్తంగా)...
ముంబయి : 144/7(20 ఓవర్లలో)
వధేరా 46, ఇషాన్ 32;
మొహిసిన్(2/36), స్టొయినీస్ (1/19)
లక్నో : 145/6(19.2 ఓవర్లలో)
స్టొయినీస్ 62, కెఎల్ రాహుల్ 28;
హార్దిక్ పాండ్యా (2/26), నబి (1/16)

ఐపిఎల్‌లో నేడు

చెన్నై × పంజాబ్
వేదిక: చెన్నై; రా.7.30గం॥లకు

పాయింట్ల పట్టిక

జట్టు	మ్యా	గె	ఓ	పా	నె.ర.
రాజస్తాన్	9	8	1	16	0.69
కోల్‌కతా	9	6	3	12	1.09
లక్నో	10	6	4	12	0.09
చెన్నై	9	5	4	10	0.81
సన్‌రైజర్స్	9	5	4	10	0.07
ఢిల్లీ క్యాపిటల్స్	11	5	6	10	-0.44
గుజరాత్	10	4	6	8	-0.11
పంజాబ్‌కింగ్స్	9	3	6	6	-0.18
ముంబయి	10	3	7	6	-0.27
బెంగళూరు	10	3	7	6	-0.41

మ్యా:మ్యాచ్‌లు; గె:గెలుపు; ఓ:ఓటమి; పా:పాయింట్లు; నె.ర.:నెట్‌రన్‌రేట్

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68

ప్రజ్వల్, హెచ్‌డి రేవణ్ణలను తక్షణమే అరెస్టు చేయాలి

మహిళా సంఘాల డిమాండ్

రేవణ్ణకు వ్యతిరేకంగా హస్సన్‌లో నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న ఐద్వా, ప్రజాసంఘాల సభ్యులు

ఎన్నికల ప్రచార సభలో ప్రధానమంత్రి మోడీతో రేవణ్ణ (ఫైల్)

హస్సన్ : అభ్యంతరకర వీడియోలు, ఫోటోలతో మహిళలను బ్లాక్ మెయిల్ చేసి, లైంగిక దాడికి పాల్పడిన హసన్ సిట్టింగ్ ఎంపి, ప్రస్తుత ఎన్నికల్లో జెడి(ఎస్), బిజెపిల అభ్యర్థి ప్రజ్వల్ రేవణ్ణ, అతని తండ్రి హెచ్‌డి రేవణ్ణలను తక్షణమే అరెస్టు చేయాలని ఐద్వాసహా పలు మహిళా, ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. ప్రజల్వ రేవణ్ణకు వ్యతిరేకంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యాన మంగళవారం హస్సన్‌లో వివిధ సంస్థలు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించాయి. లైంగిక వేధింపుల బాధితుల ఫిర్యాదుతో ఎఫ్ఐఆర్ నమోదు చేసినప్పటికీ ఇప్పటికీ నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించాయి. రేవణ్ణపై విచారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సిట్ వేగంగా దర్యాప్తు పూర్తి చేయాలని డిమాండ్ చేశాయి. బాధితులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం నిలవాలని విజ్ఞప్తి చేశాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా కమిషనర్ ద్వారా ఒక మెమొరాండం అందజేశాయి. నిరసనల్లో కర్ణాటక ఐద్వా ప్రధాన కార్యదర్శి దేవి, ఉపాధ్యక్షురాలు గౌరమ్మ విమల, సిఐటియు జిల్లా అధ్యక్షులు ధర్మేష్, కెపిఆర్ఎస్ కర్ణాటక ఆర్థిక కార్యదర్శి హెచ్ఆర్ నవీన్‌కుమార్, రచయిత-సామాజిక ఉద్యమవేత్త రూపా హాసన్, ఎఐఎంఎస్ఎస్ నాయకులు, కర్ణాటక మహిళా యూనివర్శిటీ మాజీ సబిహా భూమి గౌడ తదితరులు పాల్గొన్నారు.

జెడిఎస్ నుంచి ప్రజ్వల్ రేవణ్ణ సస్పెన్షన్

మాజీ ప్రధాని దేవెగౌడ మనుమడు, హసన్ సిట్టింగ్ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణపై జనతాదళ్ (ఎస్) వేటు వేసింది. ప్రజ్వల్ అసభ్యకర వీడియోలు గత కొన్నిరోజులుగా సోషల్ మీడియాలో వైరల్ అవడంతో, జెడిఎస్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజ్వల్ రేవణ్ణను సస్పెండ్ చేయాలని సొంత పార్టీ నేతల నుంచే డిమాండ్లు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. షోకాజ్ నోటీసులు కూడా జారీ చేసినట్లు చెప్పారు. ప్రజ్వలపై సిట్‌ను స్వాగతిస్తున్నామని, సిట్ విచారణ పూర్తయ్యేవరకూ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని పార్టీ జాతీయ అధ్యక్షుడికి సిఫారసు చేయాలని నిర్ణయించామని జెడి(ఎస్) కోర్ కమిటీ అధ్యక్షుడు జిటి దేవెగౌడ తెలిపారు. ఏప్రిల్ 26న జరిగిన ఎన్నికల్లో హసన్ నుంచి జెడి(ఎస్), బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా ప్రజ్వల్ పోటీ చేశాడు. ఐపిఎస్ అధికారి విజయ్‌కుమార్‌సింగ్ నేతృత్వంలోని సిట్ కేసు దర్యాప్తును ప్రారంభించింది. ప్రజ్వల్ రేవణ్ణ కేసును జాతీయ మహిళా కమిషన్ సుమోటాగా విచారణ చేపట్టింది. ఈ అంశంపై మూడు రోజుల్లో వివరణాత్మక నివేదిక సమర్పించాలని కర్ణాటక డిజిపిని కోరింది.

మాజీ కారు డ్రైవర్ స్టేట్‌మెంట్ విడుదల

15 ఏళ్ల పాటు హెచ్‌డి రేవణ్ణ కుటుంబానికి డ్రైవర్‌గా పనిచేసి, గత ఏడాది నుంచి పనిమానేసిన కార్తీక్ ఈ కేసులో వీడియో స్టేట్‌మెంట్‌ను అజ్ఞాత ప్రదేశం నుంచి మంగళవారం విడుదల చేశారు. లైంగిక వేధింపుల కేసులో వీడియో ఆధారాలను సిట్‌కు అందజేస్తానని తెలిపారు. తన భూమిని బలవంతంగా విక్రయించేలా చేశారని, తనపైనా, తన భార్యపైనా దాడి చేశారని వాపోయారు.

సిట్ సమన్లు

ప్రజ్వల్ రేవణ్ణ, అతని తండ్రి హెచ్‌డి రేవణ్ణలను ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) సమన్లు జారీ చేసింది. తమ ఎదుట విచారణకు హాజరు కావాలని సిట్ అధికారులు పేర్కొన్నారు.

ఇండోర్ మరో సూరత్‌గా మారడం వెనుక

బిజెపి బ్లాక్‌మెయిలింగ్

17ఏళ్ల నాటి కేసుకు తాజాగా హత్యాయత్నం అభియోగాన్ని జోడించింది

అక్షయ్

ఇండోర్ : ఇండోర్ మరో సూరత్‌గా మారడం వెనుక బిజెపి బ్లాక్‌మెయిలింగ్ రాజకీయాలు ప్రధాన భూమిక వహించాయని తాజాగా వెలుగులోకి వచ్చిన అంశాలు తెలియజేస్తున్నాయి. లోక్‌సభ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన అక్షయ్ బామ్ సోమవారం పోటీ నుండి తప్పుకుని, ఆ వెంటనే బిజెపిలో చేరడం చాలా మందిని ఆశ్చర్యానికి గురి చేసింది. అక్షయ్ బామ్ ఎదుర్కొంటున్న 17ఏళ్ళనాటి నాటి క్రిమినల్ కేసుపై ఇండోర్ జిల్లా కోర్టులో ఇప్పటివరకు 61 సార్లు విచారణ జరిగింది. .కేసు దాదాపు ముగింపుకొస్తున్న తరుణంలో బిజెపి ప్రభుత్వం కొత్తగా హత్యాయత్నం అభియోగాన్ని దానికి జోడించింది. ఇండోర్ లోక్‌సభ స్థానానికి కాంగ్రెస్ తరపున నామినేషన్ వేసిన రోజునే ఈ అభియోగాన్ని సెషన్స్ కోర్టు ఆ నేరాభియోగాన్ని జోడించింది. దీంతో ఆయన భయపడిపోయి బిజెపి బ్లాక్‌మెయిలింగ్ ఎత్తుగడలకు తలొగ్గినట్లు వరుసగా చోటుచేసుకున్న పరిణామాలు తెలియజేస్తున్నాయి.. కాంగ్రెస్ పార్టీ బేకప్ అభ్యర్థిగా మోతీ సింగ్ వేసిన నామినేషన్‌ను సాంకేతిక కారణాలతో తిరస్కరించారు. అక్షయ్ కాంతిని ఉపసంహరించుకున్న నేపథ్యంలో సింగ్ తన నామినేషన్‌ను ఆమోదించాల్సిందిగా ఇండోర్ హైకోర్టుకు వెళ్ళారు. కానీ మంగళవారం ఆయన పిటిషన్‌ను తోసిపుచ్చారు. అక్షయ్ బామ్‌తోపాటు మరో8మంది అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. మే 13న ఇక్కడ ఎన్నికలు జరగనున్నాయి. బరిలో 13మంది మిగిలారు. బిజెపికి గట్టి పట్టు వున్న ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థులు పోటీలో లేకపోవడం ఇదే మొదటిసారి. అక్షయ్ కాంతిని బెదిరించి మరీ వారి పార్టీలోకి లాక్కున్నారని మధ్య ప్రదేశ్ కాంగ్రెస్ నేతలు విమర్శించారు. ఎంఎల్ఎలను కొనుగోలు చేయడానికి ముందుగా, వారిని బెదిరించి, నామినేషన్లు ఉపసంహరించుకునేలా చేస్తున్నారని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జితూ పట్వారి విమర్శించారు. కాంతిపై ఒత్తిడి తెచ్చేందుకే ఏళ్ళ నాటి పాత కేసును నవరిస్తూ మార్పులు తీసుకువచ్చారన్నారు.

పాత కేసును తవ్వి...

2007 నాటి ఈ కేసులో బామ్ కుటుంబం తొలుత యూనస్ ఖాన్ అనే వ్యక్తి నుండి స్థలంకొనుగోలు చేసింది. ఆ తర్వాత బామ్‌పై ఫిర్యాదు చేస్తూ ఖాన్ పోలీసులను ఆశ్రయించాడు. దాంతో మేజిస్ట్రేట్ కోర్టు జారీ చేసిన ఆదేశాల ప్రకారం, పోలీసులు ఐపిసిలోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. గాయపరచడం, బహిరంగంగా అసభ్య పదజాలం ఉపయోగించడం, నేరపూరితమైన అడ్డగింపు, అల్లర్లకు పాల్పడ్డం, చట్టవ్యతిరేకంగా సమావేశమవడం, పేలుడు పదార్ధాలతో తప్పుడు పనులు వంటి అంశాలపై కేసు నమోదైంది. తాజాగా ఈ నెల 24న 307, 436 సెక్షన్లను చేర్చాల్సిందిగా కోర్టు పోలీసులను ఆదేశించింది. ఇది హత్యాయత్నానికి సంబంధించిన సెక్షన్ కావడంతో బెదిరిపోయిన బామ్ కాంగ్రెస్‌ను వీడి బిజెపిలో చేరారు.

బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే

రాజ్యాంగాన్ని నాశనం చేస్తుంది : రాహుల్‌గాంధీ

న్యూఢిల్లీ : బిజెపి కేంద్రంలో తిరిగి అధికారంలోకి వస్తే.. రాజ్యాంగాన్ని నాశనం చేస్తుందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శించారు. మధ్యప్రదేశ్‌లోని భింద్ జిల్లాలో మంగళవారం నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. పేదలు, దళితులు, ఎస్‌టి, బిసిలకు హక్కులు కల్పించిన రాజ్యాంగాన్ని బిజెపి నాశనం చేయాలని చూస్తోందని అన్నారు. పేదలు, దళితులు, గిరిజనులు, బిసిలకు రాజ్యాంగం మహాత్మాగాంధీ ఉపాధి పథకం, భూ హక్కులు, రిజర్వేషన్లు సహా పలు హక్కులను కల్పించిందని అన్నారు. బిజెపి ప్రభుత్వం రిజర్వేషన్లకు వ్యతిరేకం కానప్పుడు .. ప్రభుత్వ సంస్థలను, రైల్వేలు, ఇతర సంస్థలను ఎందుకు ప్రైవేట్‌పరం చేస్తోందని ప్రశ్నించారు.. ప్రధాని మోడీ కేవలం 22 నుంచి 25 మంది పారిశ్రామిక వేత్తలను బిలియనీర్లుగా మారిస్తే .. కాంగ్రెస్ కోట్లాది మంది మహిళలను లక్షాధికారులను చేస్తుందని అన్నారు. భింద్ లోక్‌సభ (ఎస్‌సి-రిజర్వ్‌డ్) స్థానం నుండి బిజెపి సిట్టింగ్ ఎంపి సంధ్యా రాయ్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్యే ఫూల్ సింగ్ బరయ్యను పోటీకి దింపింది.

అవుటర్ మణిపూర్ రీపోలింగ్‌లో 81.16 శాతం పోలింగ్

ఇంఫాల్ : అవుటర్ మణిపూర్ లోక్‌సభ స్థానంలో మంగళవారం రీపోలింగ్ నిర్వహించిన ఆరు పోలింగ్ కేంద్రాల్లో 81.16 శాతం పోలింగ్ నమోదైందని ఎన్నికల కమిషన్ అధికారులు తెలిపారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4 గంటల వరకూ కొనసాగింది. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ప్రశాంతంగా పోలింగ్ జరిగినట్లు అధికారులు చెప్పారు. ఏప్రిల్ 26న రెండోదశలో భాగంగా ఎన్నికలు జరుగుతున్న సమయంలో ఈ ఆరు పోలింగ్ స్టేషన్లలో గుర్తు తెలియని వ్యక్తులు ఇవిఎంలు, వివి ప్యాట్లను నాశనం చేయడంతో రీపోలింగ్ అనివార్యమైంది. ఏప్రిల్ 26న జరిగిన అవుటర్ మణిపూర్ లోకసభ నియోజవర్గంలో 76.06 శాతం పోలింగ్ నమోదైంది.

ఇండోనేషియాలో బద్దలైన అగ్నిపర్వతం

- 5 కిలోమీటర్ల మేర వెదజల్లుతున్న లావా, బూడిద
- వేలాదిమంది ప్రజల తరలింపు

మనడో (ఇండోనేషియా) : ఇండోనేషియాలోని మౌంట్ రువాంగ్ అగ్నిపర్వతం బద్దలై పెద్ద మొత్తంలో బూడిదను, లావాను వెదజల్లుతోంది. ఐదు కిలోమీటర్లకు పైగా లావా ప్రవహిస్తోంది. ఈ నెలలోనే ఈ అగ్నిపర్వతం పలుమార్లు విస్ఫోటనం చెందిందని, ఉన్నత స్థాయి అలర్ట్‌ను జారీ చేశామని అధికారులు తెలిపారు. దీంతో ఆ సమీప ప్రాంతాల నుండి ఆరు వేల మందికి పైగా ప్రజలను ఖాళీ చేయించారు. ఇంకా వేలాదిమందిని తరలించాల్సి వుంది, ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ ప్రతినిధి అబ్దుల్ ముహరి పత్రికా సమావేశంలో తెలిపారు. సైన్యం, పోలీసులు ఈ తరలింపు కార్యక్రమంలో పాల్గొంటున్నారని చెప్పారు. ప్రజలు, అధికారులు అలసత్వం ప్రదర్శించరాదని, అగ్నిపర్వతం ముప్పు పూర్తిగా తొలగిపోలేదని అగ్నిపర్వత అధ్యయన వ్యవహారాల సంస్థ హెచ్చరించింది. ఇండోనేషియాలోని ఉత్తర సులవేశి ప్రావిన్స్‌లో వున్న రువాంగ్ అగ్నిపర్వతం స్థానిక కాలమానం ప్రకారం తెల్లవారు జామున 1.15 గంటలకు విస్ఫోటనం చెందింది. ఆ తర్వాత రెండుసార్లు కూడా లావా, బూడిదను వెదజల్లిందని ఆ సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. ఆకాశంలో దాదాపు ఐదు కిలోమీటర్లకు పైగా ఎత్తున బూడిద మేఘాలు తయార య్యాయని పేర్కొంది. అగ్నిపర్వతం క్రియాశీలంగా వుండి నిప్పులు కక్కుతున్నప్పుడు పెద్ద పెద్ద రాళ్లు, దుమ్ము ధూళి వచ్చే ప్రమాదముందని, ప్రజలు సమీప ప్రాంతాల్లో వుండరాదంటూ హెచ్చరించడంతో రువాంగ్‌కు ఏడు కిలోమీటర్ల మేర నిషిద్ధ ప్రాంతంగా ప్రకటించారు. యుద్ధ నౌకను, సహాయ నౌకను రంగంలోకి దించారు. సునామీ కూడా వచ్చే ప్రమాదముందని, అందువల్ల తీర ప్రాంతాల్లో ఎవరూ వుండొద్దంటూ ప్రభుత్వ ప్రతినిధి హెచ్చరించారు. 1871లో ఇలాగే ఈ పర్వతం బద్దలై పెద్ద సంఖ్యలో కొండచరియలు విరిగిపడి సముద్రంలో కూలిపోవడంతో స్థానికంగా పెద్ద ఎత్తున వచ్చిన అలలతో దాదాపు 400మంది మరణించారు. అనేక తీరప్రాంత గ్రామాలు మునిగిపోయాయి.

రఫాపై దాడికి రంకెలేస్తున్న నెతన్యాహు

- వచ్చే వారం ఇజ్రాయిల్‌లో బ్లింకెన్ పర్యటన
- గాజాపై తాజా దాడుల్లో 60మంది మృతి
- బీజింగ్ వేదికగా పాలస్తీనా గ్రూపుల మధ్య సయోధ్యకు యత్నం

ఇజ్రాయిల్ బాంబు దాడిలో తీవ్రంగా గాయపడి రఫాలోని అల్ నజ్జర్ ఆసుపత్రిలో చనిపోయిన చిన్నారిని చూసి రోదిస్తున్న కుటుంబ సభ్యులు

గాజా : గత ఏడు మాసాలుగా 34వేలమందికిపైగా పాలస్తీనీయులను ఊచకోత కోసిన నర రూప రాక్షసుడు నెతన్యాహు రక్తదాహం ఇంకా తీరలేదు. వందల వేల సంఖ్యలో పాలస్తీనియన్లు తల దాచుకున్న రఫా నగరంపై ఇప్పటికే వైమానిక దాడులతో విరుచుకుపడుతున్న నెతన్యాహు ఇప్పుడు భూతల దాడులకు రంకెలు వేస్తున్నారు. పాలస్తీనీయులపై మారణకాండను ఆపాలని అమెరికాతో సహా ప్రపంచ వ్యాపితంగా విద్యార్థులు, ప్రొఫెసర్లు, ఉపాధ్యాయేతర సిబ్బంది కేంపస్‌లలో గుడారాలు వేసుకుని ఆందోళన చేస్తుంటే, వాటిని లెక్కచేయకుండా రఫాను నెత్తుటేరుల్లో ముంచేందుకు నెతన్యాహు బరితెగిస్తున్నారు. రఫాపై భూతల దాడులకు దిగొద్దని మిత్రపక్షమైన అమెరికా పైకి చెబుతూ, లోపలి నుంచి దాడికి అవసరమైన నిదులు, ఆయుధాలను అందిస్తున్నది. ఇంకో వైపు గాజాలో కాల్పుల విరమణ ఒప్పందం కోసం ఇరు పక్షాల మధ్య చర్చలు జరుపుతున్నాయి. అయితే చర్చలు చర్చలే, దాడులు దాడులేనని నెతన్యాహు అంటున్నారు. బందీల కుటుంబాలతో జరిగిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్లు ఆయన కార్యాలయం ఒక ప్రకటన చేసింది. రఫా నగరంలో పది లక్షల మందికి పైగా ప్రజలు తల దాచుకున్నారు.

హమాస్‌పై బ్లింకెన్ ఒత్తిడి

కాల్పుల విరమణపై కొత్త ప్రతిపాదన చేసిన నేపథ్యంలో దాన్ని అంగీకరించాలంటూ హమాస్‌పై అమెరికా ఒత్తిడి తీసుకువస్తోంది. కాగా రఫా నగరంపై, గాజాపై ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో 40మంది మరణించా రని ఆస్ప త్రి వర్గాలు తెలిపాయి. వీరిలో సగానికి కన్నా ఎక్కువ మంది రఫాలోనే చనిపోయారుని ఆస్ప త్రి వర్గాలు తెలిపాయి. ఈ వారంలో ఇజ్రాయిల్ లో అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ పర్యటించనున్నారు. తాజా ప్రతిపాదనను ఆమోదించాంటూ ఆయన హమాస్‌ను కోరారు. ఇజ్రాయిల్ చాలా ఉదారంగా వ్యవహరించి ఈ ప్రతిపాదన చేసిందని ఆయన వ్యాఖ్యానించారు. అయితే ఆ ప్రతిపాదన వివరాలేంటనేది బహిర్గతం కాలేదు. గాజాలో శాశ్వతంగా కాల్పుల విరమణ జరగాలని హమాస్ కోరుతుండగా, ఇజ్రాయిల్ అందుకు ఒప్పుకోవడం లేదు. ఇజ్రాయిల్ నేతల అరెస్టుకు అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు వారంట్లు జారీ చేయవచ్చని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

బీజింగ్ వేదికగా సయోధ్య యత్నాలు

మరోవైపు పాలస్తీనా ప్రత్యర్ధి గ్రూపులు చైనాలో సమావేశమయ్యాయి. చైనా విదేశాంగ శాఖ ఈ విషయాన్ని సోమవారం ధృవీకరించింది. ఇటీవలనే ప్రత్యర్ధి పాలస్తీనా గ్రూపులు ఫతా, హమాస్‌ల ప్రతినిధులు సమావేశమయ్యారని తెలిపింది. ఏళ్ళ తరబడి ఒకరితో ఒకరు విబేధించుకుంటూ వస్తున్న ఈ గ్రూపులు తాజా పరిణామాల నేపథ్యంలో రాజీ కోసం మరింతగా చర్చలు జరిపేలా నిర్ణయం తీసుకున్నాయి. అందులో భాగంగా చైనాలో ఇరు వర్గాల నేతలు సమావేశమై కూలంకషమైన చర్చలు జరిపారని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి లిన్ జియాన్ తెలిపారు. అయితే సమావేశం ఎప్పుడు జరిగిందనేది ఆయన వెల్లడించలేదు. చర్చలు, సంప్రదింపుల ద్వారా రాజీ పరిష్కారాన్ని సాధించాలనే రాజకీయ సంకల్పాన్ని ఇరు పక్షాలు వ్యక్తం చేశాయని చెప్పారు. నిర్దిష్టంగా పలు అంశాలపై వారు చర్చించారు. సానుకూల పురోగతి చోటు చేసుకుందన్నారు. చైనా, పాలస్తీనాకు సాంప్రదాయసిద్ధమైన స్నేహబంధం వుందని, ఈ పరిస్థితుల్లో సంఘీభావం పెంచుకుని, రాజీని కుదుర్చుకునేందుకు చైనా మద్దతిస్తుందని చెప్పారు.

లండన్ వీధుల్లో కత్తితో వ్యక్తి స్వైర విహారం

- 13ఏళ్ల బాలుడు మృతి

లండన్ : కత్తి పట్టుకుని ఒక వ్యక్తి తూర్పు లండన్ వీధుల్లో స్వైర విహారం చేస్తూ పలువురిని గాయపరిచాడని, ఈ దాడిలో 13ఏళ్ల బాలుడు మరణించాడని పోలీసులు తెలిపారు. గాయపడిన వారిలో ఇద్దరు పోలీసులు, ఇద్దరు పౌరులు వున్నారు. సమురాయ్ తరహాలోని కత్తిని పట్టుకుని దాడి చేసిన ఆ వ్యక్తి (36)ని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు చెప్పారు. ఇది తీవ్రవాదానికి సంబంధించిన ఘటనగా తాము భావించడం లేదన్నారు. గాయపడిన వారందరినీ ఆస్పత్రికి తీసుకెళ్లామని వారు చికిత్స పొందుతున్నారని చెప్పారు. దేవుడిని నమ్ముతారా? అంటూ ఆ వ్యక్తి గట్టిగా అరుస్తూ ఇళ్ళ దగ్గరకు వచ్చి దాడికి ప్రయత్నించాడని, అప్పుడు తాను ఒక కిటికీ వెనక దాక్కున్నానని ఒక మహిళ తెలిపారు. ఏం జరుగుతోందో అర్థం కాలేదన్నారు.

అమిత్‌షాపై నకిలీ వీడియో కేసులో మరో నలుగురి అరెస్టు

అహ్మదాబాద్ : కేంద్ర హోం మంత్రి అమిత్‌షా వీడియో మార్ఫింగ్ కేసులో గుజరాత్ పోలీసులు మరో నలుగురిని అరెస్టు చేశారు. వీరిలో ఇద్దరు ఆప్, ఇద్దరు కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.. సోమవారం అస్సాం పోలీసులు గౌహతి హైకోర్టులో లాయర్ రీతమ్ సింగ్‌ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. రీతం సింగ్ కాంగ్రెస్ అస్సాం వార్ రూమ్‌లో కోఆర్డినేటర్‌గానూ పని చేస్తున్నారని పోలీసులు తెలిపారు. ఏప్రిల్ 23న తెలంగాణలో అమిత్ షా చేసిన ప్రసంగాన్ని మార్చి వేశారనే ఆరోపణలతో ఢిల్లీ, అస్సాం, మహారాష్ట్ర, గుజరాత్ పోలీసులు వేరువేరుగా నాలుగు కేసులు పెట్టారు.

సిపిఎం అభ్యర్థికి మద్దతుగా తేజస్వీ యాదవ్ ప్రచారం

ఖగారియా : బీహార్‌లోని ఖగారియా లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి సంజయ్ కుమార్ ప్రచారం జోరుగా సాగుతోంది. మంగళవారం సంజయ్‌కుమార్‌కు మద్దతుగా ఆర్‌జెడి నాయకులు, మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలోని అలౌలీ, బైసాల్లో నిర్వహించిన భారీ ఎన్నికల సభల్లో తేజస్వీ యాదవ్ ప్రసంగించారు.

టిబి మందులు అందుబాటులో ఉంచండి

- కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రికి తపన్‌సేన్ లేఖ

న్యూఢిల్లీ : టిబి ఔషధాలను ప్రజలందరికీ అందుబాటులో వుండేలా చూడాల్సిందిగా కోరుతూ సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మాండవీయకు ఒక లేఖ రాశారు. కార్మికులు ప్రధానంగా అసంఘటిత రంగానికి చెందిన కార్మికులు, వారి కుటుంబ సభ్యుల నుండి ఇందుకు సంబంధించి తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. అన్ని రాష్ట్రాల్లోని టిబి చికిత్సా కేంద్రాల్లో ఈ ఔషధాలు అందుబాటులో వుండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ప్రైవేటు మందుల వ్యాపారుల ధన దాహానికి బలయ్యే అవకాశాలు వున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో, కేంద్రాల్లో ఈ మందులు లభ్యం కాకపోవడం, మరికొన్నిచోట్ల కొరత పెరిగిపోవడంతో ఈ వ్యాధి బారినపడిన రోగులు మందులు తీసుకోలేని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. రెగ్యులర్‌గా తీసుకోవాల్సిన వీటిని బయట కొనలేక, ఆపేయడంతో ఈ ఇన్ఫెక్షన్ బాగా వ్యాప్తి చెందే పరిస్థితులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. క్రమం తప్పకుండా మందులు తీసుకోలేకపోవడం, పైగా చికిత్సను ఆపేయడంతో రోగుల పరిస్థితి దారుణంగా తయారవుతోందన్నారు. అయినా ప్రభుత్వం ఈ సమస్య తీవ్రతను గుర్తించడం లేదని, ఇందుకు సంబంధించి దిద్దుబాటు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ చేపట్టిన టిబి నిర్మూలనా కార్యక్రమంలో మన దేశం కూడా అంతర్భాగమైనందున ఇటువంటి పరిస్థితి నెలకొనడం వల్ల ఈ కార్యక్రమంలో తీవ్రమైన లోపాలు, లొసుగులు వున్నాయని అర్థమవుతోందని తపన్‌సేన్ పేర్కొన్నారు. 2023లో భారత్‌లో 25.55 లక్షలు కొత్త టిబి కేసులు నమోదయ్యాయని, అందులో 1.43 లక్షల మంది చిన్నారులే వున్నారని, ప్రభుత్వ డేటాను బట్టే ఈ విషయాలు తెలుస్తున్నప్పుడు ఈ విషయంలో నిరాసక్తత పనికిరాదని తపన్‌సేన్ స్పష్టం చేశారు. చత్తీస్‌గఢ్, జార్ఖండ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాల్లో టిబి నిర్మూలనా అధికారులు ఇప్పటికే ఈ విషయంలో జోక్యం చేసుకోవాల్సిందిగా కోరుతూ లేఖలు రాసిన విషయాన్ని తపన్‌సేన్ గుర్తు చేశారు. ప్రభుత్వం తక్షణమే దీనిపై దృష్టి పెట్టి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకునేలా చూడాలని కోరారు.

కొవిషీల్డ్ వ్యాక్సిన్‌తో ప్లేట్‌లెట్లు పడిపోతాయి, రక్తం గడ్డ కడుతుంది!

- 'ఆస్ట్రాజెనికా' అంగీకారం
- అత్యంత అరుదైన కేసుల్లోనేనని స్పష్టీకరణ

న్యూఢిల్లీ : కోవిడ్ కోసం తాము రూపొందించిన వ్యాక్సిన్ కొవిషీల్డ్ కారణంగా ప్లేట్‌లెట్ల సంఖ్య పడిపోవడం, రక్తం గడ్డ కట్టడం వంటివి సంభవించే అవకాశాలు వున్నాయని ఈ వ్యాక్సిన్ తయారీ సంస్థ, అంతర్జాతీయ ఔషధ రంగ దిగ్గజ కంపెనీ ఆస్ట్రాజెనికా అంగీకరించింది. అత్యంత అరుదైన కేసుల్లో మాత్రమే ఇవి చోటు చేసుకుంటాయని తెలిపింది. థ్రాంబోసిస్ విత్ థ్రాంబోసిటోపెనియా సిండ్రోమ్ (టిటిఎస్)గా పిలిచే వైద్య పరిస్థితికి తమ వ్యాక్సిన్‌కు సంబంధముందని కంపెనీ తొలిసారిగా అంగీకరించింది. ఆస్ట్రాజెనికా వ్యాక్సిన్ ఫార్ములాను పూనే కేంద్రంగా పనిచేసే వ్యాక్సిన్ తయారీ సంస్థ సీరం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఎస్ఐఐ)కి అందజేశారు. దాంతో భారత్‌లో కోవిషీల్డ్ వ్యాక్సిన్లను 174కోట్ల డోసులకు పైగా వేశారు. వ్యాక్సిన్లు వేసిన నాలుగేళ్ల తర్వాత ఇప్పుడు ఈ అంశం హఠాత్తుగా తెర మీదకు రావడానికి కారణం ఆస్ట్రాజెనికా కంపెనీ ఈ విషయాన్ని అంగీకరిస్తూ కోర్టుకు పత్రాలు అందజేయడమే. ఇద్దరు పిల్లల తండ్రి అయిన జేమీ స్కాట్ ఈ వ్యాక్సిన్ వేసుకున్న తర్వాత 2021 ఏప్రిల్‌లో తనకు బ్రెయిన్‌లో రక్తం గడ్డ కట్టిందని, దాంతో రక్తస్రావం జరిగి శాశ్వతంగా మెదడులో కొంత భాగం గాయపడిందని, దాంతో పనేమీ చేయలేకపోతున్నానని ఫిర్యాదు చేస్తూ కోర్టుకు వెళ్లారు. బ్రిటన్‌కు చెందిన టెలిగ్రాఫ్ ఈ కేసును వివరిస్తూ లండన్ హైకోర్టులో ఇటువంటివి 51 కేసులు నమోదయ్యాయని తెలిపింది. వారు కంపెనీ నుండి నష్టపరిహారాన్ని కోరుతూ కేసులు వేశారని పేర్కొంది. ఆ కేసుల విచారణ సందర్భంగా కంపెనీ ఈ విషయాలు వెల్లడించింది. అయితే, పది లక్షల కేసుల్లో నలుగురికి ఇలా సంభవించే అవకాశం వుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెప్పింది. ఈ వ్యాక్సిన్లు వేయడానికి ముందుగా అంటే 2021 జనవరిలో భారత ప్రభుత్వం కూడా ఒక డాక్యుమెంట్‌ను విడుదల చేసింది. తక్కువ ప్లేట్‌లెట్ల సంఖ్య వుండేవారికి అత్యంత జాగ్రత్తగా ఈ వ్యాక్సిన్ ఇవ్వాల్సి వుంటుందని నిర్దిష్టంగా చెప్పింది.

ముస్లింలకు మాత్రమే పిల్లలుంటారా..?

- మోడీని ప్రశ్నించిన ఖర్గే

రాయ్‌పూర్ : ముస్లింలకు మాత్రమే పిల్లలు ఉంటారా..? అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే ప్రశ్నించారు. ముస్లింలపై ప్రధాని మోడీ చేస్తున్న 'అధిక సంతానం', 'చొరబాటుదారులు' వంటి ఆరోపణలను ఖర్గే తిప్పికొట్టారు. 'మేం మెజార్టీ దిశగా వెళుతున్నాం. ఈ కారణం చేతనే మోడీ మంగళసూత్రాలు, ముస్లింల గురించి మాట్లాడుతున్నారు. మేం (కాంగ్రెస్) మీ సొమ్మును దొంగిలించి ఎక్కువ మంది పిల్లలు ఉన్న వారికి (ముస్లింలకు) ఇచ్చేస్తామని మోడీ ఆరోపిస్తున్నారు. పేదలకు ఎక్కువ మంది పిల్లలుంటారు. ముస్లింలకే ఎక్కువ మంది పిల్లలు ఉంటారా? నాకు ఐదుగురు పిల్లలు' అని ఖర్గే చెప్పారు. మంగళవారం ఛత్తీస్‌గఢ్‌లోని జంజ్గిర్-చంపా జిల్లాలో ఖర్గే ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. 'మోడీ ముస్లింలనే ఎందుకు లక్ష్యంగా చేసుకుంటున్నారు? వారు కూడా ఈ దేశంలో భాగమే. ఈ దేశాన్ని విచ్ఛిన్నం చేయవద్దు' అని ఖర్గే చెప్పారు. 55 ఏళ్ల పాటు దేశాన్ని కాంగ్రెస్ పరిపాలించిందని, ఏ ఒక్కరి మంగళసూత్రాన్ని దోచుకోలేదని ఖర్గే గుర్తు చేశారు. 'మేం బలవంతంగా పన్నులు వసూలు చేయలేదు. ప్రజల్ని జైల్లో పెట్టడానికి ఇడి, సిబిఐలను దుర్వినియోగం చేయలేదు. ఎంతో ధైర్యంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, ఆహార భద్రత చట్టం కూడా తెచ్చాం. బిజెపి ఇలాంటివి ఏమైనా చేసిందా?' అని ఖర్గే ప్రశ్నించారు.

మాజీ ప్రధానులు నెహ్రూ, ఇందిరా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి, రాజీవ్‌గాంధీలతో మోడీని పోల్చలేమని ఖర్గే అన్నారు. 'వారు దేశానికి ఉక్కు ఫ్యాక్టరీలు, బొగ్గు గనులు, డ్యామ్‌లు, ప్రభుత్వ సంస్థలు తీసుకొచ్చారు. మోడీ ఏమీ చేశారు.. జస్ట్ జుమ్లాస్' అని ఖర్గే విమర్శించారు.

పెళ్లి కారుపై పడిన ట్రక్కు - ఆరుగురు మృతి

బీహార్ : బీహార్‌లో ఘోర ప్రమాదం జరిగింది. పెళ్లి కారుపై ట్రక్కు పడటంతో ఆరుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. భాగల్‌పూర్‌లోని ఘోఘా పోలీస్ స్టేషన్ పరిధిలో ఆమాపూర్ గ్రామ సమీపంలో 80వ జాతీయ రహదారిపై వెళ్తున్న ట్రక్కు టైరు సోమవారం అర్ధరాత్రి సమయంలో పేలింది. ఆ సమయంలో ఆ రోడ్డుపై ముంగేర్ నుంచి కహల్‌గావ్‌కు వెళుతున్న కారుపై ట్రక్కు బోల్తాపడింది. ఈ దుర్ఘటనలో కారులో చిన్నారి సహ ఆరుగురు మరణించారు. ప్రమాద స్థలానికి పోలీసులు చేరుకున్నారు. పెళ్లి కారుగా గుర్తించారు. సమీపంలో ఉన్న స్థానికులు.. సంఘటనాస్థలికి చేరుకుని శిథిలాల నుంచి మతదేహాలను బయటకు తీశారు. పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. పోస్టుమార్టం నిమిత్తం మతదేహాలను ఆస్పత్రికి తరలించారు. ఒకేసారి ఆరుగురు ప్రాణాలు కోల్పోవడంతో బంధువులు, కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగారు. తమకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పార్వతీపురం మన్యం జిల్లా కురుపాంలోని మొండెంఖల్ సంతలో మాట్లాడుతున్న కె.సుబ్బారావమ్మ

కృష్ణా జిల్లా నున్నలో ప్రచారంలో పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, పక్కన సిపిఎం అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి గొల్లు కృష్ణ

పి. గన్నవరం నియోజకవర్గం అభ్యర్థి చిట్టిబాబును పరిచయం చేస్తున్న షర్మిల, పక్కన గిడుగు రుద్రరాజు

దేశ శ్రేయస్సుకు బిజెపిని ఓడించాలి

• ప్రజా గళం వినిపించేందుకు సిపిఎంను బలపర్చండి • వామపక్ష అభ్యర్థుల ప్రచారం

ప్రజాశక్తి-యంత్రాంగం

ప్రస్తుతం దేశంలో, రాష్ట్రంలో రాజకీయ వ్యాపారులకు, ప్రజలను నమ్మి రాజకీయాల్లో ఉన్న వారికి మధ్య పోటీ జరుగుతోందని సిపిఎం అభ్యర్థులు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజల కోసం పని చేసే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సిపిఎంను గెలిపిస్తే నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని వివరించారు.

కృష్ణా జిల్లా నున్నలో సిపిఎం గన్నవరం అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ మచిలీపట్నం ఎంపి అభ్యర్థి గొల్లు కృష్ణ నిర్వహించిన ప్రచారంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. దేశాన్ని అన్ని విధాలుగా నాశనం చేస్తున్న బిజెపిని, దానికి మద్దతిస్తున్న వైసిపి, టిడిపి, జనసేనలను ఓడించడమే ప్రజల ముందున్న తక్షణ కర్తవ్యమని తెలిపారు. మరోసారి బిజెపి గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తుందని, లౌకికవాదం, ప్రజాస్వామ్యం గొంతు నులుముతుందని హెచ్చరించారు. దేశాన్ని కార్పొరేట్ శక్తులపరం చేయడానికి శక్తి వంచన లేకుండా మోదీ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. టిడిపి, జనసేన పార్టీలు బిజెపితో జతకట్టడమంటే రాష్ట్రంలోని కోట్లాది మంది ప్రజలను మోసం చేయడమేనన్నారు. నీతివంతమైన పాలన అందించేందుకు సిపిఎం, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిపించాలని కోరారు.

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో చిగురుపాటి బాబూరావుకు మద్దతుగా ఆ పార్టీ కార్యకర్తలు కండ్రిక బస్టాండ్ నుండి సత్యనారాయణ పురం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ.. తనను గెలిపిస్తే సెంట్రల్ నియోజకర్గంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మోడీ మూడోసారి గెలిస్తే దేశం, రాష్ట్రం రెండూ నాశనమైపోతాయని హెచ్చరించారు.

పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం మండలం మొండెంఖల్ సంతలో నిర్వహించిన ప్రచారంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.సుబ్బారావమ్మ పాల్గొన్నారు. ఏజెన్సీ ప్రజలు అభివృద్ధికి నోచుకోవాలంటే సిపిఎం అభ్యర్థిని గెలిపించుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం గిరిజన హక్కులను కాలరాస్తుంటే రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు దానికి మద్దతివ్వడం దారుణమన్నారు. గిరిజన సమస్యలపై పోరాడుతున్న కురుపాం అభ్యర్థి మండంగి రమణ, అరకు ఎంపి అభ్యర్థి పాచిపెంట అప్పలనర్సను గెలిపించాలని కోరారు.

కర్నూలు జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గోరకల్లు, కొండజూటూరు, సుగాలిమెట్ట, భూపనపాడు, నెరవాడలో సిపిఎం పాణ్యం అభ్యర్థి డి.గౌస్‌దేశాయ్, కాంగ్రెస్ నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి లక్ష్మీనరసింహ యాదవ్ ప్రచారం నిర్వహించారు. కబ్జాకోరుగా, కాంట్రాక్టర్లకు కమిషన్ ఏజెంటుగా ఉన్న కాటసాని రాంభూపాల్‌రెడ్డిని ఎన్నికల్లో తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. పారిశ్రామిక అభివృద్ధికి, ఉద్యోగ ఉపాధి కల్పనకు పాణ్యం నియోజకవర్గం అనుకూలంగా ఉన్నప్పటికీ బాధ్యత లేని వ్యక్తి ఎమ్మెల్యేగా ఉండటం వల్ల ఉపాధి రహిత ప్రాంతంగా మారిందన్నారు. గెలిచిన సంవత్సరం లోపు పాణ్యం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శనీయంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.

నెల్లూరు నగరంలోని భగత్‌సింగ్ కాలనీ, గాంధీగిరిజన కాలనీలో అభ్యర్థి మూలం రమేష్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కరోనా సమయంలో వలస కార్మికులకు భోజన వసతి కల్పించడమే కాకుండా, ఈ ప్రాంతంలో నిరుపేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేసి ఆదుకుంది సిపిఎం అని తెలిపారు. భగత్‌సింగ్ కాలనీలో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ప్రభుత్వం పంపిణీ చేయడంలోనూ కీలక పాత్ర పోషించిందన్నారు. తనను గెలిపిస్తే నెల్లూరు నగరాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

గుంటూరు జిల్లా మంగళగిరి, తాడేపల్లి, దుగ్గిరాల మండలాల్లో నియోజకవర్గ అభ్యర్థి జొన్నా శివశంకరరావు విస్తృత ప్రచారం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాలలో ఇళ్లు, ఇళ్ల స్థలాలు, స్థానిక సమస్యలు పరిష్కారం కావాలంటే ఎర్రజెండాకే ఓటు వేయాలని కోరారు. ప్రచారంలో సిపిఎం రాష్ట్ర నాయకులు వి కృష్ణయ్య, వంకాయలపాటి శివనాగరాణి పాల్గొన్నారు.

విశాఖ గాజువాక నియోజకవర్గంలోని తుంగ్లాం, కాపు తుంగ్లాం, రెడ్డి తుంగ్లాం, చుక్కవానిపాలెం ప్రాంతాల్లో గాజువాక అభ్యర్థి ఎం.జగ్గునాయుడు ప్రచారం నిర్వహించారు. ప్రజా సమస్యలపై గొంతెత్తే నాయకులను అసెంబ్లీకి పంపాలని కోరారు.

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలంలో అరకు ఎంపి అభ్యర్థి పి.అప్పలనర్స ప్రచారం నిర్వహించారు. ముంచంగిపుట్టు మండలం దారెల, కిలగాడ, గేదెలబందల్లోనూ, పెదబయలు మండలం కిముడుపల్లిలోనూ ప్రచారం చేశారు. అడ్డతీగల మండలంలో రంపచోడవరం అభ్యర్థి లోతా రామారావు ప్రచారం నిర్వహించారు.

ఒక్క పరిశ్రమనైనా తెచ్చారా?

- పదేళ్లలో రాష్ట్రం సర్వనాశనం
- అంబాజీపేట బహిరంగ సభలో వైఎస్ షర్మిల

ప్రజాశక్తి - అమలాపురం/అంబాజీపేట

ఈ పదేళ్లలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ అయినా తెచ్చారా? అని పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిళ ప్రశ్నించారు. పదేళ్ల టిడిపి, వైసిపి పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయ్యిందన్నారు. ఎపి న్యాయ్ యాత్రలో భాగంగా మంగళవారం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేటలో నిర్వహించిన బహిరంగ సభలో ఆమె ప్రసంగించారు. వైసిపి, టిడిపి, జనసేన పార్టీలకు ఓటు వేస్తే అది బిజెపికి వెళ్తుందన్నారు. ఏ మేరకు హామీలను నెరవేర్చారని జగన్‌కు ఓటెయ్యాలని ప్రశ్నించారు. వైఎస్ఆర్ తెచ్చిన సంక్షేమ పథకాలను జగన్ పూర్తిగా గాలికి వదిలేశారని విమర్శించారు. 2014 నుంచి 2024 వరకు పదేళ్ల పాటు పాలించిన చంద్రబాబు, జగన్‌లు రాష్ట్రాన్ని 20 ఏళ్ల వెనక్కి తీసుకెళ్లారన్నారు. దళితుల పట్ల ముఖ్యమంత్రి జగన్‌కు ప్రేమ ఉంటే శిరోముండనం చేసి దళితులను అవమానించిన తోట త్రిమూర్తులకు మండపేట టికెట్ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. దళిత డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబుపై ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడం దారుణమన్నారు. ప్రజల పక్షాన ప్రతిపక్షం, పాలక పక్షాలు నిలవకుండా బిజెపికి తొత్తులుగా మారాయని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే భవిష్యత్తు తరాలు, పేదల జీవితాలు బాగుపడతాయని హామీ ఇచ్చారు. ఇండియా వేదిక పేరుతో కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, ఆప్ తదితర పార్టీలు పోటీ చేస్తున్నాయని, ప్రజలందరూ మద్దతునివ్వాలని కోరారు. పి.గన్నవరం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొండేటి చిట్టిబాబు, అమలాపురం పార్లమెంటు అభ్యర్థి జంగా గౌతమ్‌లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపిని, ఆ పార్టీతో అంటకాగుతున్న వైసిపి, టిడిపి, జనసేన పార్టీలను ఓడించాలని, ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బిజెపి అవలంభిస్తోన్న మతోన్మాద విధానాలను తిట్టుకొట్టాలని, లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కొప్పుల సత్తిబాబు మాట్లాడుతూ.. దేశంలో, రాష్ట్రంలో బిజెపిని తరిమికొట్టాలన్నారు. ఈ సమావేశంలో రాజమండ్రి పార్లమెంట్ అభ్యర్థి గిడుగు రుద్రరాజు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఆరీఫ్, అంబేద్కర్ కోనసీమ జిల్లా నియోజకవర్గాల కాంగ్రెస్ అభ్యర్థులు కామన ప్రభాకరరావు, అయితాబత్తుల సుభాషిణి, పాలెపు ధర్మారావు, రౌతు ఈశ్వరరావు, కోట శ్రీనివాసరావు, సరెళ్ల ప్రసన్నకుమార్, ఎఐసిసి సభ్యులు యార్లగడ్డ రవీంద్ర పాల్గొన్నారు.

న్యాయం కోసమే పోరాడుతున్నా

జగన్ నోరు తెరిస్తే అన్నీ అబద్ధాలే : సునీత

ప్రజాశక్తి -పులివెందుల రూరల్

సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నోరు తెరిస్తే అన్నీ అబద్దాలే చెబుతున్నారని మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె డాక్టర్ సునీత విమర్శించారు. వైఎస్ఆర్ జిల్లా పులివెందులలోని భాకరాపురంలోని వివేకా నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివేకానందరెడ్డి హత్యకు సంబంధించిన వివరాలను ఆమె పవర్ ప్రజెంట్ ద్వారా వివరించారు. వివేకానందరెడ్డి హత్య జరిగి ఐదేళ్లయినా ఇంత వరకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, అప్పటి మంత్రి ఆదినారాయణరెడ్డి, పులివెందుల టిడిపి ఇన్‌ఛార్జి బీటెక్ రవిలే తన చిన్నాన్న వివేకాను హత్య చేయించారంటూ జగన్ ఆరోపించారని గుర్తు చేశారు. వైసిపి ప్రభుత్వం వచ్చినప్పటికీ తనకు న్యాయం జరగలేదన్నారు. వివేకానందరెడ్డిని టిడిపి నాయకులు చంపి ఉంటే ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ వారిపై కేసులు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు. పులివెందుల, కడపలో ప్రజాస్వామ్యంలేదని విమర్శించారు. నిందితులకు ఓటు వేయవద్దని కడప కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న షర్మిలను గెలిపించాలని కోరారు. పదవి కోల్పోయే స్థితిలో జగన్ ఉన్నాడని అన్నారు. ఎలాంటి భయాలకూ భయపడకుండా ప్రజలు న్యాయానికి ఓట్లు వేయాలని కోరారు.

మే డేను జయప్రదం చేయండి

- సిఐటియు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కార్మికవర్గ అంతర్జాతీయ దినోత్సవం మే డేను జయప్రదం చేయాలని, ప్రపంచ కార్మికుల ఐక్యతను పెంపొందించేందుకు, కార్మిక హక్కులను కాపాడుకునేందుకు, శ్రమ దోపిడీని నిర్మూలించి సమ సమాజాన్ని స్థాపించుకునేందుకు ప్రతినపూనే రోజే మే డే అని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు అన్నారు. మే డే దినోత్సవం ఇతర పండగలలా కాకుండా కులం, మతం, ప్రాంతం, దేశం తదితర హద్దులతో సంబంధం లేకుండా చైతన్యవంతంతో నిర్వహించుకునే రోజు అని తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని అన్ని కేంద్రాలు, పారిశ్రామిక ప్రాంతాలు, కార్యాలయాలు తదితర ప్రాంతాల వద్ద జెండాలు ఎగురవేసి ఈ మే డేను నిర్వహించాలని కోరారు. కార్మికుల హక్కులపై జరుగుతున్న దాడులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో తండ్రి, కుమార్తె మృతి

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

దైవదర్శనానికి వెళ్లి వస్తూ ఓ కుటుంబం ప్రమాదానికి గురైంది. బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న రెయిలింగ్‌ను ఢీకొట్టడంతో తండ్రి, కుమార్తె అక్కడికక్కడే మృతి చెందారు. తల్లి, కుమారుడు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ఘటన ఏలూరు జాతీయ రహదారిలో మంగళవారం చోటు చేసుకుంది. పెదపాడు ఎస్ఐ శుభశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఏలూరు జిల్లా కైకరం ప్రాంతానికి చెందిన యవ్వారి రుద్రరాము (40) స్థానికంగా సెంట్రింగ్ పనులు చేస్తుంటాడు. ఆయనకు వికలాంగురాలైన భార్య నాగ శిరీష, కుమార్తె తేజస్విని (8), కుమారుడు నాగ కౌసిక్ ఉన్నారు. ఇటీవల ఆయన కొత్త పల్సర్ ద్విచక్ర వాహనాన్ని కొనుగోలు చేశారు. ఈ క్రమంలో వారు మంగళవారం బైక్‌పై విజయవాడ దుర్గమ్మ దర్శనానికి వెళ్లి తిరిగి కైకరం బయలుదేరారు. వీరు కలపర్రు టోల్ ప్లాజా సమీపానికి వచ్చేసరికి బైక్ అతివేగంతో ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న రెయిలింగ్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాము, ఆయన కుమార్తె అక్కడికక్కడే మృతి చెందారు. రాము భార్య, కుమారుడు తీవ్ర గాయాలపాలయ్యారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పెదపాడు పోలీసులు క్షతగాత్రులను ఏలూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఎస్ఐ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విశాఖలో మత్తు ఇంజక్షన్లు స్వాధీనం

- భార్యాభర్తల అరెస్టు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

విశాఖ నగరంలోని ఎంవిపి పోలీసు స్టేషన్ పరిధిలో భారీగా మత్తు ఇంజక్షన్లను టాస్క్‌ఫోర్స్ సిబ్బంది మంగళవారం సీజ్ చేశారు. ఒడిశా రాష్ట్రంలోని కొరాపుట్ నుంచి ఈ మత్తు ఇంజక్షన్లను తరలిస్తున్నట్లు ముందస్తు సమాచారం అందడంతో విశాఖలోని టాస్క్‌ఫోర్సు సిబ్బంది అప్రమత్తమయ్యారు. ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో మద్దిలపాలెం బస్సు డిపోలో భార్యాభర్తలను అరెస్టు చేశారు. వారి వద్ద 580 మత్తు ఇంజక్షన్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వాటిని ఎంవిపి పోలీసులకు అప్పగించారు. వీటిని ఒడిశా నుంచి విశాఖ మీదుగా హైదరాబాద్‌కు తరలిస్తున్నారని పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తులో ఉంది.

అసెంబ్లీ బరిలో 2,387 మంది అభ్యర్థులు

- పార్లమెంటు బరిలో 454 మంది
- సిఇఒ ముఖేష్‌కుమార్ మీనా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నామినేషన్ల ఉపసంహరణ అనంతరం 2,387 మంది పోటీలో ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. 25 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో నామినేషన్ల ఉపసంహరణ అనంతరం 454 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

పార్లమెంటరీ నియోజకవర్గాల వారీ పోటీలో ఉండే అభ్యర్థులు అరకు (ఎస్‌టి) 13 మంది, శ్రీకాకుళం13, విజయనగరం 15, విశాఖపట్నం 33, అనకాపల్లి 15, కాకినాడ 15, అమలాపురం (ఎస్‌సి) 15, రజమండ్రి 12, నరసాపురం 21, ఏలూరు 13, మచిలీపట్నం 15, విజయవాడ 17, గుంటూరు 30, నరసరావుపేట 15, బాపట్ల (ఎస్‌సి) 15, ఒంగోలు 25, నంద్యాల 31, కర్నూలు 19, అనంతపురం 21, హిందూపురం 13, కడప 14, నెల్లూరు 14, తిరుపతి (ఎస్‌సి) 23, రాజంపేట 18, చిత్తూరు (ఎస్‌సి) 19 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు మీనా స్పష్టం చేశారు. అసెంబ్లీ బరిలో అత్యధికంగా తిరుపతి నుంచి 46 మంది, మంగళగిరి నుంచి 40 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు తెలిపారు.

గాజు గ్లాసు గుర్తుపై హైకోర్టుకు జనసేన

ప్రజాశక్తి-అమరావతి

గాజు గ్లాసు గుర్తును తమ పార్టీకి మాత్రమే కేటాయించాలంటూ జనసేన హైకోర్టును ఆశ్రయించింది. గాజు గ్లాసు గుర్తును జనసేనకు మాత్రమే రిజర్వు చేసేలా ఉత్తర్వులివ్వాలని కోరింది. స్వతంత్ర అభ్యర్థులకు గాజు గ్లాసు గుర్తు కేటాయించరాదని దాఖలు చేసిన వ్యాజ్యంపై హైకోర్టు విచారణ బుధవారానికి వాయిదా వేసింది. ఈలోగా తమ నిర్ణయాన్ని తెలియజేస్తామని కేంద్ర ఎన్నికల సంఘం హైకోర్టుకు హామీ ఇచ్చింది. మే 13న ఎపి శాసనసభ, పార్లమెంటుకు జరిగే ఎన్నికల్లో గాజు గ్లాసు గుర్తును ఫ్రీ సింబల్స్ లిస్ట్‌లో ఇసి చేర్చుతూ వెలువరించిన నోటిఫికేషన్‌ను జనసేన ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకరరావు హైకోర్టులో సవాలు చేశారు. దీనిని మంగళవారం జస్టిస్ బొప్పూడి కృష్ణమోహన్ విచారణ జరిపారు.

ఆరణి శ్రీనివాసులు పిటిషన్ డిస్మిస్

జాతీయ జనసేన పార్టీ అభ్యర్థిగా అల్లూరి శ్రీనివాసులు దాఖలు చేసిన నామినేషన్‌ను సవాల్ చేస్తూ జనసేన పార్టీ చిత్తూరు అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. శ్రీనివాసులు తన నామినేషన్ పత్రాల్లో తాను రాజంపేట అసెంబ్లీ సీటుకు పోటీ చేస్తున్నట్లు పేర్కొన్నప్పటికీ రిటర్నింగ్ అధికారి అతని నామినేషన్‌ను ఆమోదించారని పిటిషనర్ లేవనెత్తిన అభ్యంతరాన్ని జస్టిస్ బొప్పూడి కష్ణమోహన్ మంగళవారం తిరస్కరించారు. ఎన్నికల ప్రక్రియ మొదలు అయ్యాక తాము జోక్యం చేసుకోలేమన్నారు.

'నల్లారి'కి ఊరట

రాజంపేట బిజెపి ఎంపి అభ్యర్థి, మాజీ సిఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి ఎపి హైకోర్టులో ఊరట లభించింది. చిత్తూరు జిల్లా, రొంపిచర్ల పోలీసులు ఏప్రిల్ నెలలో నమోదు చేసిన కేసుల్లో తదుపరి చర్యలను నిలిపివేస్తూ జస్టిస్ కొనకంటి శ్రీనివాసరెడ్డి మంగళవారం ఆదేశాలిచ్చారు. అధికారుల అనుమతి లేకుండా ఈ నెల 7న రొంపిచర్ల బస్టాండ్‌లో కిరణ్ కుమార్‌రెడ్డి సమావేశం నిర్వహించారని ఎంపిడిఒ రెడ్డప్ప ఆచార్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా రొంపిచర్ల పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టేయాలని ఆయన హైకోర్టును ఆశ్రయించారు. నిర్ణయించిన సమయం కంటే ముందుగానే సమావేశాన్ని ముగించారని న్యాయవాది ఎస్‌పి సుమంత్ చెప్పారు. తదుపరి విచారణను హైకోర్టు జూన్ నెలకు వాయిదా వేసింది.

నారాయణ నామినేషన్‌పై పిటిషన్ డిస్మిస్

నెల్లూరు టౌన్ టిడిపి అభ్యర్థి పి నారాయణ సమర్పించిన అఫిడవిట్‌లో రెండో భార్య ఇందిర, ఆమె ఆస్తుల వివరాలను వెల్లడించనందున ఆ నామినేషన్‌ను ఆమోదించకుండా ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను ఎపి హైకోర్టు కొట్టేసింది. రెండో భార్య ఇందిర వివరాలు వెల్లడించలేదంటూ నెల్లూరుకు చెందిన అడ్వకేట్ దేశాయ్ శెట్టి హనుమంతరావు దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ బొప్పూడి కృష్ణమోహన్ మంగళవారం డిస్మిస్ చేశారు. రాజ్యాంగంలోని అధికరణ 329(బి) నిషేధిస్తోందని చెప్పారు. దీనిపై ఎలక్షన్ పిటిషన్ మాత్రమే దాఖలు చేసుకోవాలన్నారు. ఈ మేరకు సుప్రీంకోర్టు, ఎపి, తెలంగాణ హైకోర్టులు పలు తీర్పులు చెప్పాయని ఉదహరించారు

సైకిల్ గుర్తుపై పోటీ చేస్తే బాగుండేది

• పవన్ కల్యాణ్‌పై ముద్రగడ ఘాటు వ్యాఖ్యలు

ప్రజాశక్తి - కిర్లంపూడి (కాకినాడ జిల్లా)

జనసేన అధినేత పవన్ కల్యాణ్ గాజుగ్లాసు గుర్తుపై కాకుండా సైకిల్ గుర్తుపై పోటీ చేసి ఉంటే బాగుంటుందని కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం అన్నారు. కాకినాడ జిల్లా కిర్లంపూడిలోని తన స్వగృహంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ముద్రగడ మాట్లాడారు. చంద్రబాబు, పవన్‌పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. అధికారం అనే ఆకలితో చంద్రబాబు అలమటిస్తున్నారన్నారు. కాపు ఉద్యమాన్ని అణచివేసి తన కుటుంబాన్ని నానా వేధింపులకు గురిచేశారని, అలాంటి చంద్రబాబుతో పవన్‌కల్యాణ్ జతకడతారా? అని ప్రశ్నించారు. సాధారణ పెంకుటింట్లో ఉండే చంద్రబాబు నాయుడు అపర కుబేరుడు ఎలా అయ్యారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్‌టిఆర్‌పై చెప్పులతో దాడులు చేయించిన చంద్రబాబు ఇప్పుడు ఆయన విగ్రహానికి దండలు వేస్తున్నారన్నారు. రాజకీయం అంటే సినిమా డైలాగులు చెప్పడం కాదని, సినిమా డైలాగులు విని యువత బలి కావొద్దని కోరారు. ప్రజల కష్టాల్లో పాలు పంచుకుంటేనే విలువ ఉంటుంది. 2014 నుంచి మోడీతోనే అంటకాగుతున్నా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను ఎందకు ఆపలేదని, కాపు రిజర్వేషన్ల కోసం ఎందుకు పోరాడలేదని ప్రశ్నించారు. మార్చి 15న వైసిపిలో చేరానని, అప్పటి నుంచి పార్టీ గెలుపునకు తన వంతు కృషి చేస్తున్నానన్నారు.

పడకేసిన మౌలిక వసతుల రంగాలు

- మార్చిలో 5.2 శాతానికి పతనం
- మైనస్‌లో రిఫైనరీ, ఎరువుల ఉత్పత్తి

న్యూఢిల్లీ : దేశ ఆర్థిక వ్యవస్థలో మందగమనం స్పష్టమవుతోంది. అత్యంత కీలకమైన ఎనిమిది మౌలిక వసతుల రంగాల ఉత్పత్తి పడకేసింది. ప్రస్తుత ఏడాది మార్చిలో మౌలిక వసతుల రంగాలు ఉత్పత్తి పెరుగుదల 5.2 శాతానికి పడిపోయింది. ఇంతక్రితం ఫిబ్రవరిలో ఇవి 7.1 శాతంగా వృద్ధిని నమోదు చేయగా.. వరుసగా ఐదో మాసంలోనూ కీలక రంగాలు నేల చూపులు చూడటం గమనార్హం.

వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ మంగళవారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24)లో ఎనిమిది కీలక రంగాల ఉత్పత్తి స్థూలంగా 7.5 శాతానికి పడిపోయింది. 2022-23లో 7.8 శాతం వృద్ధిని కనబర్చాయి. క్రితం ఆర్థిక సంవత్సరంలో ఉక్కు 12.3 శాతం వృద్ధితో ప్రగతిని కనబర్చింది. బొగ్గు (11.7 శాతం), సిమెంట్ (9.1 శాతం), విద్యుత్ (7శాతం) రంగాలు రాణించాయి. గడిచిన మార్చి మాసంలో బొగ్గు (8.7 శాతం), ముడి చమురు (2 శాతం), సహజ వాయువు (6.3 శాతం), ఉక్కు (5.5 శాతం) వంటి రంగాల్లో ఉత్పత్తి క్షీణించింది. రిఫైనరీ ఉత్పత్తులు ఏకంగా మైనస్ 0.3 శాతం, ఎరువులు మైనస్ 1.3 శాతం చొప్పున క్షీణించాయి. సిమెంట్ (10.6 శాతం), విద్యుత్ (8 శాతం) రంగాలు మాత్రమే ప్రగతిని కనబర్చాయి. ఈ ఎనిమిది రంగాలు మొత్తం దేశ పారిశ్రామిక ఉత్పత్తి సూచీలో 40.27 శాతం వాటా కలిగి ఉన్నాయి.

భౌగోళిక ఉద్రిక్తతలతో ఎగుమతులపై ఒత్తిడి : ఎఫ్ఐఇఒ

న్యూఢిల్లీ: అంతర్జాతీయంగా నెలకొన్న పలు ఉద్రిక్త పరిస్థితులు భారత ఎగుమతులపై ప్రభావం చూపనున్నాయని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ అసోసియేషన్ (ఎఫ్ఐఇఒ) డైరెక్టర్ జనరల్ అజయ్ సహాయ్ పేర్కొన్నారు. పలు దేశాల్లో నెలకొన్న ఉద్రిక్తకర పరిస్థితులు మార్కెట్‌లోని డిమాండ్‌ను దెబ్బ తీయవచ్చు న్నారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం అంతర్జాతీయ అనిశ్చితికి దారి తీసిందన్నారు. ఇప్పటికే 2022-23తో పోల్చితే 2023-24లో భారత ఎగుమతులు తగ్గాయన్నారు. ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం ప్రభావం వల్ల భారత్ నుంచి యుఎఇ, ఇరాన్‌లకు వెళ్లే ఇంజినీరింగ్ ఉత్పత్తులకు డిమాండ్ పడిపోవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు.

బౌల్ట్ నుంచి రెండు కొత్త సౌండ్ బార్స్

న్యూఢిల్లీ : ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల బ్రాండ్ బౌల్ట్ కొత్తగా రెండు సౌండ్ బార్స్‌ను ఆవిష్కరించింది. బౌల్ట్ ప్రవేశపెట్టిన అత్యాదునిక తొలి స్పేస్ ట్రాన్స్‌ఫార్మింగ్ సౌండ్‌బార్, బాస్‌బాక్స్ సౌండ్‌బార్స్‌తో ఇంటి వినోదాన్ని విప్లవాత్మకంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది. ఇవి 120, 180 ఆర్ఎంఎస్ వేరియంట్లలో లభిస్తాయని ఆ సంస్థ తెలిపింది. వీటి ధరలను వరుసగా రూ.4,999, రూ.5,999గా నిర్ణయించింది. బౌల్ట్ బాస్ బాక్స్ అత్యాధునిక డిజిటల్ సిగ్నల్ ప్రాసెసింగ్ టెక్నాలజీతో వస్తుందని తెలిపింది.

జైడస్ వెల్నెస్ నుంచి 'గ్లూకాన్-డి' పానీయం

హైదరాబాద్ : సైన్స్ ఆధారిత ఎఫ్ఎంసిజి కంపెనీ జైడస్ వెల్‌నెస్ కొత్తగా 'గ్లూకాన్-డి' పేరుతో ఎలక్ట్రోలైట్ ఎనర్జీ రెడీ టుడ్రింక్ (ఆర్‌టిడి) పానియాన్ని ఆవిష్కరించింది. వినియోగదారుల వేగవంతమైన జీవనశైలి ప్రయాణాల వల్ల రెడీ టూ డ్రింక్ పానీలయాలకు డిమాండ్ పెరుగుతోందని పేర్కొంది. ప్రస్తుతం దీని మార్కెట్ విలువ రూ.1200 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేసింది. గ్లూకాన్-డిలో సోడియం, పొటాషియం క్లోరైడ్, విటమిన్లు సి, బి3, బి5, బి6తో తయారు చేసినట్లు జైడస్ వెల్‌నెస్ సిఇఒ తరుణ్ అరోరా పేర్కొన్నారు. 200 గ్రాముల టెట్రా ప్యాక్ ధరను రూ.45గా నిర్ణయించామన్నారు.

వైసల్‌లో జిఎంఆర్‌కు 8.40 శాతం వాటాలు

హైదరాబాద్ : విమానాశ్రయాలలో డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సర్వీస్ ప్రొవైడర్ అయినా వైసల్‌లో 8.40 శాతం వాటాను కొనుగోలు చేయనున్నట్లు జిఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వెల్లడించిం ది. ఈ విషయమై మంగళవారం రెగ్యులేటరీ సంస్థలకు సమాచారం ఇచ్చింది. ఎయిర్‌పోర్ట్ కార్యకలాపాలను బలోపేతం చేసే లక్ష్యంతో ఉత్తిష్ట విరాట్ ఫండ్ నుంచి 4,60,000 వైసల్ షేర్లను రూ.56.66 కోట్లకు కొనుగోలు చేయడానికి కంపెనీ ఒప్పందం కుదుర్చుకుంది. జిఎంఆర్ గ్రూప్ ప్రస్తుతం ఢిల్లీ, హైదరాబాద్, గోవా, ఫిలిప్పీన్స్‌లోని విమానాశ్రయాలను నిర్వహిస్తోంది.

వెలువడినది



వెల : 20/-

నయవంచన

10 సంవత్సరాల నిరంకుశలపాలన
10 దారుణ మోసాలు

చరిత్రలో ఇప్పటివరకూ ఏ కేంద్ర ప్రభుత్వమూ చేయనంత ద్రోహం బి.జె.పి. ప్రభుత్వం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసింది. బి.జె.పి. చేసిన దారుణ ద్రోహాల్ని నిలదీయల్సింది పోయి వై.సి.పి.; టి.డి.పి., జనసేన పార్టీలు దానితోనే కుమ్మక్కయ్యాయి. దారుణంగా మోసం చేస్తున్న ఈ పార్టీలను ఈ ఎన్నికల్లో ఓడించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

ప్రతులకు
ప్రజాశక్తి బుక్‌హౌస్
డోరు నెం.27-1-54, కారల్‌మార్క్స్‌రోడ్, విజయవాడ - 2
ఫోన్ : 9490099057, 9490099059

బ్రాంచీలు
విశాఖపట్నం, ఏలూరు, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, కర్నూలు